ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 320, పేజీలు : 10+4 వెల : 6.50

నేడు సిఎం కెసిఆర్‌తో పంజాబ్ సిఎం మాన్ భేటీ 2లో

చిన్నారి ఇందు మృతి కేసులో వీడిన మిస్టరీ 3లో

## నీటమునిగిన భారీ యుద్ధ నౌక

### 31 మంది గల్లంతు



**బ్యాంకాక్, డిసెంబరు 19:** గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ థాయ్ యుద్ధ నౌక ప్రమాదవశాత్తు నీట మునిగింది. ఈ ఘటనలో 75 మందిని కాపాడగా, మరో 31 మంది గల్లంతయ్యారు. వారి కోసం నౌకలు, హెలికాప్టర్లతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. థాయ్‌లాండ్‌లోని ప్రచుప్ ఖిరిఖాన్ ప్రావిన్స్‌లో సముద్ర తీరానికి 20 నాటికల్ మైళ్ల దూరంలో హెచ్‌టిఎంఎస్ సుఖొథాయ్ ఆదివారం సాయంత్రం గస్తీ విధుల్లో పాల్గొంది. ఆ సమయంలో బలమైన ఈదురు గాలుల కారణంగా సముద్రపు నీరు యుద్ధ నౌకలోకి చేరి విద్యుత్తు వ్యవస్థ దెబ్బ తిన్నది. సమాచారమందుకున్న థాయ్ నౌకాదళం, ఆ యుద్ధనౌక వద్దకు మూడు ఫ్రిగెట్లు, రెండు

≫7



సోమవారం హైదరాబాద్‌లో ఇడి కార్యాలయంలోకి వెళ్తున్న రోహిత్‌రెడ్డి

## ఏం అడిగారు! చెప్పారు?

### రోహిత్‌రెడ్డిని సుదీర్ఘంగా 6 గంటలు ప్రశ్నించిన ఇడి

### వాయిదాను తిరస్కరించిన అధికారులు

### మనీలాండరింగ్, మరికొన్ని అంశాలపై విచారణ

### నేడు కూడా హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ఎంఎల్‌ఎలకు ఎర కేసులో ఫిర్యాదిదారుడుగా వున్న తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డిని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్‌మెంట్ (ఈడీ) అధికారులు సోమవారం నాడు సుదీర్ఘంగా ఆరు గంటల పాటు విచారించారు. రోహిత్‌రెడ్డికి మనీలాండరింగ్ చట్టంలోని (పీఎంఎల్‌ఏ) 2,3,50 సెక్షన్లకింద ఈ నెల 16వ తేదీన ఈడీ అధికారులు నోటీసులు జారీ చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం నాడు ఆయన విచారణకు రావాల్సి వుండగా మొదట తన పిఎ

≫2

## రంగంలోకి ప్రియాంక



### కాంగ్రెస్ సంక్షోభ నివారణపై అధిష్ఠానం ఫోకస్

### ఢిల్లీకి రావాలని ఉత్తమ్‌కు ఫోన్

### మహేశ్వర్‌రెడ్డి ఇంట్లో నేడు 'అసమ్మతి' సమావేశం



7లో

### 23న ఢిల్లీలో పిసిసి చీఫ్‌లు, సిఎల్‌పి నేతలతో ఖర్గే భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్19:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ఢిల్లీ అధిష్ఠానం సీరియస్‌గా ఫోకస్ చేసింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీరుపై గుర్రుగా ఉన్న అసమ్మతి నేతలు మంగళవారంనాడు మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. ఈ పరిణామాలను గమనిస్తున్న పార్టీ హైకమాండ్... పరిస్థితి ఏంటని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ ఆరా తీశారు. పార్టీ సంక్షోభ పరిష్కారానికి ఆమె నేరుగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రియాంకగాంధీ ఫోన్ చేసి మాట్లాడారు. ఏదైనా సమస్య ఉంటే ఢిల్లీకి వచ్చి చెప్పాలని సూచించినట్లు తెలుస్తోంది. అసమ్మతి నేతలను హస్తిన రావాలని చెప్పినట్లు సమాచారం. మంగళవారం జరిగే అసమ్మతి నేతల సమావేశం వాయిదా వేసుకోవాలని ప్రియాంకగాంధీ కోరినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రేవంత్‌రెడ్డి వ్యవహారశైలితో చాలా మంది నేతలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ ఉత్తమ్ ప్రియాంకగాంధీకి చెప్పినట్లు సమాచారం. మంగళవారం నాటి సమావేశం గురించి అలాగే ఢిల్లీకి వచ్చే అంశంపై మిగతా నేతలతో మాట్లాడి చెప్తానని ఉత్తమ్ అన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ అసంతృప్తి నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఇంట్లో మంగళవారంనాడు భేటీ కావాలని ఇప్పటికే సీనియర్ నేతలు నిర్ణయించారు. ఈ సమావేశానికి ఎక్కువ మంది లీడర్లు హాజరయ్యేలా ప్లాన్ చేశారు. రేవంత్‌రెడ్డి అంటే గిట్టని వారందరనీ ఏకతాటిపైకి తెచ్చేందుకు అసమ్మతి వర్గంనేతలు ప్రయత్నిస్తున్నారు. మొన్న సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఇంటికి వచ్చిన

≫7



## గ్యాస్ బండ రూ.500!

### రాజస్థాన్ సిఎం గెహ్లాట్ సంచలన నిర్ణయం

### వచ్చే ఏప్రిల్ నుంచి అమలు

**జైపూర్, డిసెంబరు 19:** రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యునికి ఊరటనిచ్చే కీలక నిర్ణయం ప్రకటించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ సోమవారం వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ప్రస్తుతం రాజస్థాన్‌లో కొనసాగుతోంది. బిజెపిపై పరోక్షంగా విమర్శలుచేస్తూ రాహుల్ సమక్షంలోనే గెహ్లోత్ ఈ వ్యాఖ్యలుచేసారు. ఉజ్వలపథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. వచ్చే ఏడాదిచివరిలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గెహ్లోత్ ఈ ప్రకటనచేయడం విశేషం. భారత్ జోడో యాత్రలో

≫2

# ప్రైవేటుపై ఎంత ప్రేమ!


### ఉన్నత విద్యా మండలి చూపు అటువైపే

### ఇప్పటికే 4 విడతల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

### ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ మిగిలిన సీట్లు

### వాటి భర్తీకి చర్యలు తీసుకోని మండలి

### కనీసం వచ్చే యేడాది అయినా స్పాట్ అడ్మిషన్లకు అవకాశమివ్వాలంటున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్స్



**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ ఆపై స్థాయిలో ఉన్న విద్యా సంస్థలపై పర్యవేక్షణ కోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలిని ఏర్పాటు చేసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థల్లో అకడమిక్‌తోపాటు.. అడ్మినిస్ట్రేటీవ్ విభాగాల్లో పర్యవేక్షణ కూడా ఉన్నత విద్యా మండలి చేపడుతోంది. ఉన్నత విద్యా మండలి ప్రైవేటు డిగ్రీ కాలేజీలపై చూపిస్తున్న ప్రేమను ప్రభుత్వ డిగ్రీ కాలేజీలపై చూపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లోని మొదటి సంవత్సరంలో సీట్లను భర్తీ కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా అడ్మిషన్ల ప్రక్రియను చేపడుతున్నారు. రాష్ట్రంలో 1098 ప్రైవేటు డిగ్రీ కాలేజీలున్నాయి. 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో కలిపి 4,10,856 సీట్లు ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 2,10,970 మంది చేరారు. అయితే ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 80 వేల లోపుగా విద్యార్థులుంటే.. మిగిలిన వారందరూ ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో చేరిన వారే. ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాలకు ఒక అసోసియేషన్ ఉంది. అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లు వారనుకున్న మేరకు చేరకపోవడంతో ఉన్నత విద్యా మండలి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ ఏడాది డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం సుమారు 4 విడతలుగా అవకాశం కల్పించారు. చివరకు స్పెషల్ డ్రైవ్‌ను కూడా నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన తరువాత కూడా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఉన్నత విద్యా మండలికి తమకు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని కోరారు. వారు కోరడమే ఆలస్యం వెంటనే రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తూ ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఇలా ఒకసారి రెండు సార్లు కాదు.. ఏకంగా ఈ ఏడాది 4 సార్లు స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా రాష్ట్రంలోని సుమారు 500 నుంచి 700 కాలేజీల్లో విద్యార్థులు వందల సంఖ్యలో చేరినట్టు తెలిసింది. ఇలా ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీ కోసం 4 విడల్లో స్పాట్ అడ్మిషన్లకు అవ కాశంకల్పించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి.. రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం అదనంగా ఒకవిడతలో కూడా అడ్మిషన్ల ప్రక్రియకు అవకాశం ఇవ్వలేదు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో సీట్లు ఇప్పటికీ పూర్తిస్థాయిలో చేరలేదు. పేరున్న అటానమస్ హోదా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో సైతం మొదటి సంవత్సరంలో సీట్లు భర్తీ కాలేదు. అటానమస్ హోదా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్స్‌కు అవకాశం కల్పించలేదు. రాష్ట్రంలోని అటానమస్ హోదా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో డాటా సైన్స్‌తోపాటు, బీఎస్సీ, బీకామ్‌తోపాటు కొన్ని కొత్త కోర్సుల్లోనూ సీట్లు ఖాళీగా ఉన్నాయి. నల్గొండలో ఉన్న ఎన్‌జీ కాలేజీ, హైదరాబాద్‌లో ఉన్న వందేళ్ల చరిత్ర కలిగిన సిటీ కాలేజ్, ఎంతో ప్రాచీన చరిత్ర ఉన్న నిజాం కాలేజ్, కోఠి ఉమెన్స్ కాలేజ్ ఇటువంటి కాలేజీల్లో సైతం వందలాది సీట్లు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఖాళీగా ఉన్న

≫2



### పాతబస్తీలో దారుణం:

## ఎంఐఎం ఆఫీసులో కార్పొరేటర్ మేనల్లుడి హత్య

### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద (చార్మినార్), డిసెంబరు 19 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాతబస్తీలో ఎంఐఎం కార్పొరేటర్ మేనల్లుడు దారుణ హత్యకు గురైన సంఘటన భవానీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పట్ట పగలు గుర్తు తెలియని వ్యక్తులు కార్పొరేటర్ మేనల్లుడిని హత్య చేయటంతో పట్ల స్థానిక ప్రజలు భయాంధోళనకు గురియ్యారు. భవానీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజాద్ అలీ కథనం ప్రకారం.. మొయిన్ బాగ్ ప్రాంతానికి చెందిన ఫర్వేజ్ కుమారుడైన సయ్యద్ ముర్తుజా అనాస్ (22) అన్వర్‌ఉల్లాం కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. లలితాబాగ్ డివిజన్ కార్పొరేటర్ ఎంఐఎం కార్యాలయం కుమ్మరివాడిలో ఉంది. లలితాబాగ్ డివిజన్ కార్పొరేటర్ ఆజం షరీఫ్ అక్క కొడుకైన సయ్యద్ ముర్తుజా అనాస్ కార్పొరేటర్‌కు తోడుగా ఉండేవాడు. కాగా అనాస్ సోమవారం సాయంత్రం ఐదు

≫2



## మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు


### ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2 వరకు ప్రాక్టికల్స్

### మార్చి 4న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్

### 6న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్చి15 నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు పరీక్షలు కొనసాగుతాయి. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను నవీన్ మిత్తల్ సోమవారం విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు మార్చి 15 నుంచి.. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మార్చి 16 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులందరికీ వార్షిక పరీక్షలు

≫2



## అప్పుల కుప్పలు తెలుగు రాష్ట్రాలు

### 8వ స్థానంలో ఎపి.. 11లో తెలంగాణ

### టాప్‌లో ఉన్న తమిళనాడు, యుపి, మహారాష్ట్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్19:** దేశంలోని వివిధ రాష్ట్రాల అప్పుల జాబితాపై ఓ స్పష్టత వచ్చింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో సోమవారం రాష్ట్రాల అప్పులపై వచ్చిన ప్రశ్నకు కేంద్రం వివరాలను వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో అప్పుల భారం పెరుగుతోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రాల్లో అప్పులపై బిఆర్‌ఎస్ ఎంపీలు వెంకటేశ్, రంజిత్‌రెడ్డి, కవిత లోక్‌సభలో ప్రశ్నను సంధించారు. దీనిపై స్పందించిన కేంద్ర ఆర్థి శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి.... రాష్ట్రాల అప్పుల వివరాలను లిఖిత పూర్వంగా వెల్లడించారు. దేశంలోని రాష్ట్రాల వారీగా అప్పుల జాబితానుఆయన బయట పెట్టారు. దేశంలో అప్పుల్లో తమిళనాడు రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉంది. 2022నాటికి తమిళనాడు అప్పు రూ.6,59,868 కోట్లుగా తేలింది. రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్ అప్పు రూ.6,53,307 కోట్లు, మూడో స్థానంలో మహారాష్ట్ర అప్పు రూ.6,08,999 కోట్లు, నాలుగో స్థానంలో పశ్చిమబెంగాల్ అప్పు రూ.5,62,697 కోట్లుగా తేలింది. ఇక ఐదో స్థానంలో రాజస్తాన్ అప్పు రూ.4,77,177 కోట్లుగా ఆర్థిక శాఖ ప్రకటించింది. ఆరోస్థానంలో కర్ణాటక అప్పు రూ.4,61,832 కోట్లతో నిలిచింది. ఏడో స్థానంలో గుజరాత్ అప్పు రూ.4,02,785 కోట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల విషయానొకిస్తే అప్పుల్లో 8వ స్థానంలో ఆంధ్రప్రదేశ్,11వ స్థానంలో తెలంగాణ నిలిచాయి. ఏపీ అప్పు రూ. 3,98,903 కోట్లు,తెలంగాణ అప్పు రూ.3,12,191 కోట్లుగా తెలిపింది. ఏపీ అప్పుల పెరుగుదల 10.7 శాతంతో దేశంలో 15వ స్థానంలో నిలవగా, తెలంగాణ మాత్రం 16.7శాతంతో అప్పుల పెరుగుదలలో దేశంలో ఆరో సాన్థంలో నిలిచింది. ఏపీలో కూడా ఏటేటా అప్పులు భారీగా పెరిగినట్లు పేర్కొంది. బడ్జెట్ లెక్కల ప్రకారం 2018లో ఏపీ అప్పు రూ.2.29 లక్షలు కోట్లుగా ఉండగా, ప్రస్తుతం ఆ రుణం రూ.3.98 లక్షల కోట్లకు చేరిందని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. అదే 2017-18 గతంలో పోలిస్తే9.8శాతం అప్పులు తగ్గాయని కేంద్రం పేర్కొంది. 2020-21 నాటికి అప్పులు 17.1శాతం పెరుగుదల నమోదైనట్లు తెలిపింది. ఏపీ జీడీపీలోనూ మూడేళ్లుగా అప్పుల శాతం పెరిగినట్లు వెల్లడించింది. 2014లో రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం 42.3శాతంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ పేర్కొంది. 2014 తర్వాత రాష్ట్ర జీడీపీలో అప్పుల శాతం తగ్గిందని తెలిపింది. 2015లో రాష్ట్ర జీడీపీలో 23.3 శాతం అప్పులు ఉండగా, 2021

≫2



హైదరాబాద్‌లో ఆందోళనకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## కానిస్టేబుల్ అభ్యర్థుల అరెస్టు

### గాంధీ భవన్ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** పోలీసు భర్తీలలో తమకు జరిగిన అన్యాయంపై పోరుబాట పట్టిన కానిస్టేబుల్ అభ్యర్థులను సోమవారం నాడు గాంధీ భవన్ వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కానిస్టేబుల్ కొలువుల కోసం ఇటీవల జరిగిన అర్హత పరీక్షల్లో విజయం సాధించలేక పోయిన అభ్యర్థులు ప్రశ్నా పత్రంలో అనేక తప్పులు వుండడం వల్లే తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. దీనిపై డిజిపి కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి డిజిపికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతుండగా గాంధీ భవన్ వద్ద వారిని పోలీసులు అరెస్టు చేశారు. ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అరెస్టు చేసి పలు పోలీసు స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ అభ్యర్థులు మాట్లాడుతూ ఆగస్టు ఎనిమిదవ తేదీన జరిగిన పరీక్షలో అనేక ప్రశ్నలు తప్పుడువుగా వున్నాయని తెలిపారు. ఈప్రశ్నలకు ఎలాంటి సమాధానం లభించలేదని, ఈ విష యాన్ని పోలీసు నియామక మండలికి తెలిపినా ఎలాంటి న్యాయం చేయలేదని వారు తెలిపారు.

## బిఆర్‌ఎస్‌పై రేవంత్ పిటిషన్

### ఢిల్లీ హైకోర్టు విచారణ

2లో



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్

## ఏం అడిగారు! ఏం చెప్పారు?

≫ శ్రవణ్ చేత ఈడీ అధికారులకు ఒక లేఖ పంపి విచారణకు హాజరయ్యేందుకు తనకు వారం రోజుల గడువు కావాలని కోరారు. ఈ లేఖను ఈడీ అధి కారులు తిరస్కరించి మధ్యాహ్నం మూడు గంటలకు ఎట్టి పరిస్థితుల్లో అయినా విచారణకు రావాల్సిందేనని ఆదేశించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోహిత్ రెడ్డి బ షీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వచ్చారు. కాగా రోహిత్ రెడ్డిని మనీలాండరింగ్ చట్టంలోని (పీఎంఎల్ఏ) 2,3, 50 సెక్షన్ల కింద పది అంశాలపై గంటల పాటు విచా రించిన ఈడీ అధికారులు దీనికి సంబంధించి జవాబులను ఆయన నుంచి రాబట్టారు. కాగా రోహిత్ రెడ్డిని మంగళవారం కూడా విచారణకు రావాలని ఈడీ అధి కారులు ఆదేశించారు.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో ఫిర్యాదిదా రుడుగా వున్న పైలట్ రోహిత్ రెడ్డి అప్పటి నుంచి ఒక్కసారిగా వార్తల్లో కెక్కడం తెలి సింది. ఎమ్మెల్యేలకు ఎర కేసుగా కూడా ఫాం హౌస్ కుట్ర కేసును పరిగణిస్తుండడం విదితమే. అక్టోబర్ 26వ తేదీన మొయినాబాద్‌లోని రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో వెలుగు చూసిన ఈ కేసు తదనంతరం అనేక పరిణామాలు చోటుచేసుకోగా ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంఎల్ఏలను కొనేందుకు వచ్చిన రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు దొరికిపోయి జైలు పాలయ్యారు. ఇదే సమయంలో వీరు అనేక మందితో వాట్సాప్ చాటింగ్, సెల్‌ఫోన్ సంభాషణలు జరిపి వుండడంతో వాటి ఆధారంగా బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్, కేరళ వైద్యుడు జగ్గుస్వామి, మరో వ్యక్తి తుషార్ వెల్లపల్లి సహ మరికొందరికి ఈ కేసును విచారించేందుకు ఏర్పాటైన సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ తాఖీదులకు న్యాయవాదులు శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్, నందకుమార్ సతీమణి చిత్రలేఖ, ఓ ఎన్జీఒ సంస్థ అధ్యక్షుడు హాజరు కాగా సంతోష్ సహ మిగతా వారంతా హైకోర్టునుంచి స్టేపొంది విచారణ నుంచి తప్పించుకుంటున్నా రు. ఫాం హౌస్ కుట్ర కేసుపై ఓవైపు సిట్ విచారణ సాగుతుండగానే రోహిత్ రెడ్డి బెంగళూరులో ఏడాదిన్నర క్రితం వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో నిందితుడని బిజెపి నేతలు ఆరోపించారు. అప్పట్లో ఈ కేసులో పట్టుబడ్డ వారిలో పలువు రు రోహిత్ రెడ్డి సన్నిహితులేనని వారు ఆరోపించారు. దీనిపై రోహిత్ రెడ్డికి ఈడీ నుంచి తాఖీదులు వస్తాయని వారు చెబుతుండగానే ఈ నెల 16వ తేదీన ఈడీ అధికా రులు ఆయనకు మనీలాండరింగ్ చట్టంలోని (పీఎంఎల్ఏ) 2,3, 50 సెక్షన్ల కింద తాఖీదులు ఇచ్చారు. అయితే ఈ తాఖీదులు హైదరాబాద్ ఈడీ అధికారులు ఇచ్చారా.. లేదా హైదరాబాద్ అధికారులు ఇచ్చారా..? అనే విషయ మై మొదట స్పష్టత కొరవడింది. ఇదే సమయంలో రోహిత్ రెడ్డితో పాటు సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్‌కు కూ డా ఈడీ నోటీసులు ఇచ్చిందనే వార్తలు వచ్చాయి. వీరిని బెంగళూరు ఈడీ కార్యాలయూనికి విచారణకు రావాలని ఆదేశించినట్లు కూడా వార్తలు వచ్చాయి. చివరకు హైదరాబాద్ ఈడీ అధికారులు కేవలం రోహిత్ రెడ్డికి మాత్రమే తాఖీదులు ఇచ్చారని, అదికూడా మనీలాండరింగ్ చట్టం కింద విచారణకు పిలిచారని చివరగా తేలింది. ఈ విచారణ హైదరాబాద్‌లోనే సాగుతుందని కూడాతేలింది. కాగా ఈడీ విచారణనుంచి స్టేపొందేందుకు రోహిత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించనున్నట్లు వార్తలు రాగా దీని పై స్పష్టత లేదు. ఇదే సమయంలో ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించేందుకు తగినంత సమయం లేక పోవడంతో రోహిత్ రెడ్డి సిఎం కెసిఆర్‌ను దీనిపై రెండుసా ర్లు కలిసి ఈడీ తాఖీదుల గురించి వివరించారని తెలిసింది. దీని తరువాత సోమవారం ఉద యం ఈడీ కార్యాలయంలో జరగాల్సిన విచారణకు రోహిత్ రెడ్డి హాజరు కావా ల్సి వుంది. రోహిత్ రెడ్డిని విచారించేందుకు ఈడీ అధికారులు సిద్ధంగా వున్న వేళ అనుకోకుండా ఆయన పిఎ శ్రవణ్ ఒక లేఖను వారికి అందించారు. ఈడీ విచార ణకు హాజరయ్యేందుకు తనకు వారం రోజుల గడువు కావాలని కోరారు. అయితే ఈ లేఖను ఈడీ అధికారులు తిరస్కరించి మధ్యాహ్నం మూడు గంటల కు తప్పనిస రిగా విచారణకు రావాల్సిందేనని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈడీ కార్యాలయం వద్ద నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రోహిత్ రెడ్డి వస్తారనే కారణంతో ఈడీ అధికారులు విచారణకు ఏర్పాట్లు చేయగా కార్యా లయం వద్ద మీడియా సిబ్బంది పెద్ద సంఖ్యలో వచ్చారు. అయితే అనూహ్యంగా రోహిత్ రెడ్డి విచారణకు రాకుం డా తన పీఏను పంపారు. అయితే ఈడీ అధి కారుల ఆదేశానుసారం మధ్యాహ్నం మూడుగంట గంటల సమయంలో రోహిత్ రెడ్డి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆ నంతరం రాత్రి తొమ్మిది గంటల వరకు సుమారు ఆరు గంటల పాటు ఆయన్ను ఈడీ అధికారులు విచారించారు. కాగా విచారణ అనంతరం ఆయన బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ తనకు ఏ కేసులో విచారణకు పిలిచారో తెలియదని, కేవలం మనీలాండరింగ్ చట్టం లోని (పీఎంఎల్ఏ) 2,3, 50 సెక్షన్ల కింద నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే తనకు చట్టానికి లోబడి, దానిని గౌరవించే క్రమంలోనే విచారణకు వచ్చా నని, ఈడీ అధికారుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని ఆయన తెలిపారు. విచారణకు వారం రోజుల గడువు కోరగా అధికారులు తిరస్కరించారని, దీంతో తాను విచారణకు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. కాగా విచారణ సందర్భంగా అధికారులు తనవ్యాపార లావాదేవీలు, వ్యక్తిగత వివరాలు అడిగి తీసుకున్నారని రోహిత్ రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో తన కుటుంబ సభ్యుల వ్యాపార విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు. అయితే ఈడీ విచారణ ఏమిటో తనకు అర్థం కావడం లేదని ఆయన వెల్లడించారు. ఈడీ తనను ఎందుకు విచారిస్తుందో..? ఏ కేసులో తనను విచారిస్తుందో తెలియడం లేదని, మనీ లాండరింగ్ కింద విచారణకు రమ్మని పిలిచి సంబంధంలేని ప్రశ్న లు అడిగారని ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం పదిన్నర గంటలకు మరోసారి విచారణకు రావాలని కోరారని, తాను తప్పకుండా వస్తానని రోహిత్ రెడ్డి తెలిపారు. తాను ఎలాంటి తప్పులు చేయలేదని, అలాంటప్పుడు దేనికి భయపడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## ప్రైవేటుపై ఎంత ప్రేమ!

≫ సీట్లభర్తీ కోసం ఉన్నతవిద్యామండలి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నా యి. ఈ ఏడాది ఇప్పటికే దోస్త్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిందని.. కనీసం వచ్చే ఏడాది అయినా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా మిగిలిపోతున్న సీట్ల భర్తీకోసం స్పాట్‌అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తే బాగుం టుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్స్ కోరుతు న్నారు. దోస్త్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ముగిసి కాలే జీలు ప్రారంభమైన 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ఒకసారి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తే కొందరికైనా లబ్ధి చేకూరే అవకాశం ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్స్ అంటున్నారు.

# మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు

≫ మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి మార్చి 02 వరకు నిర్వహిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ఆదివారం సైతం నిర్వహించనున్నట్లున ప్రకటించారు. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను మార్చి 4న.. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను మార్చి 06న నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తారు.

**432 మిక్స్‌డ్ ఆక్యూపెన్సీ కాలేజీలకు ఇప్పటికీ అనుమతి ఇవ్వని సర్కార్**

రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చి 15 నుంచి వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే రాష్ట్రంలో మిక్స్‌డ్ ఆక్యూపెన్సీలో కొనసాగుతున్న 432 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఇప్పటి వరకు ఇంటర్ బోర్డు అనుమతి ఇవ్వలేదు. ఆయా కాలేజీలకు ఫైర్ డిపార్ట్‌మెంట్ నో అబ్జక్షన్ సర్టిఫికెట్(ఎన్‌వోసీ)ను జారీ చేయకపోవడంతో ఆయా కాలేజీలకు ఇంటర్ బోర్డు ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరానికి అనుమతి ఇవ్వలేదు. ఆయా కాలేజీల్లో సుమారు 50వేల మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. గత 4 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఆయా కాలేజీలకు కొనసాగుతోంది. అయితే ఈ ఏడాదితోపాటు.. వచ్చే ఏడాది కూడా ఆయా కాలేజీలకు ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి అనుమతి ఇస్తామని విద్యా శాఖ మంత్రి నవంబర్ 11న ప్రకటించారు. మంత్రి ప్రకటించి నెల 10 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు కూడా మిక్స్‌డ్ ఆక్యూపెన్సీ కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఈ నెల 22తో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపుకు అపరాధ రుసుంతో తుది గడువుగా ఉంది. మరో 2 రోజుల్లో ఈ గడువు ముగియనుంది. అలాగే మార్చి 15 నుంచి వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్టు ఇంటర్‌బోర్డు పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు అనుమతి లేని 432 మిక్స్‌డ్ ఆక్యూపెన్సీ కాలేజీల్లో చదివే విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వారికి పరీక్ష ఫీజు చెల్లించడానికి అనుమతి ఇస్తారా? లేదా? అనేది సందిగ్ధంలో కొనసాగుతోంది.

### మొదటి సంవత్సరం పరీక్షల షెడ్యూల్

| | |
|---|---|
| మార్చి 15(బుధవారం) | సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 |
| మార్చి 17(శుక్రవారం) | ఇంగ్లీష్ పేపర్-1 |
| మార్చి 20(సోమవారం) | గణితం పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్‌సైన్స్ పేపర్-1 |
| మార్చి 23(గురువారం) | గణితం పేపర్-1బి, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1 |
| మార్చి 25(శనివారం) | భౌతిక శాస్త్రం పేపర్-1, ఎకనామిక్స్ పేపర్-1 |
| మార్చి 28(మంగళవారం) | రసాయనశాస్త్రం పేపర్-1, కామర్స్ పేపర్-1 |
| మార్చి 31(శుక్రవారం) | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, బ్రిడ్జికోర్సు గణితం పేపర్-1(బైపీసీ విద్యార్థులకు) |
| ఏప్రిల్ 03(సోమవారం) | మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1, జియోగ్రఫీ పేపర్-1 |

### ద్వితీయ సంవత్సరం పరీక్షల షెడ్యూల్

| | |
|---|---|
| మార్చి 16(గురువారం) | సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 |
| మార్చి 18(శనివారం) | ఇంగ్లీష్ పేపర్-2 |
| మార్చి 21(మంగళవారం) | గణితం పేపర్-2ఏ, బోటనీ పేపర్-2, పొలిటికల్‌సైన్స్ పేపర్-2 |
| మార్చి 24(శుక్రవారం) | గణితం పేపర్-2బి, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2 |
| మార్చి 27(సోమవారం) | భౌతిక శాస్త్రం పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-2 |
| మార్చి 29(బుధవారం) | రసాయనశాస్త్రం పేపర్-2, కామర్స్ పేపర్-2 |
| ఏప్రిల్ 01(శనివారం) | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జికోర్సు గణితం పేపర్-2(బైపీసీ విద్యార్థులకు) |
| ఏప్రిల్ 04(మంగళవారం) | మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2, జియోగ్రఫీ పేపర్-2 |

## ఎంఐఎం ఆఫీసులో కార్పొరేటర్ మేనల్లుడి హత్య

≫ గంటల సమయంలో లలితాబాగ్ డివిజన్ కార్పొరేటర్ ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఉన్నాడు. అదే సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఎంఐఎం పార్టీ కార్యాలయానికి వచ్చారు. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు తమ వెంట తెచ్చుకున్న పేపర్ కటింగ్ బ్లేడుతో సయ్యద్ ముర్తుజా అనాస్ మెడపై దాడి జరిపారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన అనాస్‌ను పోలీసులు చికిత్స నిమిత్తం ఓవైసీ ఆసుపత్రికి తరలించారు. కొద్ది సేపటి తర్వాత అనాస్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య, సంతోష్ నగర్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ కేసును భవానీనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్యాస్ బండ రూ. 500!

≫ భాగంగా అల్వార్ లో నిర్వహించిన సభలో గెహ్లోత్ మాట్లాడుతూ వచ్చే నెల బడ్జెట్‌కోసం సిద్ధం అవుతున్నా. ప్రస్తుతం ఒక్కటిమాత్రమే చెపుతా. ఉజ్వలపథకం కిందప్రధాని మోడీ పేదలకు ఎల్పీజీ కనెక్షన్లు గ్యాస్ ఓవెన్లు అందిస్తున్నారు. కానీ సిలిండర్‌ఖాళీగానే ఉంది. ఎందుకంటే ఇపుడు రేట్లు రూ.400 నుంచి రూ.1040కి చేరాయని మోడీ బిజెపి ప్రభుత్వంపై విమర్శలుచేసారు. దశాబ్దకాలంలో ఇంధన వినియోగం రెట్టింపు అయింది. ఎనిమిదేళ్లలో పన్నులరూపంలో వచ్చే ఆదాయం కూడా పెరిగిందని, అయినా పన్నులు తగ్గడంలేదని అన్నారు. అన్ని రకాల పెట్రో ఉత్పత్తులపై వివిధ రకాలపన్నులరూపంలోకేంద్రానికి 2014:15 సంవత్సరంలో 1.72 లక్షలకోట్ల ఆదాయం వస్తే గత ఆర్థికసంవత్సరంలో అదికాస్తా ఐదురెట్లు పెరిగిందన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి గెహ్లోత్ గత బడ్జెట్‌లోనే ఉద్యోగులతోపాటు సామాన్యులకు వరాలుప్రకటించారు. ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దుచేస్తూ నిర్ణయించారు. 2004 తర్వాతచేరినవారెవరికీ సిపిఎస్ ఉండదని పాత పింఛన్‌విధానమే ఉంటుందన్నారు. రాజస్థాన్‌లో 5.32 లక్షలమందిసిపిఎస్ ఉద్యోగులంటే వీరికి ఈ ఏడాదినుంచి ఏప్రిల్‌నుంచి ఒపిఎస్ అమలుచేస్తోంది. ఉద్యోగులు ప్రభుత్వం వాటాగా జమచేసిన ఎన్ఎస్‌డిఎల్‌లో రూ.39వేల కోట్లు ఉనానయి. ఈ మొత్తం వచ్చాక ఉద్యోగుల వాటాను వారి పిఎఫ్ ఖాతాలకు మళ్లించి ఉద్యోగి బేసిక్‌లో పిఎఫ్‌కు జ.మచేసే 12శాతం మొత్తానికి వడ్డీ రుణాలు ఇస్తుంది. పదవీవిరమణసమయంలో వెనక్కి వస్తుందని గెహ్లోత్ చెప్పారు.



సోమవారం రాజస్థాన్‌లోని అల్వార్‌లో జరిగిన సభలో అభివాదం చేస్తున్న రాహుల్, ఖర్గే, గెహ్లోట్

## బిఆర్ఎస్‌పై రేవంత్ పిటిషన్

### ఢిల్లీ హైకోర్టు విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై సోమవారం విచారణ జరిగింది. టిఆర్ఎస్ పేరును బిఆర్ఎస్‌గా మార్చుతూ ఈసీ ఇచ్చిన నోటిఫికేషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. గతంలో టిఆర్ఎస్ బంగారు కూలీ పేరుతో నిధులు సేకరించారని రేవంత్‌రెడ్డికి ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై ఢిల్లీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారించిన ఢిల్లీ హైకోర్టు కొత్తగా మరో పిటిషన్ దాఖలు చేయాలని రేవంత్‌రెడ్డికి సూచించింది. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చేందుకు ఎన్నికల సంఘం అనుమతి లేఖ ఇచ్చిన నేపథ్యంలో హైకోర్టు ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చింది. గతంలో టిఆర్ఎస్ బంగారు కూలి పేరుతో చేసిన నిధుల సమీకరణపై రేవంత్‌రెడ్డి ఢిల్లీ హైకోర్టులో కేసు వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఐటి శాఖకు సంబంధించిన విచారణ పెండింగ్‌లో ఉందన్నారు. ఈ పరిశీలన పూర్తి కాకుండా బిఆర్ఎస్‌గా పేరు మార్చడం సరికాదని రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. డిసెంబరు 6వ తేదిలోపు బిఆర్ఎస్ విషయంలో అభ్యంతరం ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది కూడా. ఎన్నికల సంఘం ప్రకటన మేరకు రేవంత్‌రెడ్డి అభ్యంతరాలు నమోదు చేశారు. కాగా, రేవంత్‌రెడ్డి అభ్యంతరం పరిగణలోకి తీసుకోకుండా ఎన్నికల సంఘం బిఆర్ఎస్ ఏర్పాటుకు అనుమతి ఇస్తూ లేఖ రాసిందని ఆరోపణ. ఈ విషయంపైన ఢిల్లీ హైకోర్టులో రేవంత్‌రెడ్డి కేసు నమోదు చేశారు. సోమవారం వాదనలు జరగ్గా, మరో పిటీషన్ వేసుకోవాలని ఆ పిటీషన్‌లో ఈసీతో పాటు ఆదాయ పన్ను శాఖనూ ప్రతివాదులుగా చేర్చవచ్చని సూచించింది. ఈ మేరకు పిటీషన్‌పై విచారణను ముగించింది.

## వారం - వర్జ్యం

**20-12-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె మూల
ద్వాదశి రా.09-10; స్వాతి ఉ.06-45
తదుపరి విశాఖ తె.06-16
వర్జ్యం మ.12-14 ల 01-48
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. అనుకున్న పనులు వాయిదా.

**వృషభం:** తీర్థ యాత్రలు చేయాలన్న ఆలోచన ఫలిస్తుంది. గృహ యోగం.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

**సింహం:** వివాదాలు సమసిపోతాయి. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలుంటాయి.

**తుల:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**ధనుస్సు:** వృధా ఖర్చులుంటాయి. ఆరోగ్య, ఆహార సలహాలు-సూచనలు పాటించండి.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. సాహస యాత్రలు చేస్తారు. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**మీనం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. భూ వివాదాలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## నేడు కెసిఆర్‌తో పంజాబ్ సిఎం భగ్వంత్ సింగ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్19:** ఆప్ పార్టీ అగ్రనేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగ్వంత్‌సింగ్ మాన్ మంగళ వారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ సందర్భంగా భారత్ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖరరావుతో భేటీ కానున్నారు. నగరంలో జరగనున్న పెట్టుబడిదారుల సదస్సులో పాల్గొనడానికి ఆయన హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్‌కు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన్ను ప్రగతి భవన్‌కు ఆహ్వానించారు. మంగళవారం మధ్యాహ్నం ఇరువురు సిఎంలు కలిసి భోజనం చేయడంతో పాటు సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయాలు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, రాష్ట్రాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సహా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**24న తెలంగాణకు పంజాబ్ స్పీకర్ రాక**

ఈనెల 24వ తేదీన తెలంగాణకు పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ కుల్తార్ సింగ్ సంధ్వన్ రానున్నారు. స్పీకర్‌తో పాటు మరో ఐదుగు రు సభ్యుల బృందం హైదరాబాద్‌కు రానుం ది. డిప్యూటీ స్పీకర్ జైకిషన్ సింగ్ రౌరీ, రాజ్యసభ ఎంపీ విక్రంజిత్ సింగ్ సాహ్నీ, పంజాబ్ ఎమ్మెల్యే కుల్వంత్ సింగ్ పండోరి, స్పీకర్ కుమారుడు హర్రూప్‌సింగ్ తదితరులు కూడా హైదరాబాద్ రానున్నారు. పంజాబ్ స్పీకర్‌బృందం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీక ర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో భేటీ కానుంది.

## తెలుగు రాష్ట్రాలు

≫ నాటికి అది 36.5శాతానికి పెరిగినట్లు వెల్లడించింది.

**తెలంగాణలో ఇలా...**

మరోవైపు తెలంగాణలోనూ అప్పుల భారం పెరుగుతోందని తెలిపింది. ఐదేళ్లలో రాష్ట్ర అప్పులు 94.75 శాతం పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరించింది. 2018లో రూ.లక్షా 60వేల 296.3 కోట్ల వరకు ఉన్న అప్పులు 2022 నాటికి రూ.3 లక్షల12 వేల 191.3 కోట్లకు చేరాయని పేర్కొంది. 2017-18లోనే 95.9శాతం అప్పులు నమోదైనట్లు తెలిపింది. 2017-18 నాటికి గతేదాదితో పోలిస్తే 18.7శాతం అప్పులుంటే, 2021-22 నాటికి 16.7 శాతంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తిలోనూ గత మూడేళ్ల గా అప్పుల శాతం పెరుగుతూ పోతోందని కేంద్రం తెలిపింది. 2016లో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో అప్పుల శాతం15.7 ఉండ గా, ఆ తర్వాత భారీగా పెరుగుదల నమోదై నట్లు వెల్లడించింది. 2022 నాటికి తెలంగాణ రాష్ట్ర జాతీయోత్పత్తిలో 27.4శాతం అప్పులు నమోదయ్యాయి.

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:19/12/22 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:166 | DAY - KUIL SERIES Dr No:166 |
| 1st Prize Rs.100000/- 548418 | 1st Prize Rs.100000/- 231486 |
| 2nd Prize Rs.7000/- 19294 | 2nd Prize Rs.7000/- 14335 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19263 28119 35496 39774 53254 | 21793 28307 29755 31885 38637 |
| 58363 63687 75791 88275 99792 | 42421 42496 60261 69580 75110 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0376 0564 0860 1628 2293 2378 3457 | 0172 0217 1341 1523 5825 6334 6436 |
| 4681 8870 9953 | 7053 7698 7738 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0045 0356 2198 2733 4623 6665 6693 | 0750 1998 2312 3059 3898 4358 7206 |
| 7436 8981 9488 | 7305 7570 9683 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 2117 3558 5084 6119 7606 8945 | 0209 2413 4440 5843 7328 8471 9381 |
| 0405 2538 3591 5127 6348 7643 8972 | 0221 2445 4446 5899 7515 8477 9423 |
| 0573 2639 3650 5138 6437 7762 9098 | 0263 2544 4464 6097 7622 8541 9545 |
| 0710 2656 3808 5342 6604 7826 9279 | 0381 2545 4573 6331 7735 8585 9617 |
| 1330 2728 3888 5452 6724 7847 9302 | 0569 2612 4685 6472 7745 8611 9740 |
| 1335 2801 3921 5498 6752 7906 9366 | 0844 2766 4799 6771 7843 8671 9793 |
| 1344 2861 4125 5537 6819 7919 9590 | 0880 2803 4879 6845 7883 8837 9863 |
| 1352 2884 4150 5784 6988 7998 9813 | 0968 2897 5088 6898 7933 8849 9897 |
| 1472 2927 4208 5813 7155 8020 9820 | 1089 3350 5100 6950 7991 8954 9939 |
| 1585 3035 4253 5827 7186 8024 9883 | 1131 3477 5148 6972 8130 9103 9978 |
| 1802 3063 4323 5830 7187 8132 | 1223 3524 5358 6994 8238 9104 |
| 1831 3220 4355 5885 7191 8252 | 1232 3539 5432 7071 8264 9210 |
| 1873 3402 4458 5887 7264 8382 | 1260 3720 5625 7205 8374 9270 |
| 1931 3404 4890 5982 7582 8545 | 1390 4089 5641 7210 8459 9313 |
| 2079 3498 4992 6036 7585 8886 | 1973 4414 5758 7216 8467 9356 |

| ROSA DEER ROYAL MONDAY DrawDate on:19/12/22 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:166 | DAY - DEER SERIES Dr No:166 |
| 1st Prize Rs.100000/- 166529 | 1st Prize Rs.100000/- 942637 |
| 2nd Prize Rs.7000/- 14301 | 2nd Prize Rs.7000/- 97363 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09783 20497 25033 54576 58333 | 01518 07285 10380 37966 41085 |
| 59871 60443 63760 72876 77809 | 56068 58518 85699 88971 95127 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1774 4165 6775 7197 7636 7900 8088 | 0045 1300 1502 2201 2699 3071 3175 |
| 8317 8456 9049 | 5886 9223 9800 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0783 1947 2799 3970 4516 4588 6066 | 0729 2230 3332 4560 5481 6340 6876 |
| 6316 6754 9134 | 7034 9361 9834 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1786 2739 4238 5959 7734 8886 | 0172 1690 3236 4645 5893 7301 8729 |
| 0277 1910 2779 4385 6099 7838 9028 | 0176 1760 3746 4773 5971 7305 8825 |
| 0321 1997 2879 4460 6162 7955 9084 | 0339 1818 3929 4806 6012 7351 8853 |
| 0457 2210 2931 4534 6367 7991 9148 | 0394 1867 3988 4813 6071 7365 9003 |
| 0484 2221 3110 4554 6374 8057 9305 | 0480 1993 4055 4912 6115 7483 9040 |
| 0512 2303 3140 4619 6459 8259 9392 | 0602 2087 4180 5044 6184 7507 9233 |
| 0611 2392 3158 4763 6591 8265 9458 | 0720 2143 4205 5145 6300 7552 9433 |
| 0751 2398 3248 4776 6631 8455 9487 | 0805 2171 4247 5211 6422 7585 9484 |
| 0765 2424 3599 4940 6847 8619 9508 | 0855 2185 4378 5264 6651 7823 9490 |
| 0860 2506 3664 5107 7100 8628 9751 | 1110 2267 4423 5314 6711 7866 9577 |
| 0887 2520 3758 5228 7128 8637 | 1375 2392 4454 5455 6870 8177 |
| 0962 2555 4023 5509 7178 8674 | 1381 2841 4585 5570 6944 8182 |
| 1090 2566 4055 5733 7233 8675 | 1417 2913 4604 5624 7126 8226 |
| 1447 2616 4171 5870 7466 8714 | 1442 2922 4610 5738 7134 8536 |
| 1458 2722 4195 5920 7666 8863 | 1615 3067 4628 5861 7189 8677 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:19/12/22 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:166 | DAY - VAIRAM SERIES Dr No:25 |
| 1st Prize Rs.100000/- 697254 | 1st Prize Rs.50000/- 784973 |
| 2nd Prize Rs.7000/- 55514 | 2nd Prize Rs.7000/- 23463 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12821 14076 14656 21620 46378 | 09710 14335 40152 45886 57436 |
| 60416 65414 68677 75454 78581 | 57528 81306 83919 94707 95370 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0588 0760 1146 1337 1853 2563 5674 | 0355 1180 2154 3881 4939 6714 7322 |
| 7482 8109 8232 | 7510 8101 8502 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0335 3554 4602 4712 5193 6002 6317 | 0151 0198 0664 0701 0982 2705 4299 |
| 6963 8345 8942 | 5133 7181 9945 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0168 1763 3038 4841 6122 7513 9418 | 0021 1214 3038 4540 6148 7541 9009 |
| 0304 1783 3161 4877 6709 7597 9450 | 0149 1244 3136 4656 6271 7563 9091 |
| 0321 1903 3186 4893 6752 8042 9589 | 0181 1257 3221 5011 6407 7858 9191 |
| 0875 2223 3293 4907 6793 8094 9593 | 0204 1530 3448 5031 6678 7901 9284 |
| 0940 2342 3400 4909 6903 8241 9647 | 0222 1774 3612 5149 6694 7951 9340 |
| 0941 2405 3666 5212 6930 8469 9674 | 0276 1822 3695 5222 6809 8097 9396 |
| 0992 2496 3675 5278 6946 8477 9681 | 0360 2132 3747 5305 6900 8259 9400 |
| 1096 2616 3917 5325 6959 8524 9775 | 0390 2197 3792 5510 6937 8389 9421 |
| 1120 2643 4063 5355 7030 8658 9816 | 0638 2225 3839 5554 6967 8452 9694 |
| 1181 2684 4207 5380 7034 8749 9882 | 0685 2289 3937 5591 7040 8482 9792 |
| 1191 2721 4321 5390 7068 8927 | 0724 2307 3970 5631 7147 8560 |
| 1226 2764 4339 5555 7104 8945 | 0727 2548 4029 5768 7186 8572 |
| 1327 2889 4441 5707 7363 9241 | 0779 2661 4138 6040 7222 8923 |
| 1352 2961 4491 5824 7424 9288 | 0971 2779 4197 6080 7433 8958 |
| 1755 2990 4708 6105 7491 9417 | 1115 3018 4455 6122 7475 8970 |

| NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:19/12/22 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:166 | DAY - MANI SERIES Dr No:25 |
| 1st Prize Rs.50000/- 967803 | 1st Prize Rs.50000/- 479117 |
| 2nd Prize Rs.7000/- 59353 | 2nd Prize Rs.7000/- 09668 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05095 28075 46439 46960 51393 | 07689 40629 52287 59911 62069 |
| 56568 61211 65787 78543 96431 | 71755 73438 74959 91911 99572 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0058 1565 3192 3257 3317 3874 3897 | 0433 1557 1955 2407 2469 3984 4231 |
| 4718 5057 7528 | 5513 6839 8838 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2619 3200 4541 5359 5540 5996 7345 | 0146 1807 3036 5371 5722 6296 6923 |
| 7855 8368 8569 | 7222 7438 9362 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1166 2649 4450 5952 7701 8927 | 0219 1370 2830 4173 5404 7665 8601 |
| 0062 1212 2859 4454 6335 7754 8972 | 0409 1440 2860 4203 5800 7678 8761 |
| 0288 1531 2919 4464 6347 7939 9052 | 0428 1580 3126 4327 5836 7687 8806 |
| 0405 1597 2972 4487 6373 7949 9153 | 0526 1769 3140 4425 5951 7948 9086 |
| 0537 1634 3077 4645 6428 8146 9292 | 0625 1879 3279 4523 6256 7964 9295 |
| 0578 1844 3149 4746 6460 8288 9340 | 0711 1998 3284 4551 6425 8142 9445 |
| 0623 1990 3232 5001 6638 8321 9342 | 0763 2141 3293 4569 6558 8147 9588 |
| 0631 2019 3378 5188 6717 8378 9558 | 0804 2201 3342 4593 6614 8149 9745 |
| 0734 2059 3419 5522 6753 8426 9729 | 0832 2229 3361 4665 6703 8201 9909 |
| 0746 2073 4052 5573 6934 8474 9966 | 0881 2352 3487 4678 6744 8251 9935 |
| 0850 2083 4187 5578 7095 8526 | 0890 2549 3573 4748 6890 8263 |
| 0908 2180 4198 5801 7101 8627 | 0903 2669 3575 4916 7035 8355 |
| 1036 2263 4240 5812 7223 8732 | 0992 2709 3794 5095 7042 8503 |
| 1096 2386 4282 5815 7296 8798 | 1214 2761 3861 5367 7158 8561 |
| 1105 2430 4449 5820 7436 8906 | 1346 2782 3923 5374 7433 8600 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:19/12/22 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:166 | DAY - VISHNU SERIES Dr No:166 |
| 1st Prize Rs.50000/- 748508 | 1st Prize Rs.50000/- 864946 |
| 2nd Prize Rs.7000/- 38722 | 2nd Prize Rs.7000/- 53200 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18887 20774 25493 27983 31322 | 23944 30330 38555 41246 44242 |
| 50577 59430 86400 87654 87847 | 57988 58564 91174 91628 99447 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0461 2754 2774 2821 3208 3351 3804 | 0292 1848 2226 2280 5076 7053 8126 |
| 4221 7132 9943 | 8184 8311 9811 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1917 3776 4243 4310 6177 7344 7407 | 1426 1461 3934 3939 4414 4902 5727 |
| 7908 9274 9309 | 6339 6758 8091 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0088 2628 4179 5619 6240 7662 9471 | 0003 1120 2564 4307 6070 7479 8768 |
| 0215 2675 4388 5655 6282 7683 9544 | 0099 1159 2643 4751 6152 7482 8860 |
| 0220 2679 4563 5689 6593 8273 9596 | 0171 1354 2690 4968 6230 7525 8870 |
| 0229 3230 4620 5731 6667 8332 9658 | 0307 1417 2766 5018 6270 7640 8880 |
| 0507 3303 4637 5736 6714 8420 9714 | 0333 1544 2919 5122 6392 7849 9295 |
| 0778 3323 4645 5907 6990 8623 9739 | 0344 1751 3091 5237 6395 7983 9689 |
| 0979 3333 4712 5954 7046 8683 9953 | 0368 1803 3237 5259 6419 7999 9724 |
| 1020 3368 4741 5958 7075 8923 9975 | 0533 1835 3381 5361 6548 8052 9786 |
| 1288 3434 4761 5971 7323 8949 9987 | 0551 2075 3887 5404 6657 8085 9945 |
| 1416 3700 4854 6040 7393 9008 9991 | 0830 2086 3909 5491 6783 8138 9981 |
| 1481 3736 4865 6051 7485 9009 | 0898 2259 3947 5531 6881 8142 |
| 1829 3822 4941 6097 7502 9042 | 0919 2273 3982 5611 6968 8206 |
| 2043 3939 5085 6179 7504 9179 | 0962 2342 4016 5849 7211 8243 |
| 2396 3975 5132 6205 7520 9225 | 0968 2350 4028 5980 7226 8464 |
| 2607 4046 5354 6231 7652 9404 | 0997 2450 4240 5986 7435 8469 |

| SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:19/12/22 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:166 | DAY - LION SERIES Dr No:25 |
| 1st Prize Rs.50000/- 173312 | 1st Prize Rs.50000/- 761234 |
| 2nd Prize Rs.7000/- 49340 | 2nd Prize Rs.7000/- 59216 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16120 16811 27222 38945 51303 | 15200 26727 37601 48465 59925 |
| 62425 73547 73743 84642 95915 | 61967 72822 83322 83852 94944 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0696 2096 3004 3292 4695 6505 7806 | 3190 3964 6368 6784 8085 8532 8972 |
| 8141 9268 9712 | 9454 9848 9987 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0740 1035 1338 3571 5033 5473 5603 | 0868 1271 2591 3533 4601 4820 5248 |
| 6095 7312 9128 | 8681 8752 9857 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1170 2738 3998 5048 6495 8240 | 0162 2049 3683 4914 6346 7424 8865 |
| 0135 1252 2781 4151 5078 6524 8378 | 0235 2234 3751 5088 6429 7464 8918 |
| 0234 1270 2808 4158 5196 6614 9090 | 0366 2665 3863 5167 6524 7517 8925 |
| 0420 1468 2943 4311 5487 6634 9565 | 0433 2687 3868 5182 6564 7572 8992 |
| 0437 1661 2966 4374 5495 6660 9677 | 0476 2709 3976 5382 6573 7680 9126 |
| 0478 1798 3233 4461 5539 6742 9736 | 0494 2744 4120 5496 6639 8187 9345 |
| 0541 1816 3244 4562 5702 7205 9746 | 0667 2815 4379 5608 6748 8263 9413 |
| 0595 1918 3250 4643 5789 7321 9901 | 0795 2944 4407 5723 6801 8275 9580 |
| 0846 2093 3300 4728 5832 7495 9935 | 1239 3000 4478 5766 7081 8411 9705 |
| 0872 2161 3333 4737 5974 7533 9967 | 1300 3014 4555 5875 7086 8448 9839 |
| 0976 2201 3484 4811 6025 7658 | 1349 3105 4612 5941 7150 8469 |
| 1012 2292 3582 4851 6051 7774 | 1410 3184 4622 6052 7173 8517 |
| 1081 2299 3768 4885 6068 8155 | 1502 3244 4782 6180 7219 8695 |
| 1106 2359 3839 4970 6094 8193 | 1753 3290 4815 6187 7299 8733 |
| 1162 2659 3863 5032 6449 8199 | 1821 3669 4822 6191 7325 8839 |

# నిన్న సచిన్, నేడు మెస్సి.. ఇద్దరి మధ్య పోలికలెన్నో..

## చివరిదశలో వరల్డ్ కప్ ముద్దాడిన ఇద్దరు క్రీడా దిగ్గజాలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** క్రికెట్ దేవుడిగా పేరొందిన సచిన్ టెండుల్కర్, సమకాలీన ఫుట్ బాల్ క్రీడాకారుడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఆరా ధ్యుడుగా వున్న అర్జెంటీనాకు చెందిన లియోనాల్ మెస్సి లకు అనేక విషయాలలో దగ్గరి పోలికలు వుండడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చగా నిలిచింది. సచిన్, మెస్సి ఇద్దరు తమ తమ క్రీడల్లో ప్రపంచ వ్యాప్తంగా అందరి మన్ననలు అందుకోవడం తెలిసిందే. ఆరుసార్లు వరల్డ్ కప్ ఆడిన సచిన్ టెండుల్కర్ 2003లో ఒకసారి ఫైన ల్ వరకు చేరిన భారతజట్టు సభ్యుల్లో సభ్యుడు. దక్షిణాఫ్రికాలో జరిగిన ఈ వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా గెలుపొందింది. దీని తరువాత 2011లో ఎంఎస్ ధోనీ నేతృత్వం లోని భారత జట్టు శ్రీలంకపై గెలుపొందగా ఆ జట్టులో టెండుల్కర్ సభ్యుడు కావడం గమనార్హం. సచిన్‌కు ఇదే చివరి వరల్డ్ కప్ కావడం మరో విశేషం. అప్పటికే క్రికె ట్‌లో లెక్కలేనన్ని రికార్డులు అందుకున్న సచిన్‌కు వరల్డ్ కప్ మాత్రం అందని ద్రాక్షగానే వుండగా 2011లో దానిని కూడా అందుకుని తన క్రీడా జీవితాన్ని ఘనంగా ముగించాడు. ఇక మెస్సి వరకు వస్తే అతని క్రీడా జీవితం కూడా దాదాపు ఇలాగే సాగింది. సమకాలీన ఫుట్‌బాల్ క్రీడాకారుల్లో మెస్సి దిగ్గజ ఆటగాడిగా వున్నాడు. పో ర్చుగల్‌కు చెందిన క్రిస్టియానా రొనాల్డోతో సమాన హోదా అందుకున్నా ప్రపంచ కప్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది. 2014లో అర్జెంటీనా జట్టు వరల్డ్ కప్ ఫైన ల్‌కు చేరినా జర్మనీ చేతిలో ఓటమి చెందడంతో మెస్సీకి నిరాశ తప్పలేదు. తాజాగా 2022లో భాగంగా ఖతర్‌లో జరుగుతున్న వరల్డ్ కప్‌లో మెస్సి నేతృత్వంలోని అర్జెంటీనా జట్టు ఫ్రాన్స్‌పై గెలుపొంది కప్‌ను ఎగరేసుకు పోయింది. మెస్సి వయస్సు ఇప్పుడు 35 ఏళ్లు. తన క్రీడా జీవితంలో చివరి అంకంలో వున్న మెస్సి సచిన్‌లా ఆఖరు మెట్టుపై వున్న తరుణంలో వరల్డ్ కప్ ముద్దాడాడు. 2011 వరల్డ్ కప్ సెమీ ఫైనల్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటే మెస్సి తాజా వరల్డ్ కప్ సెమీ ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ సాధించడం గమనార్హం. ఇలా రెండు వేరు వేరు క్రీడల్లో వున్న ఇద్దరు దిగ్గజ క్రీడాకారులకు దగ్గరి పోలికలు వుండడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా హాట్ టాఫిక్‌గా మారింది.

# 'లోంగేవాలా హీరో' కన్నుమూత

### పాక్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన బైరాన్‌సింగ్ రాథోడ్

### ఆ పోరాటం ఇతివృత్తంతోనే 'బోర్డర్' సినిమా



**జోధ్‌పూర్, డిసెంబరు 19 :** 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో 'లోంగేవాలా హీరో'గా ప్రసిద్ధి చెందిన మాజీ సైనికుడు బైరాన్‌సింగ్ రాథోడ్ (81) సోమవారం కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బైరాన్‌సింగ్‌ను జోధ్‌పూర్‌లోని ఎయిమ్స్ లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. సోమవారం తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులతోపాటు బిఎస్‌ఎఫ్ అధికారులు వెల్లడించారు. ధైర్య సాహసాలు, విధుల పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి రాథోడ్ అని బిఎస్‌ఎఫ్ ట్వీట్ చేసింది. జోధ్‌పూర్‌కు 100 కిలోమీటర్ల దూరంలోని సోలంకియాటాలా గ్రామంలో రాథోడ్ కుటుంబం జీవిస్తోంది.

భారత్, పాకిస్థాన్ మధ్య 1971లో యుద్ధం జరిగింది. ఆ సమయంలో రాజస్థాన్‌లోని థార్ ఎడారిలో ఉన్న లోంగేవాలా పోస్ట్‌పై పాక్ బలగాలు దాడి చేశాయి. ఆ పోస్ట్ వద్ద పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన చిన్న బృందంతోపాటు బిఎస్‌ఎఫ్ యూనిట్‌కు బైరాన్‌సింగ్ నాయకత్వం వహిస్తున్నారు. వేలమంది పాక్ సైనికులు యుద్ధ ట్యాంకులతో దండెత్తగా..భారత్ వైపున కేవలం 120మంది మాత్రమే అక్కడ ఉన్నారు. లోంగేవాలా పోస్ట్‌పై పాక్ సైన్యం జరిపిన దాడిలో పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయారు. దాంతో, వెంటనే స్పందించిన లాన్స్ నాయక్ బైరాన్‌సింగ్..తేలికపాటి మెషీన్‌గన్‌తో దాడి చేస్తూ శత్రువులకు భారీ ప్రాణనష్టం కలిగించారు. భారత వాయుసేన రంగంలోకి దిగేవరకూ శత్రువుతో పోరాడినతీరు చరిత్రలో నిలిచిపోయింది. బిఎస్‌ఎఫ్ జవాన్లకు తోడుగా వైమానిక దళం రంగంలోకి దిగడంతో పాక్ సైన్యం మట్టికరిచింది.

లోంగేవాలా పోస్టు వద్ద జరిగిన యుద్ధంలో చంపడమా..? చావడమా..? అనే నినాదంతో ముందుకెళ్లిన బైరాన్‌సింగ్ చేసిన సాహసం సహచరులకు ప్రేరణనిచ్చిందని అప్పటి రికార్డుల్లో అధికారులు పేర్కొన్నారు. లోంగేవాలా పోరాటంలో హీరోగా నిలిచిన రాథోడ్..1972లో సేవా పతకాన్ని అందుకున్నారు. అనంతరం 1987లో బిఎస్‌ఎఫ్ నుంచి పదవీ విరమణ చేశారు. లోంగేవాలా పోస్ట్‌లో జరిగిన యుద్ధం ఇతివృత్తంతో బోర్డర్ అనే సినిమా కూడా వచ్చింది. అందులో కీలక పాత్ర పోషించిన బాలీవుడ్ నటుడు సునీల్‌శెట్టి..బైరాన్‌సింగ్ మరణం పట్ల సంతాపం తెలిపారు. ఆ సినిమా గురించి ఓ సందర్భంలో మాట్లాడుతూ ఒక సీన్ విషయంలో రాథోడ్ వివరణ ఇచ్చారు. ఆ సినిమాలో తన పాత్ర పోషించిన సునీల్‌శెట్టిని..పెళ్లి అయిన వెంటనే యుద్ధరంగంలోకి వెళ్లినట్లుగా చూపారని, వాస్తవానికి ఆ యుద్ధం ముగిసిన తర్వాతే తన పెళ్లి జరిగిందని రాథోడ్ తెలిపారు.

### దమ్మాయిగూడ చిన్నారి మృతి కేసులో వీడిన మిస్టరీ

# ప్రమాదవశాత్తు చెరువులో పడడం వల్లే బాలిక మరణం

### పోలీసుల స్పష్టీకరణ

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 19, ప్రభాతవార్త:** దమ్మాయిగూడలో చిన్నారి ఇందు మృతి కేసులో మిస్టరీ వీడింది. బాలిక మరణం ప్రమాదవశాత్తు జరిగిందని హత్యకాదని పోలీసులు తేల్చారు. బాలిక ప్రమాదవశాత్తు చెరులో పడి చనిపోయినట్లు వెల్లడించారు. జవహర్‌నగర్‌కు చెందిన బాలిక ఇందు ఈ నెల 15న దమ్మాయిగూడలోని ప్రభుత్వ స్కూల్‌కు వెళ్లి అదృశ్యమైంది. మరుసటి రోజు ఉదయం పోలీసులు ఆమె మృతదేహాన్ని దమ్మాయిగూడలోని అంబేద్కర్‌నగర్ చెరువులో గుర్తించిన విషయం విదితమే. బాలిక మూత్ర విసర్జన కోసం చెరువు వద్దకు వెళ్లిందని ఆ క్రమంలో చిన్నారి కాలు జారి చెరువులో పడిపోయినట్లు నిర్ధారించారు. ఆమె పడిపోవడంతో ఊపిరితిత్తుల్లోకి చెరువు నీరు వెళ్లిందన్న పోలీసులు పోస్టు మార్టం రిపోర్టులో వైద్యులు ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. ఇక ఇందు మృతిపై అనుమానాలు లేవని వైద్యులు వెల్లడించారన్నారు.

# డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన యూత్ కాంగ్రెస్

### అధ్యక్షుడు శివసేనారెడ్డిని అరెస్టు చేసి నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలింపు



**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ సెలక్షన్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లాంగ్ జంప్ నాలుగు మీటర్ల నుంచి 3.8 మీటర్లకు కుదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డిని అరెస్టు చేసి నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# వెయ్యి విద్యుత్ బస్సులు కావాలి

### కేంద్రానికి టిఎస్‌ఆర్టీసి ప్రతిపాదనలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తమకు మరో వెయ్యి విద్యుత్ బస్సులు మంజూరు చేయాలని కేంద్రానికి తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) ప్రతిపాదనలు పంపించింది. పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుదల నేపథ్యంలో విద్యుత్ బస్సుల వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల ప్రజా రవాణా సంస్థలకు అవసరమైన బస్సులను గుర్తించాలని కేంద్రం నిర్ణయించింది. దీనికి సంబంధించి వచ్చే ఒకటి, రెండు సంవత్సరాల డిమాండ్ ఆధారంగా విద్యుత్ బస్సుల అవసరాన్ని అంచనా వేసేందుకు నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రాజెక్టు పథకం కింద ఇటీవల కేంద్రం అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను పంపించింది. ఈ నేపథ్యంలో తమకు మరో వెయ్యి విద్యుత్ బస్సులు అవసరం అవుతాయని కేంద్రానికి ఆర్టీసీ అధికారులు ప్రతిపాదనలను పంపించారు. ఇప్పటికే తొలి విడతలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీకి కేంద్ర ప్రభుత్వం 40 విద్యుత్ బస్సులను కేటాయించింది.



# రోహిత్‌రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారు

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అబద్దాలు మాట్లాడుతున్నారని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అయ్యప్పమాలలో ఉండి అబద్దాలు చెప్పారని విరుచుకుపడ్డారు. డ్రగ్స్ తీసుకోలేదని రోహిత్‌రెడ్డి ఎందుకు ప్రమాణం చేయట్లేదని ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకోలేదని రోహిత్‌రెడ్డి ఎందుకు ప్రమాణం చేయడం లేదని ప్రశ్నించారు. దొరలు తిరిగే కారు కావాలా? అన్నం పెట్టే ప్రచారం కావాలా అంటూ ప్రశ్నించారు. గత ఎన్నికలలో రోహిత్‌రెడ్డి ప్రచారంచేశారన్నారు. ఇప్పుడు దొరల కాంపౌండ్‌లో రోహిత్‌రెడ్డి చేరారని వ్యాఖ్యలు చేశారు. 2009 కంటే ముందు స్వీడన్ వర్సిటీలో చదివినట్లు అఫిడవిట్‌లోచెప్పారన్నారు. 2018 నాటికిఇంటర్‌గా ఎలా మారిందో రోహిత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్హత విషయంలో రోహిత్‌రెడ్డి తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంతో రోహిత్‌రెడ్డికి సంబంధం లేదన్నారు.

### మంత్రి కెటిఆర్ సమక్షంలో

## కొత్తగూడెం కాంగ్రెస్ నేతలు బిఆర్‌ఎస్‌లో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు అక్కిరెడ్డి సంజీవరెడ్డితో పాటు కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం, మదర్ సాహెబ్, సోమరాజు, కుడితిపుడి కోటేశ్వరరావు, బూర నర్సయ్య, గోగ్గలి నరసయ్య, సుబ్బారావు, నిమ్మ లింగారెడ్డి పార్టీకి రాజీనామా చేసి బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్‌ఎస్ ఈసారి మంచి విజయాలు సాధించబో తున్నదని, అందరూ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు.

### లారీ ఓనర్స్ అసోసియేషన్‌చే

## తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఓవర్ లోడ్ సమస్యపై తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆందోళన నిర్వహించింది. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని సోమవారం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఓవర్ లోడ్ వేసుకుని వెళ్తేనే లారీలకు క్వారీ కాంట్రాక్టర్లు లోడ్ ఇస్తున్నారని లారీ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మరోపక్క ఓవర్ లోడ్ వేసుకుని వెళితే రవాణా శాఖ అధికారులు భారీగా పెనాల్టీలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాసింగ్ రూల్స్‌కు అనుగుణంగా మాత్రమే లోడ్‌కు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్వారీ కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సమయానికి బిల్లులు రాకపోవడం వల్ల ఓవర్ లోడ్‌లు వేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చిన్నారుల రక్షణ, భద్రత అందరి బాధ్యత

- ఇకపై అవాంఛనీయ ఘటనలు జరగకుండా మార్గదర్శకాలు
- సమావేశమైన త్రిసభ్య కమిటీ
- మరో రెండు రోజులపాటు కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** చిన్నారుల రక్షణ మరియు భద్రత అందరి బాధ్యత అని.. రాష్ట్రంలోని పాఠశాలల్లో పిల్లల భద్రత మరియు రక్షణకు పటిష్ట మార్గదర్శకాలు రూపకల్పనకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అభిప్రాయ పడింది. రాష్ట్రంలోని పాఠశాలల్లోని పిల్లల భద్రత, రక్షణకు పట్టిష్టమైన చర్యలు తీసుకోవానలి అందుకు కావల్సిన మార్గదర్శకాలను రూపొందించాలని ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. త్రిసభ్య కమిటీలో సభ్యులు రాణి కుముదిని ఐఎఎస్, స్వాతిలక్రా ఐపీఎస్, దివ్యా దేవరాజన్ ఐఎఎస్ సోమవారం వివిధ బాగస్వాములతో సలహా సంప్రదింపుల సమావేశం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో జరిగింది. సమావేశం మరో రెండు రోజులపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ చిన్నారుల రక్షణ మరియు భద్రత మనందరి బాధ్యత అని ఇకపై అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటానికి పటిష్ట మార్గదర్శకాలు రూపొందించుటకు విలువైన నిర్దిష్టమైన సలహాలను సూచనలను అందించవలసినదిగా భాగస్వాములను కోరారు. సమావేశంలో డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) మహేందర్‌రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, అడిషనల్ డీజీపీ స్వాతిలక్రా, షీ టీమ్స్ డిఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు. డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో టెక్నాలజీ పరంగా విప్లవాత్మకమైన మార్పులు వస్తున్న క్రమంలో పిల్లల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకు వారి భద్రత మరియు రక్షణ ముఖ్యమైన అంశంగా సంతరించుకుందని ఆ క్రమంలో వివిధ భాగస్వాములను సాధికారులను చేయడం ఒక ముఖ్యమైన భాగమని యాజమాన్యాల బాధ్యత రెండవ భాగమన్నారు. ఒక వ్యవస్థీకృత చట్రంలో మార్గదర్శకాల రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు. అడిషనల్ డీజీపీ స్వాతిలక్రా మాట్లాడుతూ ఏదైనా సంఘటన జరగక ముందే మేలుకునేలా ఉండాలని, ఒకవేళ ఏదైనా జరిగినా వెంటనే చెప్పగలిగేలా మెంటర్ టీచర్స్ చొరవ తీసుకోవాలని తెలిపారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడులూ పిల్లల రక్షణ మరియు భద్రత అందరి బాధ్యతగా భావించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్‌డిపార్ట్‌మెంట్ సమన్వయంతో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. షీ టీమ్ డిఐజీ సుమతి మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ పిల్లలు రిపోర్ట్ చేసిన వెంటనే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన మాట్లాడుతూ పిల్లల శ్రేయస్సు, రక్షణ అనేది సామాజిక బాధ్యతగా భావించి అందరూ భాగస్వాములై బాధ్యత వహించాలని కోరారు.

# రైతు ఆత్మహత్యల్లో 80 శాతం కౌలు రైతులే

> ప్రతీ కౌలు రైతు సగటు రుణం రూ.2.6 లక్షలు
> వర్తించని రైతు బంధు, బీమా, నష్టపరిహారం
> రైతు స్వరాజ్య వేదిక అధ్యయనంలో వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో కౌలు రైతుల పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉందని రైతు స్వరాజ్య వేదిక వెల్లడించింది. రాష్ట్రంలో జరిగే రైతుల ఆత్మహత్యల్లో 80 శాతం మంది కౌలు రైతులేనని ఆందోళన వ్యక్తం చేసింది. కౌలు రైతులే కూలీలుగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, పంటల నష్ట పరిహారం తదితర పథకాలు వీరికి అందడం లేదని తెలిపింది. తెలంగాణలో కౌలు రైతుల మీద నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైందని రైతు స్వరాజ్య వేదిక నేతలు కన్నెగంటి రవి, కిరణ్‌కుమార్, కొండల్, ఆశాలత వెల్లడించారు. ఈ మేరకు అధ్యయనానికి సంబంధించి నివేదిక వివరాలను సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సాగు పెట్టుబడులు, కౌలు ధరలు పెరిగిపోవడం వంటి కారణాల వల్ల రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తారా స్థాయికి చేరుకున్నాయి. రాష్ట్రం ఏర్పడిన ఈ ఎనిమిదేళ్లలో దాదాపు 8,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2018లో 700 మంది రైతుల ఆత్మహత్యలను పరిశీలించగా, వీరిలో 75 శాతం మంది కౌలు రైతులేనని, ఆ తర్వాత జరిగిన వాటిని 2021లో పరిశీలించినప్పుడు దాదాపు 80 శాతానికి ఇది పెరిగిందని వివరించారు. తెలంగాణలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వడం ప్రభుత్వాం మానివేసిందని, ఇందువల్ల బ్యాంకు రుణాలు అందక, రుణ మాఫీలాంటివి వర్తించడం లేదన్నారు. కౌవులు రైతుల్లో 9.5 శాతం మహిళలు ఉన్నారు. రైతు బంధు కౌలు రైతులకు వర్తింప చేయడంలో ప్రభుత్వం వివక్షత చూపుతోందని పేర్కొన్నారు. రైతు బంధు పథకం ద్వారా ఏటా 4 వేల కోట్ల రూపాయలు సాగు చేయని భూ యజమానులకు వెళుతుండగా, వారి భూములను కౌలు చేస్తున్న వారికి ఒక్క రూపాయి కూడా రావడం లేదని చెప్పారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ కౌలు రైతు కుటుంబానికి సగటున 2.6 లక్షల రూపాయల వరకూ రుణం ఉందని, ఇందులో 2 లక్షల రూపాయలు 24 నుండి 60 శాతం మేర అధిక వడ్డీలకు తీసుకున్న ప్రైవేటు రుణాలేనని వెల్లడించారు. ఇక పంటలకు జరిగే నష్ట పరిహారమే కాకుండా రైతు బీమా అమ లు చేయడం లేదన్నారు. ఇ క్రాప్ బుకింగ్‌లో కౌలు రైతుల పేర్లు నమోదు చేయడం లేదని, ఎరువులు, సబ్సిడీ విత్తనాలు తదితర పథకాలు వీరికి వర్తింప చేయడం లేదని తెలియచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు స్వరాజ్యవేదిక నేతలు రవి, కిరణ్‌కుమార్, కొండల్, ఆశాలత నొక్కి చెప్పారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### గవర్నర్‌ను కలిసిన బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపించాలని గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్‌ను బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కోరారు. సోమవారం జిహెచ్‌ఎంసి కార్మికుల సంఘాలతో కలిసి గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. 20 సంవత్సరాల పాటు వెట్టి చాకిరి చేయించుకుని, పేద బడుగు, బలహీన వర్గాల చెందినవారు అని కూడా చూడకుండా తొలగిస్తున్నారన్నారు. ఈ కార్మికులు ఎక్కువ మంది దళితులే ఉంటారన్నారు. వారిపట్ల జాలి, దయ చూపించకుండా డ్రైవర్లను, లేబర్లను ఉద్యోగాల నుంచి తీసేవేసి రోడ్డు మీద పడవేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన, మున్సిపల్ కార్మికులను, ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా తొలగించడం పట్ల వెంటనే కలుగజేసుకుని, వారి ఉద్యోగాలు, జీవితాలు నిలబడేలాగా చర్యలు తీసుకోవాలని గవర్నర్ కోరినట్లు తెలిపారు. ఇప్పుడు కూడా వీరికి అన్యాయం జరగకుండా అండగా ఉంటామని హామి ఇచ్చారన్నారు.

### స్పెయిన్‌లో జరిగిన చెస్ ఛాంపియన్‌షిప్‌లో

## హైదరాబాద్ విద్యార్థి రాజారిత్విక్‌కు టైటిల్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** స్పెయిన్‌లో జరిగిన సన్‌వే సిట్జెస్ ఇంటర్నేషనల్ బ్లిడ్జ్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన రాజా రిత్విక్ టైటిల్‌ను కైవసం చేసుకుని ఛాంపియన్‌గా నిలిచారు. ఈ నెల 18వ తేదీన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో 9 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ఇందులో యుఎస్‌ఎ, కెనడా, ఇంగ్లండ్, నెదర్లాండ్స్, ఉక్రెయిన్, జర్మనీ వంటి 30 దేశాల నుండి 120 మంది అగ్రశ్రేణి ఆటగాళ్లతో రిత్విక్ పోటీ పడి ఢీ అంటే ఢీ అనేలా వారిని పరాజయం పాల్చేశారు. 8 గేములు గెలవగా, ఒక గేమ్ డ్రా చేసుకుని ఛాంపియన్‌షిప్‌లో అజేయంగా నిలిచారు. కాగా రిత్విక్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని కెఎల్ యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ విభాగంగా ఇంజనీరింగ్ చదువుతున్నారు. ఇదే సమయంలో ప్రముఖ కోచ్ రామరాజు ఆధ్వర్యంలో చెస్ అకాడమీలో అధునాతన శిక్షణ పొందుతున్నారు. స్పెయిన్‌లో సన్‌వే సిట్‌జెస్ ఇంటర్నేషనల్ బ్లిడ్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న రాజా రిత్విక్‌ను తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుల కెఎస్ ప్రసాద్ అభినందించారు. తెలంగాణతో పాటు, దేశానికి మరెన్నో అవార్డులను తీసుకురావాలని ఆకాంక్షించారు.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) కార్యాలయం
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
No.EE/R&B/MDCL/22/2022-23/ తేది: 19.12.2022 భారత రాష్ట్రపతి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పర్యటన పురస్కరించుకొని నిశ్చిత ఏర్పాట్ల నిమిత్తం క్రింది సంతకందారునిచే మొత్తం ECV: రూ.2.64 లక్షల కొరకు ఒక పనికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేది: 20.12.2022 నుండి ముగింపు తేది: 22.12.2022. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొరకు
DIPR.No.2752-DP/CL/Advt/1/2022-23, తేది: 19.12.2022


# సామాజిక గుర్తింపు రావాలంటే సంఘటిత శక్తి ప్రదర్శించాలి

- బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఏ సామాజిక వర్గానికైనా సమాజంలో తగిన గుర్తింపు రావాలంటే సంఘటితశక్తిని ప్రదర్శించాలని బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. ఈమేరకు నగరంలోని బాబుజగ్జీవన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిల భారత చాత్తాద శ్రీవైష్ణవ మహాసభకు టివి.ఫిల్మ్ డెవలప్‌మెంట్ చైర్మన్ అనిల్ కుర్మాచలం, మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ బలమైన శక్తి సమాజాన్ని సమాజాన్ని శాసిస్తుంది కాబట్టి రాజకీయాల్లో ప్రతిఒక్క సామజిక వర్గం రాజకీయ ప్రాతినిధ్యం వహించాలన్నారు. చాత్తాద శ్రీవైష్ణవులకు ఒక ప్రత్యేకమైన కులవృత్తి లేకపోవడం అశించిన స్థాయిలో గుర్తింపు లేని పక్షాన రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సమాఖ్య అధ్యక్షులు తిరుక్కోళ్లురి రామానుజం మాట్లాడుతూ సనాతన సాంప్రదాయ అచార వ్యవహారాలతో వర్ణ వివక్షకు గురవుతున్న హైందవ వ్యవస్థకు దిశా నిర్దేశం చేసి విశిష్టాద్వైతాన్ని భోధించి మానవజాతిని ఉద్దరించిన భగవత్ శ్రీరామానుజచార్యులు పరంపరలో ఏర్పడిందే అఖిలభారత చాత్తాద శ్రీవైష్ణవ సమాఖ్య అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చాత్తాద వైష్ణవుల మనుగడకు 2018లో దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తగిన గుర్తింపు లేక రాజకీయంగానూ, సామాజికంగానూ వెనకబడిన తరగతులలో ఎటువంటి ప్రాతినిధ్యం లేక కొట్టు మిట్టాడున్నామని ప్రభుత్వం తగిన సహాయం అందించాలనానరు. కాగా ఈసభకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 2వేలకు పైగా ప్రతినిధులు హాజరుకాగా..తమ సామాజిక వర్గంలోని ప్రతిభగల విద్యార్తులకు సన్మానం చేసి, స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో పర్యాద కృష్ణమూర్తి, ప్రచార సెక్రటరీ కాజీపేట నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ప్రభుత్వం
నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్
ఆసక్తి వ్యక్తీకరణ
EOI ప్రకటన సం.F1/20/2022-23, తేది: 16.12.2022
నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో దుకాణాల నుండి చికెన్ వ్యర్థ మరియు చేప వ్యర్థ (బయో-వ్యర్థ) సేకరణ మరియు తొలగింపు పరిష్కార నిమిత్తం వ్యక్తిగత కన్సల్టెంట్‌లు/ఏజెన్సీలు/సంస్థల నుండి కొటేషన్లు ఆ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారు కోరుతున్నారు. ఆసక్తి గల పార్టీలు వారి ప్రతిపాదనలు 1) కవరింగ్ లెటర్ 2) కంపెనీ ప్రొఫైల్ 3) ఆ తరహా రకం పనుల వర్క్ ఆర్డర్‌లు/పూర్తి చేసినట్టు ధృవీకరణ పత్రం 4) నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ పేరిట రూ.10,000/-ల DD, 5) RFP సేకరణకు 5,000, 6) నెలవారీ ఫీజు ప్రాతిపదికన ఫైనాన్షియల్ కోట్‌లతోసహా 24.12.2022న మ.3.00 గం. లేదా ముందుగా స్వయంగా/ ఆ కార్పొరేషన్ కార్యాలయానికి పోస్ట్ ద్వారా దాఖలు చేయవలెను. తదుపరి వివరాలకు కార్యాలయ వేళలలో హెల్త్ ఆఫీసర్‌ను సంప్రదించవచ్చును.
DIPR.No.10335-PP/CL/Advt/1/2022-23, తేది: 19.12.2022 సం/- కమిషనర్, నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్

వార్త

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయే కానీ, సామర్థ్యాలు గుర్తుండవు.


-నెపోలియన్

# విద్యార్థి స్కాలర్‌షిప్‌లపై వెనుకడుగు!

**ఓబిసిలు, సాధారణ సమాజం మధ్య అసమానత నేటికీ కొనసా గుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం ఓబిసి పిల్లలకు ఒకటి నుండి పదో తరగతివరకు స్కాలర్‌షిప్‌లు అవస రమని భావించింది. ఇప్పుడు ఆ దిశగానే వెనక్కి వెళుతోంది. ఇది ముమ్మాటికీ యు-టర్న్ ఇన్ పాలసీ. తాజా సవరణ వల్ల చాలా మంది ఓబిసి విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్ప డుతుంది. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటును ఇప్పుడు 27 శాతం నుంచి 2035లో 50శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఓబిసి (పాఠశాల పిల్లలు) కోసం స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకున్నప్పుడు (కుదించడం) అది ఎలా జరుగుతుంది.**

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

పేరుకు మాత్రం గొప్ప పథకాలతో ఊరిస్తూ ప్రజల జీవన వ్యయం పెంచేసి తమాషా చూస్తున్న కేంద్రం తాజాగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఇచ్చేందుకు వెనుకడుగువేసింది. 2022-23 విద్యాసంవత్సరం నుంచి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌లు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. దీంతో బడ్జెట్‌లో ఆ మేరకు నిధుల కేటాయింపు ఆపేస్తుంది. ఇప్పటివరకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇచ్చేవారు. ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ ఇస్తారు. ఇకపై 9,10 తరగతుల విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్స్ ఇస్తారు. మిగతా వారికి ఇచ్చే నిధుల్ని కేంద్రం మిగుల్చుకోవాలని చూస్తోంది. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఆపేస్తున్న కేంద్రం దానికి ఓ సాకు కూడా వెతికింది. విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం 1 నుంచి 8వ తరగతివరకు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నిర్బంధ ఉచిత విద్య అందిస్తోంది. కాబట్టి 8వ తరగతి వరకు స్కాలర్ షిప్స్ ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు తాజాగా ప్రకటించాయి. ఇకపై 8వ తరగతి వరకు కేంద్రం అందించే స్కాలర్ షిప్‌లు ఎవరికీ ఇవ్వడం లేదని తేల్చి చెప్పాయి. రెండు ప్రభుత్వ స్కాలర్ షిప్‌లకు అర్హులైన ఇతర వెనుకబడిన తరగతులు, మైనారిటీలకు చెందిప పాఠశాల పేద విద్యార్థులకు ఈ సంవత్సరం నుంచి భారీగా తగ్గించబడింది. ఓబిసిలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్, మైనారిటీలకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అనే రెండు పథకాలను కేంద్రం సవరించింది. తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన వారికి మాత్రమే అర్హతను పరిమితం చేయడం ద్వారా. ఇప్పటివరకు రెండు స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతుల విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నుండి ఓబిసి స్కాలర్‌షిప్ కోసం మునుపటి 2017-18 మార్గదర్శకాలు ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సంవత్సరానికి 10 నెలలపాటు నెలకు రూ.100, హాస్టల్ బోర్డర్‌లకు మూడు నుండి పదో తరగతి వరకు నెలకు రూ.500 అందించాయి. సంవత్సరానికి పది నెలలు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి రూ.500 లంప్సమ్ గ్రాంట్‌కు కూడా అర్హులు. అర్హత కోసం కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.2.5 లక్షలు. సవరించిన మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి బిసి విద్యార్థులు సంవత్సరానికి నాలుగువేల రూపాయలు అందుకుంటారు. ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయకుండా ఆదాయ కట్‌ఆఫ్ రూ.2.5 లక్షల వద్ద మారదు. ఓబిసిలకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పరిధిని ఎందుకు కుదించారని విపక్షాలు అడిగిన ప్రశ్నకు సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్ రాతపూర్వక సమాధానంలో, విద్యాహక్కు చట్టం కింద ఉచిత, నిర్బంధ విద్యను అందించడమే కారణమని పేర్కొన్నారు. ఈ కింది విధంగా స్కాలర్‌షిప్‌ను హేతుబద్ధీకరించడం జరిగింది. ఆర్టీఈ చట్టం 2009 ప్రతి బిడ్డకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను (ఒకటో తరగతికి నుంచి ఎనిమిది వరకు) అందించడానికి ప్రభుత్వం తప్పనిసరి చేసింది. దీని ప్రకారం తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఓబిసి కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద కవర్ చేయబడతారు. స్కాలర్‌షిప్ మొత్తం పెంచబడింది. డే స్కాలర్లు, హాస్టలర్లకు ఏకరీతిగా చేయబడింది. డే స్కాలర్‌లకు ఏడాదికి రూ. వెయ్యి నుంచి నాలుగువేల వరకు ఎగబాకగా, హాస్టల్ బోర్డర్‌లకు ఏడాదికి ఐదువేల నుంచి పడిపోయినట్లు తెలుస్తోంది. ఆర్టీఈ చట్టం ఏప్రిల్ 2010లో



అమల్లోకి వచ్చింది. అయితే కేంద్రం ఇప్పటివరకు ఒకటి నుంచి పదో తరగతుల విద్యార్థులకు ఓబిసి స్కాలర్‌షిప్‌ను ప్రోత్సాహకంగా, విద్యకు సంబంధించిన ట్యూషన్ ఫీ-యేతర ఖర్చులను కవర్ చేసే మార్గంగా కొనసాగించింది. 2017-18 మార్గదర్శకాలు ఓబిసిలు, అడ్వాన్స్ కులాల మధ్య అసమానతలు నొక్కిచెప్పాయి. ప్రత్యేకించి ఈ లక్ష్య సమూహాలకు అంటే వెనుకబడిన తరగతులకు, జనాభాలో వెనుకబడిన యేతర వర్గాలతో పోల్చితే వారికి స్థాయిని అందించడానికి వివిధ కొత్త పథకాలు ప్రవేశపెట్టడానికి తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని భావించబడింది. ఓబిసిలు, సాధారణ సమాజం మధ్య అసమానత నేటికీ కొనసాగుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం, ఈ ప్రభుత్వం ఓబిసి పిల్లలకు ఒకటి నుండి పదో తరగతివరకు స్కాలర్‌షిప్‌లు అవసరమని భావించింది. ఇప్పుడు ఆ దిశగానే వెనక్కి వెళుతోంది. ఇది ముమ్మాటికీ యు-టర్న్ ఇన్ పాలసీ. తాజా సవరణ వల్ల చాలా మంది ఓబిసి విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటును ఇప్పుడు 27 శాతం నుంచి 2035లో 50శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఓబిసి (పాఠశాల పిల్లలు) కోసం స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకున్నప్పుడు (కుదించడం) అది ఎలా జరుగుతుంది. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ సంవత్సరానికి రూ.లక్షలోపు తల్లిదండ్రుల ఆదాయం ఉన్న వారికి అందించబడింది. ప్రతి సంవత్సరం 30లక్షల కొత్త స్కాలర్ షిప్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం. వాటిలో 30 శాతం బాలికలకు. ఒకటి నుండి పదోతరగతి వరకు డే స్కాలర్‌లు నెలకు రూ.100, ఆరు నుండి పదో తరగతి వరకు హాస్టల్ బోర్డర్‌లకు నెలకు రూ.350 ట్యూషన్ ఫీజుతోపాటు నెలకు రూ.600 నిర్వహణ భత్యం లభించింది. స్కోప్ ఇప్పుడు తొమ్మిది, పదో తరగతుల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయబడినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే కొత్త మొత్తాలు, ఆదాయ కట్‌ఆఫ్ ఏమిటో నిర్ధారించడం సాధ్యంకాదు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఏడేళ్లుగా అమలులో ఉన్న ఈ పథకాన్ని ఇప్పుడు కుదించాల్సిన అవసరమేముంది. ఉచిత నిర్బంధ విద్య అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ అది కూడా సజావుగా సాగడం లేదు. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే ఒకటి నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులకు ప్రీ మెట్రిక్‌స్కాలర్ షిప్ అందకుండా చేస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైనవర్గాల వారికి సమప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని అర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఓబిసి వర్గాలకు ఎక్కడనుండి వచ్చింది. రిజర్వేషన్స్‌కు ప్రాతిపదిక కులం మాత్రమే. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం. అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పును వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశ వ్యాప్త చర్చజరగాలి. రిజర్వేషన్లు 50శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పుప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణనద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. 1931జనాభా లెక్కల ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతంగా మండల్ కమిషన్ పేర్కొంది. ఇప్పుడు ఆ శాతం మరింత పెరిగింది. ఎందుకంటే 1931 తర్వాత దేశవ్యాప్తంగా చాలా కులాలను ఓబిసి జాబితాలో చేర్చారు. ఇప్పుడు లెక్కలు తీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు మనం అవకాశం ఇవ్వొద్దు. మన భవిష్యత్తుతరాలు మనల్ని నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాలు సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. ●

## 'గోల్డెన్ బాల్' అర్జెంటీనా

ప్రపంచం మొత్తం ఈ ఒక్క మ్యాచ్ కోసమే ఉత్కంఠతో ఎదురుచూసింది. దీనికి తోడు మ్యాచ్ కూడా ఆద్యంతం రెండుదేశాల ప్రజలను నరాలు తెగే ఉత్కంఠకు గురిచేసింది. అదే ఫ్రాన్స్, అర్జెంటీనాలమధ్య జరిగిన ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌కప్ ఫైనల్‌మ్యాచ్. ఖతార్‌లోని అత్యాధునిక దోహా స్టేడియంలో జరిగిన ఈమ్యాచ్‌లో అర్జెంటీనా చివరి నిమిషంలో పెనాల్టీ షూటౌట్‌తో విజేతగా నిలిచింది. మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. అర్జెంటీనా మూడోసారి ప్రపంచకప్‌ను గెలుచుకని విశ్వవిజేతగా నిలిచింది. చివరి నిమిషం వరకూ నువ్వా నేనా అనేట్లు సాగిన ఈ మ్యాచ్‌లో అనుక్షణం ఉత్కంఠ భరితంగానే సాగింది. ప్రతిఘడియా అపురూంగానే సాగింది. ఓవైపు అర్జెంటీనా పరంగా లియోనల్ మెస్సీ, మరోవైపు ఫ్రాన్స్ నుంచి కిలియన్ ఎంబాపే ఇరువురూ ఎవరికి వారే తగ్గకుండా హోరాహోరీ పోరును కొనసాగించారు. రెండుసార్లు చెరి సమంగా నిలిచిన ఈ ఫైనల్ మ్యాచ్ చివరికి అర్జెంటీనా యోధుడు మెస్సీ పరం అయింది. గోల్డెన్ బాల్ అందుకున్నాడు. ఈ ఏడాది నవంబరు 20 నుంచి ఈనెల 18వరకూ సాగిన ఈ మ్యాచ్‌ల్లో క్వార్టర్, సెమీస్ దాటుకుని ఫైనల్స్ దాకా వచ్చిన జట్లు రెండేరెండు అని చెప్పుకోవాలి. మొత్తం 32 దేశాలు తమ జట్లను పంపించాయి. ఇవన్నీ కూడా ఫిఫాలో పాల్గొనేందుకు అర్హత సాధించాయి. 24 దేశాలు గతంలో అంటే 2018లో జరిగిన టోర్నీలో పోటీపడ్డాయి. గల్ఫ్‌దేశంలో ఈసారి మొట్టమొదటిసారి ఫిఫా ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఆదివారం నాటి మ్యాచ్‌లో సూపర్ స్టార్ మెస్సీ తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. ఫ్రాన్స్‌ను ఓడించి అర్జంటీనాను ప్రపంచ విజేతగా నిలపడంతోపాటు తాను సైతం ఛాంపియన్‌గా నిలిచానని గర్వంగా ప్రకటించాడు. అర్జంటీనా పెనాల్టీ షూటౌట్‌లో 4:2గోల్స్‌తోపైచేయి సాధించింది. అర్జంటీనా చివరిసారిగా 1986లో డీగో మరడోనా నాయకత్వంలో ప్రపంచకప్ సాధించింది. మొత్తంగా మూడోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఒకదశలో అన్ని విభాగాల్లోను మెస్సీ జట్టు ఆధిపత్యంతో దూసుకుపోవడం, ఫ్రాన్స్ జట్టు తేలిపోయినట్లుగా అభిమానులు భావించారు. ఫ్రాన్స్ డిఫెన్స్‌ను అర్జెంటీనా జట్టు చివరివరకూ కట్టడిచేసేందుకు అరహారం కృషిచేసింది. ఈమ్యాచ్‌మొత్తం రెండుసార్లు సమయం పొడిగించారు. 2:2తో ఒకసారి కాగా మరో పర్యాయం పొడిగించిన సమయంతో 3:3తో సమం అయింది. ఇక చివరికి పెనాల్టీ షూటౌట్‌లే ఫైనల్ మ్యాచ్‌కు దిక్కయ్యాయి. ఫస్టాఫ్‌నుంచే 2:0తో అర్జెంటీనా ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో కూడా తన దూకుడును చూపించింది. పట్టుకోల్పోకుండా ప్రత్యర్థి ఫ్రాన్స్‌పై అటాకింగ్ షాట్లు విసిరింది. ఫ్రాన్స్‌గోల్ కీపర్‌కు ఒకదశలో అర్జెంటీనా షాట్లను అడ్డుకోవడమే తలకు మించిన భారంగా మారిందనడంలో సందేహంలేదు. సెకండాఫ్‌లోనే ఇక ఫ్రాన్స్ తన దాడిని షురూ చేయడంతో అర్జెంటీనా ఒకదశలో నెమ్మదించింది. నిమిషన్నర వ్యవధిలోనే ఆట స్వరూపం మొత్తం మారిపోయింది. స్టార్ ఆటగాడిగా తనపై ఉన్న భారీ అంచనాలను నిజంచేస్తూ రెండుగోల్స్‌ను సాధించి ఫ్రాన్స్‌ను పోటీలో నిలబెట్టాడు ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపె. అర్జెంటీనా బాక్స్‌లో కోలోమౌనిని ఒటామెండిపడేయడంతో ఫ్రాన్స్‌కు పెనాల్టీషాట్ లభించింది. 80వ నిమిషంలో ఎంబాపే సద్వినియోగంచేసుకున్నాడు. అర్జెంటీనా తేరుకునేలోపే మరోగోల్‌చేసి అర్జెంటీనాకు ఒకదశలో చెమటలు పట్టించాడు. అదనపు సమయంలోనూ మ్యాచ్‌ను రెండుదేశాల జట్లు ఉత్కంఠతో నింపేసాయి. 108వ నిమిషంలో గోల్‌తో మెస్సీ తన జట్టును మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అదే అదునుగా అదనపు సమయం ముగుస్తుందనగానే ఫ్రాన్స్ ఆటగాడు ఎంబాపె కోలుకుని పెనాల్టీ షూట్‌లో మెరిసాడు. దీనితో మళ్లీ స్కోరు 3:3తో సమంగా నిలిచింది. ఇక చివరికి షూటౌట్లు తప్పవని నిర్వాహకులు నిర్వహించారు. ఈ షూటౌట్‌లో అర్జెంటీనా గోల్‌కీపర్ మార్టినెజ్ హీరోగా నిలిచాడు. ఫ్రాన్స్ తన మొదటి పెనాల్టీని ఎంబాపె గోల్ చేయగా తర్వాత షూట్‌ను మెస్సీ గోల్‌చేసాడు. ఫ్రాన్స్ తరపున కోమన్ రెండో పెనాల్టీ షూట్‌చేస్తే చైమని మూడో పెనాల్టీ వరుసగా విఫలం అయ్యాయి. మళ్లీ జట్టు ఆధిక్యంలోకి రావడంతో అర్జెంటీనాఅభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. నాలుగో పెనాల్టీని సద్వినియోగంచేసి కోలోమౌని ఫ్రాన్స్ ఆశలను సజీవంగా ఉంచాడు. తర్వాత మాంటియల్ ఫ్రాన్స్ గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి పెనాల్టీషూట్‌లో గోల్‌చేయడంతో ప్రపంచకప్ అర్జెంటీనా పరం అయింది. బ్రెజిల్ ఆటగాడు పీలే, అర్జెంటీనా ఆటగాడు డీగోమరడోనా ఫుట్‌బాల్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లుగా పేరున్న ఫుట్‌బాలర్లు. నైపుణ్యాలు, మెళుకువలు చూపించడంలో వీరికి వీరే సాటి. వీరి తర్వాత స్థాయిలోనే ఇపుడు పోర్చుగల్‌నుంచి క్రిస్టియానో రొనాల్డో, అర్జెంటీనా నుంచి లియోనల్ మెస్సీలు నిలిచారు. ఇపుడు ప్రపంచకప్‌లో రొనాల్డోతో పోలిస్తే మెస్సీ ఎన్నోమెట్లు అధిగమించాడు. ఇదే తన చివరి మ్యాచ్‌గానే చెపుతూ వచ్చినా తన కెరీర్ మరింతగా కొనసాగించాల్సి ఉందని, మరికొంతకాలం కొనసాగుతానని ఈ విజయోత్సాహంలో ప్రపంచానికి చాటి చెప్పాడు. అత్యధికంగా గోల్స్‌చేసిన వీరుడిగాను, అత్యధికంగా బాల్ అసిస్ట్ చేసిన వీరుడుగాను, ప్రపంచకప్‌లు సాధించిన ఫుట్‌బాలర్‌గాను అర్జెంటీనా పేరుప్రతిష్టలను మరింతగా ఇనుమడింపచేసిన మెస్సీకి ఇపుడు ఆదేశం జేజేలు పలుకుతోంది. మొత్తంగా చూస్తే ఫిఫా ప్రపంచకప్ ఈసారి క్రికెట్‌మ్యాచ్‌లకంటే అత్యధిక వీక్షణ కలిగిన టోర్నీగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

> ఎడం, ఎడంగా నాటిన మొక్కలు కూడా పెరిగే కొద్దీ దగ్గరపడి కలుసుకుంటాయి. కానీ మనుషులు పెరిగిన కొద్దీ దూరమవుతారు.



కొడవటిగంటి కుటుంబరావు

> నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు



### బిజెపి వాదనలో హేతుబద్ధత లేదు!

విభజన హామీల అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. అయినా ఆ పార్టీ నేతలు ఇంకా వితండవాదన మానలేదు. ఉదాహరణకు ప్రత్యేకహోదా. ప్రత్యేకహోదా డిమాండ్ చేసి హామీ పొందింది ఆనాటి రాజ్యసభలో బిజెపినేతలే! తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీచట్టంలో పెట్టలేదు. కనుక అమలు చేయలేమన్నారు. హామీ పొందిన రోజు చట్టంలో పెట్టాలని ఎందుకు అడగలేదు? ఆనాడు బిల్లుకు బిజెపి ఆమోదం తప్పనిసరి! అయినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకి అవుతుందన్న ఆలోచనతో విభజన చట్టానికి సవరణ తీసుకువచ్చి తెలంగాణకు చెందిన తొమ్మిది మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు కలిపారు. అదే విధంగా ప్రత్యేక హోదాను కూడా విభజన చట్టంలో చేర్చే అవకాశంఉంది. ఆ తర్వాతమాట మార్చి అసలు ప్రత్యేక హోదా అనేది ఇకపై ఏ రాష్ట్రానికి ఉండదని నమ్మబలికి అప్పటి వరకు ఏ రాష్ట్రాలైతే ప్రత్యేక హోదాను కలిగి ఉన్నాయో వారికి ఇస్తున్నరాయితీలు కొనసాగిస్తున్నారు. కేంద్ర పాలకులు రాజకీయ సంకుచిత ఆలోచనలతోనే పాలన సాగిస్తున్నారు. దేశ విశాల ప్రయోజనాలుకాపాడాలన్న బుద్ధికుశలత వారిలో లోపించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాబోధన ఎలా?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో 50677 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంట్‌కు తెలియపరిచారు. ఇంత పెద్దసంఖ్యలో ఖాళీలు ఉంటే విద్యార్థులకు బోధించేదెవరు? ఉపాధ్యాయ పోస్టులు ఖాళీయే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కూడా మృగ్యం. ఈ పరిణామాలతో లక్షల సంఖ్యలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు రాని పరిస్థితి నెలకొంది. ఇక అమ్మఒడి, నాడు-నేడు అంటూ పాలకులు చేస్తున్న ఆర్భాటపు ప్రచారం వలన ఎటువంటి ప్రయోజనం లేదని చెప్పవచ్చు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### దివ్యాంగ పట్టభద్రులు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగులు డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, పి.హెచ్.డి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయాలలో పేర్లు నమోదు చేసుకున్న నిరుద్యోగ వికలాంగులకు వయోపరిమితి దాటిపోతుంది. వారిని గుర్తించి బ్యాక్ లాగ్ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పేదరిక నిర్మూలన ఉత్తి నినాదమేనా!

గత పాలకుల హయాంలో ధరలు కాస్తోకూస్తో అదుపులో ఉండేవి కొంతలో కొంత నయం. ఇప్పుడా పరిస్థితి కొంచెం కూడాలేదు. రోజురోజుకి నిత్యావసర ధరలు ఆకాశనంటుతున్నాయి. కిందికి దిగి రావడం లేదు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అనుకుంటూ నిట్టూరుస్తున్నాడు మధ్యతరగతి జీవి. పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వాధినేతలు మాత్రం తమకోసం బడా పారిశ్రామికవేత్తల కోసం కోటీశ్వరుల కోసం ఉపయోగపడే పనులు చేస్తున్నారు. వారు ఎక్కి తిరగడానికి విమానాశ్రయాల సంఖ్యను పెంచుతున్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ధరలు తగ్గితే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. పేదరికం తగ్గుతుంది. పేద జనాలకు కావలసింది విమానాశ్రయాలు కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఎమ్మెల్యేలదే తప్పా?

ఈ అవినీతి ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు. సమీక్షలకు వెళుతున్న సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి ఈ అసమ్మతి అన్ని నియోజకవర్గాల్లో ఉందని వాపోతున్నారు. నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చు పెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగురెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీతోనేవారు బరిలోకిదిగారు. మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చు పెట్టాలి? ఇళ్ల స్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండు, గుట్టలుఅన్నీకబళిస్తున్నారు. ఇందుకు పాలకులదేబాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మహిళా చట్టాల దుర్వినియోగం

నేటి సమాజంలో కొందరు మహిళలు, భార్యలు వారి భర్తలు, పురుషులపట్లఅమానుషంగా ప్రవర్తిస్తున్నారు. నచ్చినట్టు, లొంగినట్టు ఉండకపోవడాన్ని సహించలేక అర్థంపర్థం లేని నిరాధారమైన ఆరోపణలతో అభాసుపాలు చేస్తున్నారు. పోలీసు స్టేషన్, మహిళా పిఎస్, సఖీ కేంద్రాల్లో ఫిర్యాదు చేస్తూ వారి కోసంతెచ్చిన వరకట్నం, గృహహింస, 498ఎ, నిర్భయ లాంటి చట్టాలు దుర్వినియోగం చేస్తున్నారు. అంతేకాకుండా వారి వివాహేతర సంబంధాలకు భర్తల అడ్డు తొలగించుకోవడానికి వారిని హత్య చేయించడం, గుండాలతో కొట్టిస్తూ, బెదిరిస్తున్నారు. ఇలాంటివారిపట్ల పోలీసులు, న్యాయస్థానాలు లోతుగా దర్యాప్తు విచారణ చేపట్టి నిందితుల్ని తేల్చి కఠిన చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమాజం 'మాదక రహితం' కాగలదా?

**ఆళవందార్ వేణు మాధవ్**

రాబోయే పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా యువతి, యువకులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి కరోనా మహమ్మారి వలన ఒకరినొకరు కలుసుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం భారతీయ సంస్కృతి కాకున్నను యువత అధిక ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరం. నూతన సంవత్సర వేడుక సందర్భంగా నగరాల్లో విష సంస్కృతి పేట్రేగిపోతుంది. నూతన సంవత్సరం అనగానే పబ్, బార్లు రెస్టారెంట్లు, హోటళ్లు మొదలే బుక్ చేసుకోవడం, అందులో మద్యం, మత్తుపదార్థాల సేవనం ఎక్కువ మోతాదులో పెరుగుతుంది. వేడుకలు జరుపుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారికి నష్టం జరగకుండా చూసుకోవాలి. యువతి, యువకులు చేసే అర్థరాత్రి డిజే శబ్దాలు, పటాకుల మోతతో నిద్రించే పిల్లలు, వృద్ధులు, రోగులకు ఆటంకంగా ఉంటుంది. ఈ బార్లు, పబ్‌లలో డ్రగ్ తీసుకొని రోడ్లపై నానా హంగామా చేయడం మన సంస్కృతికాదు. దేశంలో మత్తు సామ్రాజ్యం విస్తరిస్తోంది. ముంబయి, ఢిల్లీ, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నందు వల్ల అక్రమ డ్రగ్స్ వ్యాపారం పెరిగింది. సముద్ర తీరాల్లో ఉన్న పోర్టుల అజమాయిషీ ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నందువలన దేశంలో అక్రమ డ్రగ్స్, మారణాయుధాల రవాణా పేట్రేగిపోతుంది. వీటిపై ప్రభుత్వ పెత్తనం తగ్గి కార్పొరేట్ శక్తులది పై చెయ్యిగా ఉంది. గుజరాత్‌లోనిముంద్రా పోర్ట్‌లో ఇరవై ఒక్కవేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడటం అంటే ఎంత మొత్తంలో అక్రమ మాదకద్రవ్యాలు దిగుమతి అవుతుందో తెలుస్తుంది.



ఒకప్పుడు నగరాల్లో డ్రగ్స్ వాడకం ఉండేది. నేడు గ్రామీణ ప్రాంతాల్లోకి కూడాఎగబాకింది. నగరాల్లో ఐటిరంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు అధిక సంపాదనతో ఉన్న యువతకు పని ఒత్తిడి కారణంగా కుటుంబాలకు దూరంగా ఉంటూ ఒంటరి జీవితాలకు అలవాటుపడి ఏదో నూన్యత భావంతో జీవిస్తున్న వారు ఎక్కువగా డ్రగ్స్ కుబానిసలవుతున్నారు. నూతన సంవత్సర వేడుక నిర్వాహకులు సినీ తారలతో కార్యక్రమాల నిర్వహణ, అశ్లీల భంగిమలతో కూడిన నృత్యాలు చేయించడంతో పాటు డ్రగ్స్, మత్తుపానీయాల వినియోగ అనుమతినివ్వడంతో యువత రెచ్చిపోతోంది. వినోదం కొరకు వచ్చిన యువతులపై అత్యాచారాలు జరిగిన ఘటనలు మనకళ్లముందు జరిగినవి. మత్తుపదార్థాల సేవనంతో అధికవేగంగా వాహనాలు నడపడంతో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. చైనా, వియత్నాం, ఇస్లామిక్ దేశాల్లో అమలు పరుస్తున్న మత్తుమందుల నేరాలకు మరణ శిక్ష విధిస్తున్న దేశ జాబితాలో భారతదేశం చేరాలి. యువతనే కాకుండా పెళ్లి కాబడి కుటుంబంతో గడు పుతున్నవారు కూడా మత్తుపదార్థాలకు అలవాటుపడి కుటుంబవ్యవస్థ చిన్నాభిన్నం చేస్తున్నారు. కావున నూతన సంవత్సరం వేడుకల్లో అపశ్రుతులు జరగక ఉండాలంటే అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిడికి తలొగ్గకుండా ఉండి పబ్, క్లబ్, రెస్టారెంట్లలో మత్తుపదార్థాల వాడకం నిషేధించాలి. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలంటే సంగీత్, కచేరి, సాంప్రదాయ నృత్యాలు, నిర్వహించుకుంటూ నూతనసంవత్సరంలో మాదకద్రవ్య రహిత భారత్‌గా మారేందుకు ప్రజలందరూ కలిసికట్టుగా మత్తు భూతాన్ని తరిమికొట్టాలి. అప్పుడే అందరికి శుభం జరుగుతుంది. ●

# మానవత్వానికే మచ్చగా మారుతున్న జెండర్ వివక్ష?

**నీలం సంపత్**

ఈ విశాల విశ్వంలో మానవాళి సృష్టికి మూలం స్త్రీ పురుషుల సంగమమే అయిన నేపథ్యంలో మనిషి పుట్టుకకే కాదు మనుగడలో సైతం స్త్రీపురుషులిద్దరూ సమాన సామాజిక హోదాతో జీవించవలసిన వారేనని చెప్పకతప్పదు. కాని ఆచరణలో మనదేశంలో వేదకాలంలో మాత్రమే స్త్రీ,పురుషులకు సమాన ప్రాతినిధ్యం లభించింది. ఆ తదనంతర పరిణామాల నేపథ్యంలో మనుధర్మం ప్రకారం స్త్రీ కార్యేషుదాసిగా, కరణేషు మంత్రిగా, భోజ్యేషు మాతగా, శయనేషు రంభగా పిల్లలను కనే యంత్రంగా మార్చబడింది. ఈ స్థితిని మార్చడానికి ప్రభుత్వాలు అనేక చట్టాలను జారీ చేసినా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మానవ జాతి సృష్టికి మూలమైన స్త్రీ,పురుషుల మధ్య పుట్టుకలో, పెంపకంలో,వివాహంలో, సమాన విద్య,వైద్య, ఉద్యోగాల సదుపాయాల కల్పనలో, సమానమైన సామాజిక, ఆర్థిక హోదాను ఇవ్వడంలో సమాన అవకాశాలు ఇవ్వకుండా స్త్రీపట్ల పూర్తి వివక్షను ప్రదర్శిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. నేడు సమాజంలో కులవివక్ష, మత వివక్ష, వర్ణ వివక్ష, ప్రాంతీయ వివక్షల వికృత రూపాలు స్పష్టంగా బయటకు కనపడుతూనే ఉన్నాయి. కాని లింగ వివక్ష మాత్రం సనాతన ఆచారాలూ, సాంప్రదాయాల రూపంలో సంస్కృతిలో అంతర్లీనంగా కొనసాగుతున్న వైనాన్ని జీర్ణించుకోక తప్పదు. నిజానికి ఇది ఎంతో అమానవీయమైనది. పితృస్వామ్య వ్యవస్థ పునాదులపై నిర్మాణమవుతున్న కుటుంబ వ్యవస్థతోపాటు ఓవైపు సనాతన ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, మరో వైపు వివిధ కులాల,మతాల, జాతుల,వర్గాల వారు అనివార్యంగా పాటిస్తున్న నిర్దిష్ట విలువల నేపథ్యంలో సాంప్రదాయపు తెరచాటున మహిళలు బందీలుగా మారడం. కుటుంబ నిర్వహణకు సంబంధించిన నిర్ణయీకరణలో స్త్రీలకు పాత్ర లేకపోవడం. ఫలితంగా స్త్రీల పుట్టుకే ప్రశ్నార్థకమవుతుంది. లింగ నిర్ధారణలో బాలిక అని తేలితే గర్భస్థ శిశుహత్య అనివార్యమవుతుంది. ఇలాంటి హేయమైన సంఘటనలను అరికట్టడానికి ఉద్దేశించి జారీ చేయబడి, గర్భస్థ శిశులింగ నిర్ధారణచట్టాలు చట్టుబండలవుతున్నాయి. యధేచ్ఛగా గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా 2011జనాభా లెక్కల ప్రకారం నేడు దేశంలో వెయ్యి మంది బాలురకు 914మంది నిష్పత్తి ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఇంట్లోనూ ఆడబిడ్డలంతా నేటికీ ద్వితీయశ్రేణి పౌరు రాలిగా జీవించాల్సిన దుస్థితికి నెట్టివేయబడుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. పోషక విలువలతోకూడిన ఆహారం లేక, కట్టుకోవడానికి సరైన బట్టలు లేక నాణ్యమైన విద్య, వైద్యసదుపాయాలు లేక ఆడపిల్లలు నానా అగచాట్ల పాలవుతుంటే గుండె చెరువు అవుతోంది. ఫలితంగా యేటా ఒక కోటి 20లక్షల మంది బాలికలు జన్మిస్తే దాదాపు 30లక్షల మంది 15ఏళ్లలోపే మరణిస్తున్నారు. ప్రతి కుటుంబంలో మగపిల్లలు పౌష్టికాహారాన్ని భుజించడంతో పాటు సకల సదుపాయాలతో ఆయా కుటుంబాల వారసులుగా నాణ్యమైన విద్య,వైద్య సదుపాయాలతో మంచి భవిష్యత్ కోసం ముందుకు సాగుతుంటే ఇక ఆడపిల్లలు కుటుంబ పోషణ కోసం తల్లిదండ్రులతోపాటు పనికివెళ్లడం, పసితనంలో తమకంటే చిన్న పిల్లలనూ, ముసలివాళ్లను చూడడం, ఇక కొంచెం పెద్దవారైతే బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా బయటికి వెళ్లనివ్వకపోవడం, ఆడపిల్లలకు చదువులు వృధా అనే భావన పరివ్యాప్తి. ఒకవేళ బడికి వెళ్లినా అవి ఇంటికి చాలా దూరంగా ఉండడం, అందులో శౌచాలయాలు లేకపోవడం. అన్నింటికీ ఏకైక పరిష్కారంగా బాల్యవివాహాలు చేస్తున్న వైనం బాధాకరం. ఉమెన్ ట్రాఫికింగ్‌లో భాగంగా మహిళలు వ్యాపార సరుకులుగా మారి వ్యభిచార కూపంలోకి నెట్టివేయబడుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఉద్యోగం చేయనివ్వరు. ఒకవేళ ఉద్యోగంలో చేరితో పని స్థలాల్లో వేధింపులు తప్పడంలేదు. ఆర్థిక స్వేచ్ఛ నేతి బీరకాయలో నెయ్యి లాంటిదే. ఆధునిక సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఈ సామాజిక రుగ్మతపై పోరాడే క్రమంలో ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థ చట్రాలకు లోబడి 1961లో జారీచేసిన వరకట్న నిషేధ చట్టం నుండి మొదలుకొని గర్భస్రావ నిరోధకచట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నియంత్రణ, నివారణ చట్టాలతోపాటు మహిళలపై లైంగిక వేధింపులు,దాడులను నివారించే చట్టాలు, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక దాడుల నిరోధక చట్టం, స్త్రీల అశ్లీల చిత్రీకరణ నిరోధక చట్టం, వ్యభిచార నిరోధక చట్టం, దేవదాసి జోగిని నిరోధక చట్టం,నిర్భయ చట్టం లాంటి చట్టాలను జారీచేసి అమలు పరిచేక్రమంలో ఇటీవలె తెలంగాణ ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీసు స్టేషన్లు, షీటీమ్‌లు మహిళల రక్షణకోసం వివిధ ప్రభుత్వ సమన్వయంతో సఖి పేరుతో వన్‌టైమ్ స్టాఫ్ సెంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ మహిళల రక్షణ ఎడారిలో ఎండమావిగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో అపెక్స్ సంస్థలుగా జాతీయ మహిళా కమిషన్, రాష్ట్రమహిళా కమిషన్‌ల ఏర్పాట్లతో పాటు దేశం తన స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకుంటున్నవేళ ఆడపిల్లలను బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే ప్రభుత్వాల నివాదం నేటి మహిళల వర్తమాన స్థితికి అద్దం పట్టేదేనని చెప్పకతప్పదు. మరోవైపు ప్రేమపేరుతో తమ ప్రేమను నిరాకరిస్తున్నారనే సాకుతో మగవాళ్లు మృగాలుగా మారి ఆడపిల్లలపై చేస్తున్న యాసిడ్ దాడు లేకాదు వారిని జంతువుల్లాగా కత్తికో కండగా ముక్కలు ముక్కలుగా నరికిచంపుతున్న వైనంతో మానవత్వం మూగబోతుంది. చట్టాలూ, వాటిని అమలుపరిచే ప్రభుత్వ యంత్రాంగం సదరు హేయమైన సంఘటనలు జరిగిన తర్వాత పోస్టుమార్టమ్ రిపోర్టు తయారు చేస్తున్నాయే తప్ప సదరు దురదృష్టకర సంఘటనల మూలాల్లోకి వెళ్లి వాటి నివారణకు అవసరమైన చర్యలను తీసుకోవడం లేదే మోననే బుద్ధిజీవుల అభిప్రాయాలు ఎంతో ప్రాధాన్యతను సంతరిం చుకుంటున్నాయి. కుటుంబమే కేంద్రంగా తల్లిదండ్రులు తమ మగ పిల్లలతో బాల్యంనుండే స్త్రీలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చా లి. స్త్రీ, పురుష సమానత్వాన్ని గుర్తించి పెంచిపోషించాలి. గర్భస్థ శిశులింగ నిర్ధారణ పరీక్షలపై నిరంతరం నిఘాపెట్టాలి. బాల్య వివాహాలను అరికట్టాలి. సమాన విద్య, వైద్య, సదుపాయాల కల్పన, జెండర్ సెన్సిటైజేషన్‌ను విద్యాప్రణాళికలో చేర్చడంతో పాటు ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో జెండర్ స్పృహను రగిలించాలి. పట్టణీకరణ సైతం స్త్రీలపై లైంగిక దాడులను ప్రేరేపిస్తున్న క్రమంలో సోషల్ మొబిలైజేషన్, జెండర్ కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు మహిళల స్థితిగతులపై సామాజిక తనిఖీ చేయాలి. మహిళల హక్కులు మానవ హక్కులుగా గుర్తించి వారికి సమాన అవకాశాల కోసం ప్రభుత్వాలు పథకాలను రూపొందించి త్రికరణశుద్ధిగా అమలు చేయాలి. మహిళల భద్రత, రక్షణకోసం ప్రభుత్వాలు జారీ చేసిన చట్టాలన్నింటినీ కాగితాలకే పరిమితం చేయకుండా వాటిని త్రికరణశుద్ధిగా అమలుపరచాలి. మహిళల అభివృద్ధి జరగకుండా సమాజ అభివృద్ధి జరగదనే సత్యాన్ని తెలుసుకోవాలి. ●



## నా శాశ్వత నివాసం భారత్

### చైనాకు ఇక వెళ్లను :బౌద్ధగురువు దలైలామా

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** భారత్ తన శాశ్వత నివాసమని, ఇది సరైన ప్రదేశమని ప్రముఖ బౌద్ధ మత గురువు దలైలామా ప్రకటించారు. తాను చైనాకు వెళ్లబోనని, భారత్‌లోనే ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల భారత్, చైనాల మధ్య జరిగిన తవాంగ్ ఘర్షణ గురించి అడిగిన ప్రశ్నకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. ఇప్పుడు విషయాలు సాధారణంగా చెప్పాలంటే ఐరోపా, ఆఫ్రికాతో ఆసియాలో కూడా పరిస్థితులు మెరుగుపడుతున్నాయి అనుకుంటున్నాను. ప్రస్తుతం చైనా కూడా మరింత సరళంగా ఉందని దలైలామా అన్నారు. ఇదే సమయంలో చైనాకు వెళ్లే ప్రసక్తేలేదని బౌద్ధగురువు తేల్చి చెప్పారు. నేను భారత్‌నే ఇష్టపడతాను. ఇది ఉత్తమ ప్రదేశం. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ ఎంపిక ఈ స్థలం నా శాశ్వత నివాసం. ఇది సరైన ప్రాంతం ధృవమైనది అని ఆయన అన్నారు. అలాగే తన ఆరోగ్యం కూడా బాగుంది కానీ, చేతి నొప్పి కొద్దిగా ఉందని తెలిపారు. బౌద్ధుల 14వ గురువైన దలైలామా 1959 నుంచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. గత ఆరు దశాబ్దాలకు పైగా హిమాచల్‌లోని ధర్మశాలలో ఉంటున్నారు. భారత్, చైనా సైనికుల మధ్య డిసెంబరు 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్‌సెక్టార్‌లో ఘర్షణ చోటు చేసుకున్నట్టు విషయం తెలిసిందే. ఈక్రమంలో దలైలామా ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. 2020జూన్‌లో గల్వాన్‌లోయ ఘటన తర్వాత మళ్లీ భారత్, చైనా బలగాలు తవాంగ్‌లోనే బాహాబాహీకి తలపడ్డాయి. అయితే ఈ ఘర్షణలో భారత జవాన్లలో ఆరుగురికి స్వల్పగాయాలయ్యాయని,ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంట్ వేదికగా ప్రకటించారు. చైనా బలగాలను ధైర్యంగా ఎదుర్కొని, తరిమికొట్టారని చెప్పారు.

## జార్ఖండ్‌లో గిరిజన మహిళ హత్య..

### బంగ్లాదేశ్ చొరబాటుదారులకు లింక్

### లోక్‌సభలో బిజెపి ఎంపి నిశికాంత్ దూబే



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** జార్ఖండ్‌లో దారుణ హత్యకు గురైన గిరిజన మహిళ ఉదంతంలో అక్రమంగా వలసవచ్చిన బంగ్లాదేశీయులకు సంబంధం ఉందని, లోక్‌సభలో సోమవారం బిజెపి ఎంపి నిశికాంత్ దూబే లేవనెత్తారు. ఈ నెల 18న ఓ వ్యక్తిని అతడి కుటుంబసభ్యులతోసహా అరెస్టు చేసినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తి భార్య హత్యకుగురై ముక్కలుగా నరికిన స్థితిలో కనిపించింది. ఆమె శరీరభాగాలను ఝార్ఖండ్ లోని సాహిబ్‌గంజ్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో పారవేశారని పోలీసులు తెలిపారు. ఈ అంశాన్ని గడ్డ లోక్‌సభ నియోజకవర్గం ఎంపి అయిన దూబే సోమవారం లోక్‌సభలో లేవనెత్తారు. తన నియోజకవర్గాన్ని బంగ్లాదేశ్ చొరబాటుదారులు హస్తగతం చేసుకున్నారని, ఈ అంశాన్ని సభలో తాను పదేపదే లేవనెత్తుతూనే ఉన్నానని, ఇలా జార్ఖండ్ ప్రభుత్వం మద్దతులోనే జరుగుతున్నదని ఆయన అన్నారు. అలాగే నిన్నగాక మొన్న ఈ నెల 17న ఆదిమ గిరిజన తెగకు చెందిన ఓ బాలికను బలవంతంగా పెళ్లి చేసుకుని ఆ తర్వాత ఆ బాలికను చంపి ఆమె శరీరాన్ని 50 ముక్కలుగా కోసేసిన దారుణ ఘటన జరిగినా ఇంతవరకు బాధ్యులపై ఎటువంటి చర్యా తీసు కోలేదని నిశికాంత్ దూబే అన్నారు. ఇదే హత్య ఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి పట్టణ ప్రాంతాల్లో జరిగి ఉంటే ఈపాటికీ మీడియా దీనిపై గగ్గోలు పెట్టేదని ఆయన అన్నారు. ఆదిమ పహారియా గిరిజనతెగకు చెందిన హతురాలు (22యేళ్లు) నింది తుడికి రెండో భార్య. ఈ హత్య కేసులో నిం దితుడిని దిల్దార్ అన్సారీగా గుర్తించినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలి పారు. అయితే నిందితుడి అత్తింటి తరఫు నుంచి తలెత్తిన వైరం కారణంగా అన్సారీ, అతడి కుటుంబసభ్యులు ఈ దారుణ కృత్యానికి పాల్పడ్డారని ఆయన అన్నారు.

## 'పఠాన్' పై మధ్యప్రదేశ్ స్పీకర్ ఆగ్రహం

### కుమార్తెతో కలిసి చూడాలని షారూక్‌కు సవాల్..



**భోపాల్ :** త్వరలో విడుదల కాబోతున్న షారూక్‌ఖాన్ సినిమా పఠాన్‌పై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆ సినిమాలోని 'బేషరమ్ రంగ్' పాట దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ పాటలో దీపికా పదుకునే ధరించిన కాస్ట్యూమ్స్ అసభ్యకరంగా ఉన్నాయంటూ నిరసనలు మొదల య్యాయి. అంతేగాక ఆమె ఆ పాటలో కాషాయ రంగు బికినీ ధరించడం మత విశ్వాసాలను గాయపరిచేలా ఉందని హిందూ సంస్థలు నిరసన తెలుపుతున్నాయి.సినిమాను బహిష్కరించాలని సోషల్ మీడియాలో ఉద్యమమే జరుగుతోంది. ఈనేపథ్యంలో మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గిరీశ్ గౌతమ్, షారూక్‌ని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమాను కుమార్తెతోపాటు చూడాలని షారూక్‌కు స్పీకర్ సవాల్ చేశారు. పఠాన్ సినిమాను కుమార్తెతో కలిసి చూసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని స్పీకర్ డిమాండ్ చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో ఇలాంటి సినిమాను మహమ్మద్ ప్రవక్తపైతీసి విడుదల చేస్తే ప్రపంచవ్యాప్తంగా రక్తపాతం జరుగుతుందని గిరీశ్ గౌతమ్ అన్నారు. ఈ సినిమాలోని పాటలో దీపిక వేసుకున్న బికినీ(స్విమ్‌సూట్)పట్ల మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కూడా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కలుషిత మనస్తత్వానికి ఈ పాట ఓ నిదర్శనమని ఆయన మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ నేత డాక్టర్ గోవింద్ సింగ్, కేంద్ర మాజీమంత్రి సురేశ్ పచౌరీ కూడా ఈ సినిమాను వ్యతిరేకించారు. మన విలువలకు ఆ సినిమా వ్యతిరేకమని వారు పేర్కొన్నారు.


## చంటిబిడ్డతో అసెంబ్లీకి మహారాష్ట్ర ఎమ్మెల్యే

**ముంబై, డిసెంబరు 19:** మహారాష్ట్ర అసెంబ్లీలో సోమవారం ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సోమవారం ప్రారంభమైన మహారాష్ట్ర అసెంబ్లీసమావేశాల్లో పాల్గొనడానికి ఓ మహిళా ఎమ్మెల్యే తన చంటిబిడ్డను ఎత్తుకొని అసెంబ్లీకి వచ్చారు. కరోనా అనంతరం దాదాపు రెండున్నరేళ్ల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఎన్సీపికి చెందిన సరోజ్ అహిరే అనే మహిళా ఎమ్మెల్యే తన రెండున్నర నెలల చంటి బిడ్డను ఎత్తుకొని సమావేశాలకు హాజరయ్యారు. ఆ సమయంలో ఆ పసిబిడ్డ నిద్రపోతోంది. ఈ సందర్భంగా కొంత మంది ఎమ్మెల్యేలు ఆమెతో సెల్ఫీ కూడా దిగారు. కాగా తన నియోజక వర్గం ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం తన బాధ్యత అని, అందుకే పసి పాపతో అసెంబ్లీకి వచ్చా నని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి ఓ తల్లిగా, ప్రజల కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యేగా సరోజ్ అహిరే పోషించి న ద్విపాత్రను చూసిన ప్రతి ఒక్కరూ ఆమెను అభినందిస్తున్నారు.



# ఐదేళ్లలో పదిలక్షల కోట్ల రుణాల రద్దు

### ఇప్పటివరకూ 4.80లక్షల కోట్ల రుణాల రికవరీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** దేశంలో గడచిన ఐదేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులు సుమారు పదిలక్షలకోట్ల రూపాయలు రద్దుచేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో వెల్లడించారు. ఆర్‌బిఐ గణాంకాలప్రకారంచూస్తే ప్రభుత్వరంగ బ్యాంకులు ఇప్పటివరకూ 4,80,111 కోట్ల రూపాయలు రికవరీచేసాయని, ఈ మొత్తంలో 1,03,045 కోట్లు రద్దుచేసిన రుణాలనుంచి కూడా రాబట్టినట్లు మంత్రి వివరించారు. ఇప్పటికీ రుణగ్రస్తులనుంచి బకాయిల వసూళ్ల విధానం కొనసాగుతూనే ఉందని ఆమె తెలిపారు. నిరర్థక ఆస్తులనుంచి మరింతగా రికవరీపెరిగిందని, వీటిలో రద్దుచేసిన రుణాలుకూడా ఉన్నాయన్నారు. రద్దుచేసినప్పటికీ కూడా బకాయిదారులు తిరిగి చెల్లించాల్సి న బాధ్యత ఉన్నవారేనని రికవరీ బకాయిలు కూడా ఇదేపద్ధతిలో కొనసాగిస్తారన్నారు. రద్దుచేసిన ఖాతాలపై రికవరీ కార్యాచరణను కూడా బ్యాంకులు పెంచాయన్నారు. సివిల్ కోర్టుల్లో కేసులు దాఖలుచేయడం, లేదా డెట్‌రికవరీ ట్రిబ్యునల్స్‌లో కేసులునమోదుచేయడం, సెక్యూరిటైజేషన్, రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కిందకూడా కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకుల బోర్డులు ఆమోదించిన విధానంలో ఎన్‌పిఎలకు వర్తింప చేస్తాయన్నారు. నాలుగేళ్లకాలం పూర్తయితే పూర్తిగా కేటాయింపులుంటాయి. వీటిని బ్యాంకుల ఆస్తి అప్పుల పట్టీలనుంచి కూడా తొలగిస్తారని, రుణాల రద్దుపద్దుకింద చూపించడం జరుగుతుందన్నారు. బ్యాంకులు ఆస్తి అప్పుల పట్టీలు ప్రక్షాళనచేసేందుకు రుణాలరద్దును కూడా జాగ్రత్తగాపరిశీలిస్తాయన్నారు. ఇదొక నిరంతర ప్రక్రియగా ఆమె చెప్పారు. మూలధనం పెంపు, పన్ను సదుపాయాలు ప్రయోజనాలు పొందడం వంటివి ఆర్‌బిఐ మార్గదర్శకాలు బ్యాంకు బోర్డులు ఆమోదించిన తీరును బట్టి ఉంటుందని మంత్రి వివరించారు. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి బకాయిదారుల పేర్లు వెల్లడించడానికి వెసులుబాటులేదని, ఒకసారి వారి ఆస్తులు వేలానికి వచ్చిన తర్వాత ఇక మరోప్రక్రియ అనేది ఉండదని సహాయ మంత్రి భగవత్‌కిషన్ రావ్ కరద్ పేర్కొన్నారు.

# సావర్కర్‌పై కర్ణాటకలో మరో వివాదం



**బెంగళూరు, డిసెంబరు 19:** హిందూ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్ విషయంలో కర్ణాటకలో మరోసారి వివాదం రాజుకుంది. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ భవనం లోపల సావర్కర్ చిత్రపటాన్ని ఉంచాలని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బెలగావిలో అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రారంభ రోజున విపక్షాల ఆగ్రహం, నిరసనలకు దారితీసింది. కాం గ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య ఈ నిరసనలకు నాయకత్వం వహించారు. కర్ణాటక నేత, ప్రతిపక్ష నాయకుడు సిద్ధరామయ్య ఈ నిరసనకు నాయకత్వం వహించారు. కర్ణాటక అసెంబ్లీలో వివా దాస్పద వ్యక్తి చిత్రాన్ని ప్రదర్శించాల్సి న అవసరం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ భవనం మెట్లపై కాంగ్రెస్ నేతలు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సహా పలువురు నాయకుల చిత్రాలను పట్టుకుని నిరసన తెలిపారు. మేము అసెంబ్లీని అడ్డుకుని నిరసన తెలపాలని అధికార పక్షం వారు కోరుకుంటున్నారు. మేం సెషన్‌లో అవినీతి సమస్యలను లేవనెత్తుతామని వారికి తెలుసు. అందుకే ప్రతిపక్షాన్ని సంప్రదించకుండా సావర్కర్ చిత్రపటాన్ని ఉంచి ఇబ్బందిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు అని కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు డికె శివకుమార్ ఆరోపించారు. అసెంబ్లీ హాలులో సావర్కర్ ఫోటో మాత్రమే కాకుండా అందరు జాతీయ నాయకులు, సంఘ సంస్కర్తల ఫోటోలు పెట్టాలని సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. 2023 రాష్ట్ర ఎన్నికలకు నెలల ముందు కర్ణాటకలో వీర్ సావర్కర్‌పై వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. వీర్ సావర్కర్ గురించి అవగాహన పెంచడానికి అధికార బిజెపి రాష్ట్ర వ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించిందని, అసెంబ్లీ భవనంలో ఆయన చిత్రపటాన్ని ఉంచడం అందులో భాగమని బిజెపి నాయకులు తెలిపారు. ప్రస్తుతం కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదంలో కేంద్ర బిందువుగా మారిన బెలగావితో కూడా వీర్ సావర్కర్‌కు సంబంధం ఉంది. 1950లో సావర్కర్‌ను బెలగావిలోని హిందల్గా సెంట్రల్ జైలులో నాలుగు నెలల పాటు నిర్బంధంలో ఉంచారు. నాడు ముంబైలో అరెస్టు ఉత్తర్వు జారీ అవగా, సావర్కర్ బెలగావికి రాగానే అరెస్టయ్యారు. పాకిస్థాన్ మాజీ ప్రధాని లియాఖత్ అలీ ఖాన్ ఢిల్లీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపే ప్రయత్నంలో ఆయనను నిర్బంధంలో ఉంచారు. కుటుంబసభ్యులు పిటిషన్ దాఖలుచేయడంతో ఆయనవిడుదలయ్యారు. కాగా వచ్చేయేడాది రాష్ట్ర ఎన్నికలకు ముందు బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వానికి ఇవే చివి శీతాకాల సమావేశాలు. 10రోజుల సెషన్‌లో కర్ణాటక-మహారాష్ట్రసరిహద్దు వివాదం ప్రధానచర్చగా మారనుంది.

# కర్ణాటక సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత

### 144 సెక్షన్, బోర్డర్ దాటితే అరెస్టులే



**బెంగళూరు, డిసెంబరు 19:** కర్ణాటక-మహారాష్ట్ర మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న వివాదం మరింత ముదిరింది. దాడుల వరకు వెళ్లింది. ఘర్షణలకు దారి తీసింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జోక్యం చేసుకున్నా దీనికి తెరపడట్లేదు. ఇటీవలే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. ఈ ముఖ్యమంత్రులు ఎవరి పట్టుదలను వారు ప్రదర్శిస్తోన్నారు. దశాబ్దాల కాలంగా కొనసాగుతూ వస్తోన్న సరిహద్దు వివాదం ఇది. 1957లో రాష్ట్రాల పునర్విభజన సమయంలో తలెత్తింది. ఇప్పటికీ కొనసాగుతూ వస్తోంది. సరిహద్దులకు ఆనుకుని ఉండే బెళగావి కోసం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయి. ఆ భూభాగం తమదంటే తమదంటూ పోటీ పడుతున్నాయి. అప్పట్లో మరాఠీ మాట్లాడేప్రజలు పెద్ద ఎత్తున నివసించే ప్రాంతాలను కర్ణాటకలో విలీనం చేయడం దీనికి కేంద్ర బిందువు. కర్ణాటకలో ఉన్న బెళగావి, నిప్పాణి, కార్వార వంటి ప్రాంతాలతో పాటు 814 గ్రామాలు తమకు చెందుతాయని మహారాష్ట్ర వాదిస్తోంది. అప్పటి మహాజన్ కమిషన్ ఆధారంగా ఈ విభజన చోటు చేసుకుంది. దీన్ని వ్యతిరేకిస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటీషన్లను దాఖలు చేశారు. దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ సాగుతోంది. ర్యాలీగా తరలివచ్చిన వారందరినీ పోలీసులు అడ్డుకున్నారు. సరిహద్దుల్లో కొగ్నోళి టోల్ ప్లాజా సమీపంలో వారందరినీ నిలిపివేశారు. సరిహద్దులను దాటుకుని కర్ణాటకలోకి ప్రవేశించడానికి అనుమతి ఇవ్వలేదు. వారంతా సరిహద్దులను దాటుకుని రావడానికి ప్రయత్నించం, వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనితో బెళగావి జిల్లా పోలీసు యంత్రాంగం సరిహద్దులకు అదనపు బలగాలను తరలించింది. ముందు జాగ్రత్త చర్యగా 144 విధించారు.

# ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మళ్లీ రైతుల నిరసన!



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో కిసాన్ గర్జన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 560 జిల్లాలకు చెందిన 60 వేల గ్రామ కమిటీల నుంచి భారీ సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు రాంలీలా మైదానం చేసుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి సాయిరెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆత్మహత్యలు, రైతు సమస్యలపై వారం రోజులపాటు పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ పనిముట్లపై జిఎస్‌టి ఎత్తివేయడంతో పాటు పంటలపై కనీస మద్దతు ధర చట్టబద్ధత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న మద్దతు ధర రూ.6వేల నుంచి రూ.12వేలకు పెంచడం, రైతు ఉత్పత్తులపై లాభసాటి ధర ఇవ్వాలన్న డిమాండ్లతో రైతులు ఆందోళనలకు దిగారు. జన్ జాగరణ్ కార్యక్రమంలో రైతుల కోసం రాంలీలా మైదాన్‌కుచేరుకోవడంలో భాగంగా నాలుగు నెలల క్రితం ర్యాలీ ప్రారంభమైంది. ఈ నాలుగు నెలల్లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో భారీ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 20వేల కిలోమీటర్ల పాదయాత్ర, 13వేల కిలోమీటర్ల సైకిల్ ర్యాలీలు 18 వేల వీధి సమావేశాలను రైతు సంఘాల నాయకులు నిర్వహించారు.

# 65.79 కోట్లకు చేరుకున్న ప్రపంచ వైరస్ కేసులు

### 66.72 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, డిసెంబరు 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతి మరింతగా కలవరపెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 65.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.72 లక్షలమంది చనిపోయారు. మరో 38,134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.96 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుకు చేరువగా వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.15 కోట్ల మందికి వైరస్‌సోకి 19.73 లక్షలమంది చనిపోయారు. మరో 7767 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.05 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.73 లక్షలమంది చనిపోయారు. ఆసియా దేశాల్లో 20.36 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.06 లక్షలమంది చనిపోయారు. మరో 9842 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 97.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.61 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.39లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 2,58,289 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,44,048 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.34కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. వారిలో 22,948 మంది చనిపోయారు. రిక వరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,51,516 మంది వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

## వారంలోగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

### పార్టీలకు నేపాల్ అధ్యక్షురాలి ఆదేశం



**కాఠ్మండ్ :** ఏడు రోజుల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి రాజకీయ పార్టీలను ఆదేశించారు. డిసెంబర్ 25లోగా బలని రూపణ చేసుకోవాలని అధ్యక్షురాలి కార్యాలయం జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నేపాల్ ప్రజాప్రతినిధుల సభకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో ప్రధాని పదవి చేపట్టేది ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బాతో సిపిఎన్(ఎమ్‌సి) ఛైర్మన్ పుష్పకమల్ దహల్ (ప్రచండ) భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ముందు చేసుకున్న చెరి సగం కాలం పాలన్న అనే ఒప్పందాన్ని అనుసరించి మొదటి రెండున్నరేళ్లు తనకు అవకాశం ఇవ్వాలని ప్రచండ ప్రతిపాదిం చినట్లు తెలుస్తోంది. కాగా,అత్యధిక సీట్లు గెలుచుకున్నది తామే అయినం దున పూర్తికాలం తామే ప్రభుత్వాన్ని నడపాలని దేవ్‌బా పార్టీ నేపాల్ కాంగ్రెస్ నేతలు భావిస్తుండటంతో సందిగ్ధత నెలకొన్నది. అయితే, దీనిపై ఆ పార్టీ నేతలెవరూ బహిరంగంగా ప్రకటించలేదు. ఆ కూటమిలో నెలకొన్న ప్రతిష్టంభన నేపథ్యంలో ప్రచండను తమ కూటమిలోకి తెచ్చుకోవాలని సిపిఎన్(యుఎమ్‌ఎల్) అధ్యక్షుడు, మాజీప్రధాని కెపి శర్మ ఓలీ ప్రయత్నిస్తున్నారు. ప్రచండ ప్రధాని పదవి చేపట్టేందుకు తాము మద్దతు ఇస్తామని ఓలీ సంకేతాలిచ్చినట్లు సమాచారం.మొత్తం 275 మంది సభ్యులుండే ప్రతినిధుల సభలో ప్రభుత్వ ఏర్పాటుకు 138మంది సభ్యుల మద్దతు అవసరం. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో నేపాలీ కాంగ్రెస్ 89 సీట్లలో గెలిచి అతిపెద్ద పార్టీగా నిలిచింది. సిపిఎన్(ఎమ్‌సి)32 సీట్లలో గెలిచింది. సిపిఎన్(యుఎమ్‌ఎల్) 78 సీట్లు సాధించింది. దాని మిత్రపక్షాలతో కలిపి 104 సీట్లు ఓలీ నేతృత్వంలోని కూటమికి వచ్చాయి.



## నిలకడగా థాయ్ ప్రిన్స్ ఆరోగ్యం


### రాయల్ ప్యాలెస్ స్పష్టీకరణ

**బ్యాంకాంక్, డిసెంబరు 19:** గతవారం గుండెపోటుతో కుప్పకూలిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న థాయిలాండ్ యువరాణి బజ్రకితియభా ఆరోగ్యంపై రాయల్ ప్యాలెస్ కీలక ప్రకటన వెలువరించింది. గుండె, ఊపిరి తిత్తులు, కిడ్నీలు సక్రమంగానే పనిచేస్తున్నాయని, ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. గత వారం సైనిక శునకాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువరాణి ఉన్నట్లుండి గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆమెను స్థానికంగా ఓ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత హుటాహుటిన హెలికాప్టర్‌లో బ్యాంకాక్ తరలించారు. యువరాణి హృదయ స్పందనలను మెడిసిన్ సాయంతో వైద్యులు నియం త్రిస్తున్నారు. గుండెకొట్టుకునే ప్రక్రియలో భాగమై సిస్టోల్ సక్రమంగా జరగ డంలేదు. వైద్యబృందం యువరాణి గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాల పనిచేయడానికి ఔషధాలు, కృత్రిమ సపోర్ట్ అందిస్తున్నారని రాయల్ ప్యాలెస్ తనప్రకటనలో పేర్కొంది. థాయిలాండ్ రాజు మహా వజ్రిలాంగ్ కార్న్ మొదటి భార్య సోమ్‌సావాలి పెద్ద కుమార్తె బజ్రకితియభాను తదుపరి వారసురాలిగా భావిస్తున్నారు. అయితే దీనిపై థాయ్‌ప్యాలెస్ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇంతలో ఆమె అనారోగ్యానికి గురికావడం గమనార్హం. థాయ్ సమాజంలో యువరాణిది ఒక ముఖ్యమైన పాత్ర. ఆమెపై విమర్శలు చేసే వ్యక్తులకు పరువునష్టం చట్టం ద్వారా 15 ఏళ్లపాటు జైలు శిక్ష విధిస్తారు. మరోవైపు, యువరాణి బజ్రకితియభా కోలుకోవాలిన థాయ్‌లాండ్ వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. మరోవైపు వజ్రిలాంగ్‌కార్న్, ఆయన భార్య సుతిదాలకు నిర్వహించిన కొవిడ్ 19 నిర్ధారణ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, ఇద్దరూ తేలికపాటి లక్షణాలతో బాధపడుతున్నారని ప్యాలెస్ ప్రకటించింది.

## పాకిస్థాన్‌లో పోలీస్ స్టేషన్‌ను స్వాధీనం చేసుకొన్న తాలిబన్లు!

**ఇస్లామాబాద్, డిసెంబరు 19:** వాయువ్య పాకిస్థాన్‌లో ఖైబర్ పక్తూన్‌క్వాలోని ఓ కంటోన్మెంట్ ప్రాంత పోలీస్ స్టేషన్‌ను పాక్ తాలిబన్లు స్వాధీనం చేసుకొన్నారు. తెహ్రీక్ ఈ తాలిబన్ సభ్యులు బన్నూ కంటోన్మెంట్‌లో కొంత భాగాన్ని ఆధీనంలోకి తీసుకొన్నారు. ఈ క్రమంలో కొందరు ఉగ్రవాద వ్యతిరేక పోరాట దళ (సిటిడి) సభ్యులను వారు బందీలుగా పట్టుకొన్నారు. కొందరు ఉగ్రవాదులను జైళ్ల నుంచి విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీంతో సిటిడిలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈ ప్రావిన్స్ ముఖ్యమంత్రి మహద్మద్ ఆలీ షరీఫ్ మాట్లాడుతూ, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని పేర్కొన్నారు. తాలిబన్లు ఈ ఘటనపై ఓ విడియో విడుదల చేశారు. దీనిలో 9 మంది పోలీసులను బందీలుగా పట్టుకొన్నట్లు పేర్కొన్నారు. ఈ విడియోను సిటిడి కాంపౌండ్ నుంచి చిత్రీకరించారు. తాము సురక్షితంగా ఆఫ్ఘానిస్థాన్‌కు వాయు మార్గంలో వెళ్లడానికి హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆఫ్ఘాన్ సరిహద్దుల్లోని వజీరిస్థాన్‌లోని లక్కీ మార్వాట్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి నలుగురు పోలీసులను చంపిన కొద్దిసేపట్లో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 17 గంటల నుంచి ఇక్కడ పాక్ భద్రతా దళాలు ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఇద్దరు పోలీసు అధికారులు కాల్పుల్లో మరణించారు. వాస్తవానికి ఈ ఉగ్రవాదులు బయట నుంచి దాడి చేయలేదని, వారి ఇంటరాగేషన్ సమయంలో పోలీసుల నుంచి ఆయుధాలు లాక్కొన్నారని జిల్లా పోలీస్ అధికారులు చెబుతున్నారు. అనంతరం భవనానికి కాపలా కాస్తున్న వారిని చంపేశారని పేర్కొన్నారు.

## జోస్‌మారియా మృతికి మావోయిస్టు పార్టీ సంతాపం



**మ్యానిలా, డిసెంబరు 19:** ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు జోస్ మరియా సీజన్ మరణానికి భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సంతాపం తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ సంతాప లేఖను విడుదల చేసింది. విప్లవ ఉద్యమాలకు జోస్ మరియా సీజన్ ఎనలేని సేవలు చేశారని, ఫిలిప్పీన్స్ విప్లవ ఉద్యమం అనేక ఆటుపోట్లకు గురైనా వాటిని అధిగమిస్తూ పురోగ మించడంలో కామ్రేడ్ సీజన్ నాయకత్వ పాత్ర గొప్పదని కొనియాడారు. అంతర్జాతీయ ఉద్యమాలు, ప్రజలు, విప్లవ పార్టీల మధ్య సమైక్యతను పెంపొందించడంలో సీజన్ కృషి గొప్పదని ఆయన విప్లవ సేవలు చిరస్మరణీయమైనవి గుర్తుచేశారు. సీజన్ మరణం మనకు ఎంతో లోటు అని దశాబ్దాల కృషితో మనకు అందించిన సిద్ధాంతాలు, రాజకీయాలు సహా విప్లవాచరణ మ అందరి ముందు ఉందని వాటి మార్గదర్శకత్వంలో విప్లవో ద్యమాలను పురోగమింపచేద్దామంటూ భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యుడు అమృత్ పేరుతో లేఖ విడుదలచేసింది. ఫెర్డినాండో మార్కోస్ హయాంలో అరెస్ట్ అయి జైలులో ఉన్న సీజన్ ఆ తర్వాత ప్రభుత్వ మార్పుతో విడుదలయ్యారు. అప్పటి నుంచి నెదర్లాండ్‌లో ఆశ్రయం పొందుతున్నారు. కాగా జోమాగా సుపరిచితుడైన ఆయన మావో యిజం వెలుగులో అమెరికాకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాటాన్ని కొన సాగించాడు. అనారోగ్యం బారినపడిన ఆయన నెదర్లాండ్స్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత శుక్రవారం తుదిశ్వాస విడిచారు.

## 969 సివిల్ అసిస్టెంట్‌సర్జన్స్ జాబితా విడుదల

ఎంపికైన వైద్యులకు

మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు సంబంధించిన ఎంపిక జాబితా విడుదలయింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు ఈ యేడాది జూన్‌లో నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. 4,803 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో నవంబర్‌లో మెరిట్‌లిస్టును ప్రకటిం చింది. అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసిన అనంతరం అందులో 969 మంది సెలక్షన్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. ఈ పోస్టులు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌తోపాటు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపిఎం)లో ఉన్నాయి. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో 751 పోస్టులు, వైద్య విధానపరిషత్‌లో 211.. అలాగే ఐపిఎంలో 7 పోస్టులు మొత్తం 969 పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్టును రిక్రూట్ మెంట్ బోర్డు ప్రకటించింది. మూడు విభాగాల్లో ఎంపికైన అభ్యర్థులకు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు నాయకత్వంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా, సులువుగా జరిగిందని ట్వీట్ చేశారు.

# మేడ్చల్ జిల్లా అభివృద్ధిపై మంత్రి మల్లారెడ్డిదే పెత్తనమా?

- ఆయన తీరుపై ఎమ్మెల్యేల ఆగ్రహం
- సిఎం వద్దే తేల్చుకోవాలని మూకుమ్మడి నిర్ణయం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి మల్లారెడ్డిపై తిరగబడ్డారు. సోమవారం దూలపల్లిలోని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ, కెపి వివేకానంద్, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి సమావేశమై పలు అంశాలపై చర్చించి అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తమ నియోజకవర్గాల్లో మంత్రి మల్లారెడ్డి పెత్తనాన్ని సహించబోమని తేల్చి చెప్పారు.

జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఇవ్వాల్సిన నామినేట్ పదవులు విషయంలో మంత్రి మల్లారెడ్డి తమ నియోజకవర్గానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడుతున్నారు. తమను సంప్రదించకుండా నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించడం, ఒక వర్గానికే పదవులు కట్టబెట్టడం సరైనది కాదని, ప్రోటోకాల్ పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యేలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి తమ అభిప్రాయాలను వెల్లడిస్తామన్నారు.

ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరపకుండా మంత్రి మల్లారెడ్డి తన వారికే నామినేటెడ్ పదవులు కట్టబెట్టడంపై అసహనంతో జిల్లా ఎమ్మెల్యేలతో సమావేశమయ్యామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలకు పదవులు దక్కుతాయని హామీ ఇచ్చామని, కానీ మంత్రి మల్లారెడ్డి ప్రోటోకాల్ పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల తామందరం వ్యతిరేకంగా సమావేశమయ్యామన్నారు.

జిల్లా అభివృద్ధి, నామినేటెడ్ పదవులు తదితర విషయాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమై నిర్ణయాలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ మంత్రి మల్లారెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించడం, తమతో సంప్రదింపులు జరపకుండా నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో సమావేశమై సమస్యను పరిష్కరించుకుంటామన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మెల్యేలు

# ముగిసిన మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాలు

**కొమురవెల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి ఆల యంలో సోమవారం అలయవర్గాలు అత్యతంత భక్తిశ్రద్ధలతో స్వామి వారికి లక్ష బిల్వా ర్చన, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం పూజలను నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ:సంతోషాలతో జీవనం సాగించేందుకు స్వామి వారు అనుగ్రహా హించాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు అలయవర్గాలు తెలిపాయి. కల్యాణం మరుసటి రోజు అలయ సంప్రదాయ మేరకు లక్ష బిల్వార్చన పూజలను మల్లన్న అలయం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనువంశిక వీరశైవ అగమ శా స్త్ర ప్రకారం స్వామి వారి అలయంలో స్వస్తిక్ పుణ్య వచనం, గణపతి పూజ, పంచచార్య పూజలు, రుద్రభిషేకం, 1008 మల్లన్న నామస్మరణలను పటిస్తూ అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో బిల్వార్చన పూజలు కొనసాగిం చారు. పూజల్లో అలయ అర్చకుడు మహాదేవుని మనోహర్‌మమత దంపతులు మల్లికార్జున్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ, ఎఈవో వైరాగ్యం అంజయ్య, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకుడు శ్రీనివాస్ శర్మ, అలయ డైరెక్టర్లు రఘువీర్‌రెడ్డి, నామిరెడ్డి సౌజన్య, కందుకూరి సిద్దిలింగం,అలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న దృశ్యం

**పట్నం వారంతో తిరిగి జాతర ఉత్సవాలు ప్రారంభం**

కాగా రెండురోజులపాటు స్వామివారి కల్యాణోత్సవాన్ని అలయవర్గాల అధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన అలయ అర్చకులు లక్ష బిల్వార్చన, మహాన్యాస పూర్వక పూజలతో కల్యాణ వేడుకలు ముగిసినట్లు ప్రకటించారు. రానున్న సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి అదివారం రోజున పట్నం వారంతో తిరిగి జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మొదటి అది వారం పట్నంవారం సందర్భంగా హైదారాబాద్ భక్తులు పట్నం, అగ్నిగుండాల కార్యక్ర మాలను నిర్వహిం చకుంటారని మొదటి వారానికి సుమారు లక్ష మంది భక్తులు కొమురవెల్లికి తరలి వస్తారని వెల్లడించారు. స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు విజయవంతంగా ముగియడంతో అలయ వర్గాలు అలయ సంప్రదాయం మేరకు చైర్మన్, కమిటీ సభ్యులు, అలయ సిబ్బంది ఇఒ అధ్వర్యంలో అర్చ కులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు అలయంలో జరుగుతున్న లక్ష బిల్వార్చన పూజల్లో కమిటీ సభ్యులు పాల్గొనడంతోపాటు బిల్వాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య కలకలం

**సూసైడ్ నోట్‌పై కుటుంబసభ్యుల అనుమానాలు**

**నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** బాసర ట్రిపుల్‌ఐటీలో రెండు నెలల క్రితం ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన విషాదకర ఘటన ఆదివారం వెలుగుచూసింది. రంగారెడ్డి జిల్లా మంచాల మం దలం రంగాపూర్ అనుబంధ గ్రామం జలాల్మియపల్లెకు చెందిన పీయూసీ-2 విద్యార్థి పొదిశెట్టి భానుప్రసాద్ బి-1 వసతి గృహంలో ఉంటున్నాడు. అతడు వేరేగదిలో ఫ్యాన్‌కు ఉరివేసు కుని బలవన్మరణానికి పాల్పడినట్లు ఆదివారంరాత్రి 10 గంటల అనంతరం వెల్లడైంది. నాలుక, అరచేతులు నల్లబడి ఉండడంతో అతడు ఒకరోజు ముందే ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పలువురు అనుమానిస్తున్నారు. చదువులో మేటిగా ఉన్నాడనే పేరున్న భానుప్రసాద్ మృతికి కారణాలు తెలి యాల్సి ఉంది. భానుప్రసాద్ రాసిన సూసైడ్‌నోట్ లభించింది. అతడు వ్యక్తి గత కారణాలతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.

**అమ్మ.. నన్ను క్షమించూ**

'అమ్మ.. నన్ను క్షమించు, అక్కను మంచిగా చూసుకో, అక్కకు నచ్చిన అతన్ని చూసి పెళ్లిచేయు' అంటూ భానుప్రసాద్ రాసిన సూసైడ్ లేఖలో 'నా చావుకు నేనే కారణం. చదువుపై ఇంట్రెస్ట్ లేకుండా పోయింది. ప్రతీ పరీక్షలో తక్కువ మార్కులు వస్తున్నాయి. సంవత్సరం నుంచి చాలా ఇబ్బందిగా ఉంది. చదువుపై విరక్తి తెప్పించింది. ఎన్నోసార్లు చనిపోవాలని అనుకున్నాను. చదవలేక బతికి లాభంలేదని జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటున్న' అంటూ భానుప్రసాద్ రాసిన సూసైడ్ లేఖ పోలీసులకు లభిం చింది. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థికి తల్లి, అక్క ఉన్నారు. అతని తండ్రి రాములు నాలుగేళ్ల కిందట బలవన్మరణానికి పాల్పడ్డాడు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కుమారుడి మృతదేహం చూసిన తల్లి రోదించిన తీరు అందరిని కలిచివేసింది. భానుప్రసాద్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయంటూ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. చదువులో మేటిగా ఉన్న భానుప్రసాద్ ఇలా ఎప్పటికీ చేయడంటూ వారు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



భానుప్రసాద్ (ఫైల్)

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత**

బాసర ట్రిపుల్‌ఐటికి చెందిన విద్యార్థి భానుప్రసాద్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘాల నాయకులు నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆందోళన నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడంతో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వాస్తవాలను కప్పిపుచ్చి వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు చిత్రీకరిస్తున్నారని భానుప్రసాద్ కుటుంబసభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.

# 18 నెలల్లో బిజెపి పీడ విరగడ

దేశంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం రావాలి.. కెసిఆర్ పిఎం కావాలి

తెలంగాణ పథకాలన్నీ దేశమంతా అమలు కావాలి

వనపర్తి సభలో మంత్రి మల్లారెడ్డి ఆకాంక్ష

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఇంకో యేడాదిన్నరలో బీజేపీ పీడ విరగడ అవుతుంది, అబద్దాలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎనిమిదిన్నర ఏళ్లుగా దేశ ప్రజలను మోసం చేస్తుంది, దేశంలో బీజేపీ ప్రభుత్వం పోయి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు దేశం మొత్తం అమలవుతాయని రాష్ట్ర కార్మిక, ఉపాదిశాఖ మంత్రి సి.మల్లారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ కు సంబందించిన పలు భవనాలు, కళాశాలల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, నిరంజన్ రెడ్డి లతో కలిసి హాజరైన మంత్రి మల్లారెడ్డి పెద్దగూడెం క్రాస్ రోడ్డు దగ్గర నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో 33 జిల్లాలు ఉండగా వనపర్తిలోనే అభివృద్ధి ముందున్నదని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను సాధించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం పోయి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడి ప్రధానమంత్రి గా కేసీఆర్ ఉంటే తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ ప్రజలందరికి అందుతాయని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా 24 గంటల ఉచిత విద్యుత్, రూతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి వంటి పథకాలు అమలుకావడం లేదని బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసారని అన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీట్లు దొరకడం లేదని సీఎం ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని ప్రతి నిమిషం ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నాడని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు కాబోయే ప్రదాని కేసీఆర్ అన్న లక్ష్యంతోనే పని చేయాలని తెలంగాణ అభివృద్ది దేశానికే ఆదర్శం కావాలని అన్నారు. వనపర్తి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్దిని తను ఎంతగానో ఆశ్చపోయానని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి మాల్లారెడ్డి

## రూ.4,706 కోట్లతో టిఎస్, ఎపిల అనుసంధానం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధా నం చేస్తూ మరో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకుగాను 4,706 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. దీనికి సంబంధించి సోమవారం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ ఆమోదం తెలిపింది. తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నుండి ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు వరకూ 255 కిలోమీటర్ల మేర ఈ జాతీయ రహదారిని కేంద్రం నిర్మించనుంది. ఈ జాతీయ రహదారిని తెలంగాణలో 91 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 164 కిలోమీటర్ల మేర నిర్మించనుంది. మొత్తం ఏడు ప్యాకేజీల కింద ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టనుంది. ఇందుకుగాను వచ్చే 2023 ఫిబ్రవరి నెల తొలి వారంలో టెండర్ల ప్రక్రియను చేపట్టి ఏడాదిన్న కాలంలో పూర్తి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఇప్పటికే కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా టెండర్ల ప్రక్రియను చేపట్టింది. ఇప్పుడు నాలుగు లేన్ల రహదారి నిర్మాణాన్ని చేపట్టబోతోంది.

## రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు తీయాలి

సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వార్షిక లక్ష్యాలను అధిగమించేందుకు రోజుకు 2.3 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు, 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయా లని సింగరేణి సిఎండి శ్రీధర్ సూచించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని చేరుకునేందుకు రానున్న రోజులు కీలకమన్నారు. ఈ ఏడాది వర్షాల కారణంగా ఉత్పత్తికి కొంత ఆటంకం కలిగిందని, గత నెల నుండి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెలలో ఇప్పటి వరకూ సగటున 2.15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగిందని పేర్కొన్నారు.

## ఉస్మానియా వర్సిటీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు ఔటా ప్రతినిధుల విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలోని అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఔటా) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కి విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే పలుమార్లు యూనివర్సిటీ, ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపిన ఔటా ప్రతినిధులు సోమవారం సీఎస్‌ని కలిశారు. సీఎస్‌ని కలిసిన వారిలో ఔటా ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జి మల్లేశం, ఔటా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ సరస్వతమ్మ, కోశాధికారి డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డాక్టర్ రాధాకృష్ణ, సీపీఎస్ సాధన సమితి నేతలు డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ప్రొఫెసర్ మంగు, డాక్టర్ బి రవీందర్‌రెడ్డి ఉన్నారు. ఔటా ప్రతినిధులు సీఎస్‌తో అధ్యాపకుల సమస్యలపై చర్చించారు. ఎన్నో ఏళ్లుగా అధ్యాపకులు పెన్షన్ విషయమై ఆందోళనకు గురవుతున్నారని ఔటా ప్రతినిధులు సీఎస్‌కు వివరించారు. వెంటనే సీపీఎస్ విధానానిన అమలు చేయాలని కోరారు. సీఎస్ సానుకూలంగా స్పందించి ఈ అంశాలపై చర్యలు తీసుకోవాలని ఫైల్‌ను విద్యా శాఖ కార్యదర్శికి బదలీ చేశారని ఔటా నాయకులు తెలిపారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న అధ్యాపకుల వయోపరిమితిని యూజీసీ నిబంధనల మేరకు 65 ఏళ్లకు పెంచాలని సీఎస్‌ని కోరారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలు సహా అనేక రాష్ట్రాలు యూనివర్సిటీల్లో 65 ఏళ్ల వయోపరిమితిని అమలు చేస్తున్న విధానాన్ని సీఎస్ దృష్టికి తీసుకొచ్చారు. పాత సర్వీస్‌ను ఉద్యోగుల సర్వీస్‌తో కలిపేందుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని ఔటా నాయకులు కోరారు. ప్రభుత్వంతో మాట్లాడి మయోపరిమితి, పాత సర్వీస్ విషయమై నిర్ణయం తీసుకుంటామని సీఎస్ హామీ ఇచ్చారని ఔటా ప్రతినిధులు తెలిపారు.



## పోలీస్ రిక్రూట్‌మెంట్ నిబంధనలు సవరించాలి

**లాంగ్‌జంప్‌ను 4మీటర్ల నుంచి 3.8కు తగ్గించాలి**

**బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా ఉద్యోగ నియామక ప్రక్రియ తెలంగాణలోనే కఠినమైన నిబంధనలు అమలు చేస్తున్నారని బిఎస్పీరాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. అభ్యర్థుల సంఖ్యను తగ్గించాలనుకుంటే రాతపరీక్షల్లో వడపోయాలే తప్పా ..కఠినమైన ఫిజికల్ టెస్టులు నిర్వహించడం సరికాదన్నారు. ఈమేరకు సోమవారం బిఎస్పీరాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 'వ్యక్తిగతంగా నేను చాలా రిక్రూట్‌మెంట్‌లు చూశాను. దేశంలో ఎక్కడా లేనివిధంగా లాంగ్‌జంప్ పెట్టారు. అన్నిచోట్లా 3.8మీటర్లు ఉంటే రాష్ట్రంలో మాత్రం 4మీటర్లు ఉంది. నాలుగు మీటర్ల జంప్ అంటే ఎంతో శిక్షణ కావాలి. పైగా అన్ని రకాల పోలీసుల నియామకాలకు ఒకే దేహదారుఢ్య పరీక్ష నిర్వహిస్తున్నారు.' అని ప్రవీణ్‌కుమార్ అన్నారు.

సివిల్,ఏఆర్ పోలీసులతో సమానంగా మిగిలిన పోలీస్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని, అభ్యర్థుల సంఖ్య తగ్గించుకోవాలనుకుంటే రాతపరీక్షల్లో వడపోయాలని సూచించారు.కేవలం కొంతమందికే పోలీసులు శిక్షణ ఇచ్చారని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అభ్యర్థులకు సరైన సదుపాయాలు లేవని ఆందోళన వ్యక్తంచేశారు. క్రీడా ప్రాంగణాల్లో గొర్రెలు, బర్రెలు తిరుగుతన్నాయని చెప్పారు. వెంటనే లాంగ్ జంప్ ప్రక్రియను 4మీటర్ల నుంచి 3.8మీటర్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు తమ బాధను వ్యక్తం చేస్తుంటే అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తున్నాయని రిక్రూట్‌మెంట్‌లు పెట్టడం, హడావిడిగా ప్రక్రియ పూర్తి చేయడం ఇందుకు కారణమన్నారు. ఎన్నికలకు, నియామకాలకు లింకు పెట్టవద్దని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ఈసమావేశంలో బిఎస్‌పి అధికారప్రతినిధి దేశగోని సాంబశివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ మావోయిస్టుల సాయుధదళం దృశ్యం (ఫైల్)

## అడవిలో 'శిక్షణ'.. మైదానంలో 'రక్షణ'?

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ ప్రాంతంలో సిపిఐ మావో యిస్టు తయ ప్రతాపాన్ని మళ్లీ కొనసాగించేందుకు యుద్ధతంత్రం నడిపేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.ఆ మేరకు మైదాన ప్రాంతాల్లోని యువతను సిపిఐ మావోయిస్టు దళాల్లోకి రిక్రూట్‌చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు అందిన సమా చారం. ఉత్తరతెలంగాణలోని అటవీ ప్రాంతంలో వీరికి సాయుధ శిక్షణతో పాటు రాజకీయతరతులను నిర్వహిస్తూ నిష్ణాఉతులుగా తయారు చేస్తున్నట్లు సమాచారం.అటవీ ప్రాంతంలో దళాల శిక్షణ నిర్వహిస్తూ వారిని బయటకు వారి వరో తెలియకుండా ఉండేలా వారిని మైదాన ప్రాంతంలో సురక్షితంగా జీననాన్ని సాగించేలా యుద్దనీతిని బోధిస్తున్నట్లు వినికిడి.ఈ నేపధ్యంలో వారిని అటవీ ప్రాంతంలో కొన్నాళ్ళు సాయుధ శిక్షణను ఇచ్చి తిరగి మైదాన ప్రాంతాల్లోకి పంపి రాజకీయ తరహా తరగతులలో పట్టు సాధించేలా చేస్తున్నట్లు తెలిసింది.ఇదిలా ఉండగా సిపిఐ మావోయిస్టుల శిక్షణ ఇలా నిర్వహిస్తున్న తరుణంలోనే ప్రజాప్రతిఘటన గ్రూపు సైతం మైదాన ప్రాంతాల్లో తమ పట్టుకోసం పాకులాడుతున్నట్లు సమాచారం.పార్లమెంటరీ విధానినిన విశ్వసించే పిపిజి గ్రూపు మరోవైపు సాయుధంగా కూడా తమ గ్రూపు ఇక్కడి మైదాన ప్రాంతాల్లో కార్యకలాపాలను సాగించేందుకు ఎత్తుగడలు వేస్తున్నట్లు అందిన ప్రాథమిక సమాచరం మేరకు తెలుస్తోంది.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:** ప్రజల పక్షాన పోరాడేది ఒక్క ఎర్రజెండానే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేవారు. ప్రజాసమస్యలు ఉన్నంతకాలం సీపీఎం ఉంటుందన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెల్దారు పల్లిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సమస్యల కోసం పోరాడి, సమస్యలు పరిష్కారమయ్యే వరకు కొట్లాడి సాధించేది సీపీఎం అని తెలిపారు. రాజకీయాలంటే డబ్బు, అధికారం, ఓట్లు, సీట్లు కాదన్నారు. ప్రజల పక్షాన న్యాయం కోసం నిలబడి అన్యాయం జరిగినపుడు ప్రశ్నించడమే కమ్యూనిస్టు సిద్ధాతమని అన్నారు. ఎర్రజెండా ప్రపంచ వ్యాప్తంగా భూమి ఉన్నంత వరకు ఉంటుందని తెలిపారు. వ్యవసాయం చేసే రైతుకు ఒక సంవత్సరం కలిసి రానంత మాత్రానా సాగు మానుకో లేదని, అలాగే సీపీఎంకి తాత్కాలికంగా ఒడిదుడుకులు వచ్చినా భవిష్యత్‌లో ప్రజలకు దిక్చూచి, ప్రత్యామ్నాయం ఎర్రజెండానే అని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఆదర్శవంతమైన ప్రజా పాలన జరుగుతోందన్నారు. ధాన్యానికి అత్యంత మద్దతు రేటు ఇస్తుంది కేరళ ప్రభుత్వమే అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, కరోనాను కట్టడి చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో కేరళ ప్రభుత్వం అగ్రభాగాన నిలిచిందని గుర్తుచేశారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి ఈ నెల 29న ఖమ్మంలో జరగనున్న వ్యకాస బహిరంగ సభకు పది వేల మందికి తగ్గకుండా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కేరళ సీఎం పినరయి విజయన్ ఈ మహాసభలో పాల్గొంటారని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తమ్మినేని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మామిళ్ల సంజీవరెడ్డి, వి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సిద్దినేని కోటయ్య, పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు పొన్నెకంటి సంగయ్య, తోట పెద్ద వెంకటరెడ్డి, పెరుమళ్లపల్లి మోహన్‌రావు, పెంట్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి బంద్ సంపూర్ణం

## స్తంభించిన వాణిజ్య కార్యకలాపాలు, వేకువజాము నుండే సంపూర్ణ బంద్‌కు మద్దతు పలికిన భద్రాద్రి ప్రజలు

### అధికారపక్షం మినహా మిగిలిన అన్ని పక్షాలు ఒక తాటిపైకి వచ్చి జీవో నెంబర్ 45 రద్దుకు పోరాటం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు ముక్కలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను నెంబర్ 45ను తీసుకురావడంపై వ్యతిరేకిస్తూ సోమవారం భద్రాచలం పట్టణ వ్యాప్తంగా స్వచ్ఛందంగా అఖిలపక్షం బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. అఖిలపక్షం ఆధ్వర్యంలో వేకువజాము నుండే వివిధ పార్టీల కార్యకర్తలు ప్రజాసంఘాలు ట్రేడ్ యూనియన్ నాయకులు, వర్తక సంఘం నాయకులు, మహిళా సంఘాలు భద్రాచల పట్టణ ప్రధాన వీధులలోకి చేరుకుని ప్రజలకు జీవో నెంబర్ 45 వలన భద్రాచలానికి కలిగే నష్టాన్ని వివరిస్తూ సంపూర్ణ బంద్‌కు మద్దతు కోరారు. ప్రజల నుండి అనూహ్య స్పందన రావడంతో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఒకానొక సమయంలో ప్రజలు వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు భద్రాచలం ఆర్టీసీ డిపో గేట్ల వద్ద బస్సులను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జేఏసీ నాయకులు కొంత సమయం తరువాత ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండదని అడ్డుకున్న బస్సులను పంపించడం జరిగింది. ప్రజల మద్దతుతో జరిగిన బంద్ కావడంతో ఎక్కడా ఎటువంటి చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంపూర్ణంగా బంద్ జరగడం హర్షించదగ్గ విషయం.

**అధికారపక్షం మినహా మిగిలిన అన్ని పక్షాలు ఒక తాటిపైకి**

సోమవారం భద్రాచలం పట్టణంలో తలపెట్టిన బంద్‌కు అధికార పార్టీ (బిఆర్ఎస్) దూరంగా ఉన్నది. పరిపాలనా సౌలభ్యం కొరకు చిన్న చిన్న పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజలకు అతిదగ్గరగా సేవలను అందించడమే మా పార్టీ ధ్యేయమని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులకు అఖిలపక్షం నాయకుల నుండి అనేక విమర్శలు ఎదురయ్యాయి. ఈ బంద్‌కు ప్రజల నుండే సంపూర్ణమద్దతు రావడంతో అధికార పార్టీ నాయకులు కూడా శాంతియుతంగా ఉండి ఎటువంటి ఘర్షణ వాతావరణం కలుగకుండా సహకరించినట్లు అర్థమవుతుంది.



భద్రాద్రి బంద్‌తో నిర్మానుష్యంగా వీధి

**భద్రాద్రి విభజన సెగలు ప్రగతిభవన్‌ను తాకేనా?**

రాష్ట్ర విభజన నుండి జిల్లాల విభజన వరకు అడుగడుగునా మోసపోతూ, క్షీణిస్తూ చివరకు ఒక మేజర్ గ్రామపంచాయతీగా మిగిలిన భద్రాచలంపై మరింత కక్షగట్టినట్టుగా జీవో నెంబర్ 45 ద్వారా భద్రాచలం ఉనికికే ప్రశ్నార్థకంగా మూడు ముక్కలు చేయడంపై ఇక్కడ నివసించే ప్రజల నుండి రాజకీయ పార్టీల వరకు ఒక్కసారిగా నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. గతంలో భద్రాచలం సమస్యలపై ఇక్కడి మేధావ వర్గం, రాజకీయవర్గాలు, వాణిజ్యవర్గాలు ప్రగతిభవన్‌కు తాకే విధంగా అనేక మార్గాలలో తెలియజేశారు. కానీ భద్రాద్రిని ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి హామీలైతే అద్భుతంగా ఇవ్వడం జరిగింది. అట్టి హామీలు ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంపై ప్రజలలో అనేక అపోహలు పొటచేసుకున్నాయి. ఈ అపోహలకు ఆజ్యంపోస్తూ ఉన్న భద్రాద్రిని మూడు ముక్కలుగా విభజించడంపై ప్రజల్లో ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేకత కూడకట్టుకున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు భద్రాచలాన్ని ఆదుకోవాలని, తక్షణమే జీవో నెంబర్ 45ను రద్దు చేయాలని భద్రాద్రివాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**బంద్ విజయవంతంతో కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు**

అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో కార్యకర్తలు, నాయకులు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయడంతో అఖిలపక్షంలోని వివిధ రాజకీయ పార్టీలు వారి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భద్రాద్రి సమస్యలపై ఇదే స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలెనే పనిచేయాలని, భద్రాద్రి అభివృద్ధే మన ధ్యేయమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సీపీఐ, సీపీయం నాయకులు తెలియజేశారు.

**భద్రాద్రి అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో పోరాటం చేయాలని అఖిలపక్షం నిర్ణయం**

మన భద్రాద్రి మనం కాపాడుకుందాం అనే ధ్యేయం తో పార్టీలకు అతీతంగా అఖిలపక్షంగా ఏర్పడి ఒక తాటిపైకి వచ్చి ముందు ముందు పోరాటాలు కొనసాగిస్తామని అఖిలపక్షం తెలియజేసింది. గతంలో జరిగిన అన్యాయాలను భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా భద్రాద్రి అభివృద్ధి కొరకు అవసరమైతే ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని ఆ కమిటీ ద్వారా భద్రాద్రి నుండి ప్రగతిభవన్ టూ ఢిల్లీ వరకు పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. భద్రాద్రి అభివృద్ధి కొరకు సరిహద్దుల్లో ఉన్న ఐదు గ్రామపంచాయతీలను సాధించుకోవడం, మున్సిపాలిటీగా రూపాంతరం చెందడం కుదరని సమక్షంలో భద్రాద్రి ఏకైక పంచాయతీగా కొనసాగేవిధంగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 133, మృతులు జీరో

### దేశంలో మొత్తం బాధితులు 4,46,76,087

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 133 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,087కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,854 మంది కోలుకోగా 3552మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,674కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,339కి చేరగా,79,87,776 మంది వరకు కోలుకున్నారు.1,48,411మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,27,637కి చేరింది.అందులో 67,54,664 మంది కోలుకున్నారు.71,536మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 40,71,682కి చేరింది.అందులో 40,30,055 మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,311కి చేరింది. అందులో 35,56.211 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## రాష్ట్రంలో తాజా పాజిటివ్ కేసులు-6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్19:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,242 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారిసంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3850 మందికి కరోనాపరీక్షలునిర్వహించారు.ఇప్పటివరకు రాష్ట్రంలో 3,82,08,252 మందికికరోనా పరీక్షలునిర్వహించారు.ఇప్పటివరకు కరోనా నుంచి 8,37,093 మంది కోలుకోగా (99.51శాతం) సోమవారం 11 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 38కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో నలుగురికి కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## పంట నష్టాలను అంచనా వేయండి

### అధికారులకు హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాలపై అంచనాలు వేయాలని అధికారులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. భారీ వర్షాలతో నష్టపోయిన పంటలకు, భూములకు పరిహా ఖరం చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా రైతులు మరోసారి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. జూలై నెలలో కురిసన భారీ వర్షాలకు తమ భూముల్లో మట్టి కొట్టుకుపోయిందని, ఇసుక మేటలు వేశాయని, పంటలు నష్టం జరిగిందని దీనిపై అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ రైతులు పిటీషన్ దాఖలు చేశారు. రైతు స్వరాజ్య వేదిక సహకారంతో వివిధ మండలాలకు చెందిన రైతులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, కమిషనర్ తదితరులను ప్రతివాదులుగా ఈ పటీషన్ పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం రైతుల, ప్రభుత్వ వాదనలు విన్నది. 2005 డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్, సెక్షన్ 30 ప్రకారం తమ బాధ్యతను అధికారులు నెరవేర్చడం లేదని భావించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూడకుండా, చట్ట ప్రకారం అధికారులు తమ బాధ్యతలను గుర్తించి, సర్వే నెంబరు వారీగా నష్టపోయిన రైతులు, పంట, భూమి వివరాలను సేకరించి, తగిన పరిహారం అందిచాల్సి ఉంటుందని తెలిపింది. ఈ రిట్ పిటీషన్ వేసిన గ్రామాల్లో నష్టపోయిన రైతులందరి వివరాలను సేకరించి తమ ముందుంచాలని అధికారులకు ధర్మాసనం స్పష్టం చేసింది.

## రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా అధ్వాన్నం

### సీనియర్ అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తి అధ్వాన్నంగా మారిందని టిపిసిసిఅధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కళాశాలలో చదివే విద్యార్థుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. కళాశాలల్లో, విద్యా సంస్థలలో, వసతి గృహాలలో కనీస వసతులు లేవన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కళాశాలలను పరిశీలించామని అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. 700 మంది బాలికలు ఉన్న కళాశాలలో ఒకే ఒక్క బాత్‌రూం ఉందని, వాళ్లు ఎలా బతకాలన్నారు. చదువుకోవాల్సిన పిల్లలు సౌకర్యాల కోసం ధర్నాలు చేస్తున్నారని, ఇది సిగ్గు చేటుఅన్నారు. ఈ విషయంలో వెంటనే నప్రభుత్వం, మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించి విద్యా సంస్థలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిచ్చి మాటలు మానాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపైన బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. రేవంత్‌రెడ్డి బ్లాక్ మెయిలర్ అని కోమటిరెడ్డి మాట్లాడితే మా కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అన్నారు. నోరు జారి ఇష్టమున్నట్లు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు నాలుక చీరుస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టు పొంది వేల కోట్లు సంపాదించిన రాజ గోపాల్‌రెడ్డి, నేడు పదవులు, సంపద ఇచ్చిన కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి కుట్ర చేయడం తల్లిపాలు తాగి రొమ్ముగుద్దడమే అన్నారు.

## కాంగ్రెస్‌లో లోటుపాట్లు ఉండడం సహజం

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో లోటుపాటు ఉండటం సహజమని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అవగాహనలోపం, అవకాశ ఆరాటాలు కాంగ్రెస్‌లో ఎక్కువ అందుకే కాంగ్రెస్‌లో ఈ పరిస్థితి ఉందన్నారు. తనకు ఏం జరిగిందో అందరికి తెలుసునని అన్నారు. ఎక్కడ చెప్పలో అక్కడ అన్ని విషయాలు చెప్పానన్నారు. కాంగ్రెస్‌లో ఎవరికి ఎప్పుడు ఏం జ్ఞాపకం వస్తుందో తనకు తెలియదన్నారు. బిజెపికి పట్టం కట్టడానికి కెసిఆర్ దొంగనాటకాలు ఆడుతున్నాన్నారు. కెసిఆర్, మోడి రైతులతో దోబూచులాడుతున్నారన్నారు. కెసిఆర్‌పై ఉన్న కేసులు అన్ని ఏమయ్యాయని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ నేతలకు బిజెపి స్వాగతం పలుకుతుంది

### ప్రజల మనసు గెలుచుకుని పవర్‌లోకి వస్తాం

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభా తవార్త:** ప్రజల మనస్సు గెలుచు కోవడం ద్వారా పవర్‌లోకి వస్తామని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఓడించాల నుకునే కాంగ్రెస్ నేతలకు బిజెపి సాదరంగా స్వాగతం పలుకుతున్నా మన్నారు. కాంగ్రెస్ హైకమాండే కెసిఆర్‌కు అసలు సిసలైన కోవర్టు అన్నారు. కాంగ్రెస్‌ను



డౌన్‌చేసి బలపడాలని బిజెపి అనుకోవడం లేదన్నారు. ప్రజల మనస్సు గెలుచుకోవడం ద్వారా అధికారంలోకి వస్తామన్నారు. అవినీతి పాల్పడిన నేతలకు ప్రగతిభవన్ అడ్డాగా మారిందన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతి భవన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. విచారణకు ముందు కవి, రోహిత్‌రెడ్డిలు ప్రగతి భవన్‌కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఉద్యమంలో ప్రజల జీవితాల్లో చెలగాటం ఆడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ జోడో యాత్రతో తెలంగాణ ఖతమైందన్నారు. కాంగ్రెస్ పార్టీని కనీసం జోడో చేయలేని నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు.

## 23న ఢిల్లీలో పిసిసి చీఫ్‌లు, సిఎల్‌పి నేతలతో ఖర్గే భేటీ

**న్యూఢిల్లీ,డిసెంబరు 19:** సంస్థాగత కార్యక్రమాలతో పార్టీని పటిష్టంచేసే కసరత్తులు ఓవైపు జరుగుతుండగా కొత్త అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలోని ఎఐసిసి వ్యవహారాల విభాగం దేశవ్యాప్తంగా మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలవైపు పార్టీకేడర్‌కు జవసత్వాలను మళ్లీ పెంచడంతోపాటు కేడర్‌లో నూతనోత్తేజం నింపేందుకు కొత్త ప్రణాళికలు అమలుకుతెస్తోంది. ఇందుకోసం ఈనెల 23ఇవ తేదీ కాంగ్రెస్ పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతోపాటు పార్టీ సీనియర్ నాయకులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు,ఇన్‌ఛార్జిలు, కాంగ్రెస్ రాష్ట్రాల అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు అందరితోనూ సమావేశం నిర్వహిస్తోంది. 23వ తేదీ మధ్యాహ్నం ఎఐసిసి కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ ఇప్పటికే రాష్ట్రాలకు లేఖలురాసారు. కొత్త సమావేశానికి ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షత వహిస్తారు. పార్టీ సమావేశానికి రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్, ఎంపినుంచి కమల్‌నాథ్, కర్ణాటకనుంచి డికెశివకుమార్, సిద్దరామయ్య వంటి వారుకూడా హాజరవుతారని సమాచారం.

# తవాంగ్ వద్ద చైనా యుద్ధ సన్నాహాలు

### భారీగా విమానాలు, డ్రోన్ల మొహరింపు

**బీజింగ్, డిసెంబరు 19:** అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో ఘర్షణ తర్వాత పొరుగుదేశం భారీగా ఆయుధాలు, విమానాలతో యుద్ధానికి సన్నద్ధం చేస్తుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. అరుణాచల్‌కు సమీపంలోని అతిపెద్ద టిబెట్ వైమానిక స్థావరం వద్ద భారీ సంఖ్యలో డ్రోన్లను, యుద్ధవిమానాలను చైనా సిద్ధం చేసినట్లు శాటిలైట్ ఫొటోల ఆధారంగా సంకేతాలు వెలువడుతున్నాయి. చైనా కార్యకలాపాలు పెరిగినందున భారత వైమానిక దళం అరుణాచల్ ప్రదేశ్ గగనతలంలో యుద్ధ విమాన గస్తీని నిర్వహిస్తున్నట్లు మాక్సర్ టెక్నాలజీ ఉపగ్రహ ఫొటోలు వెల్లడించాయి. అరుణాచల్ మీదుగా భారత గగనతలంలోకి చైనా విమానాలు ప్రవేశించే అవకాశం ఉందని గుర్తించిన భారత వాయుసేన కనీసం రెండు సందర్భాల్లో అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులకు ఈశాన్యంగా 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంగ్డా ఎయిర్‌బేస్‌లో సోరింగ్ డ్రాగన్ డ్రోన్లను చైనా మోహరించింది. నిరాటంకంగా పదిగంటలపాటు ప్రయాణించే సామర్థ్యం కలిగిన ఈ డ్రోన్లను చైనా అధికారికంగా గతేడాది మొదటిసారి అందుబాటులోకి తెచ్చింది. ఇవి ఇంటెలిజెన్స్, పర్యవేక్షణ, నిఘా మిషన్ల కోసం రూపొందించారు. క్రూయిజ్ క్షిపణులకు భూ ఉపరితల లక్ష్యాలను ఛేధించడానికి సమాచారాన్ని కూడా అందజేయగలవు. ఈశాన్య భారత ప్రాంతంలోని మెక్‌మాన్‌రేఖ చుట్టూ అక్సాయ్ చిన్ మీదుగా మిషన్‌లకు మద్దతు ఇవ్వడానికి క్రియాశీల, పూర్తిగా పనిచేసే నెట్‌వర్క్ వాతావరణం ఏర్పాటు చేయడం వారి ప్రేరణ, కార్యాచరణ సన్నద్ధతను సూచిస్తోంది అని ఐఎఎఫ్ యుద్ధ విమానం మాజీ పైలట్, న్యూస్పేస్‌కు చెందిన సమీర్ జోషి



అన్నారు. మరో మాటలో చెప్పాలంటే, చైనాలు డ్రోన్‌లు భారత భూ స్థావరాలను ఖచ్చితంగా పర్యవేక్షించడానికి వీలు కల్పించే వారి వైమానిక దళం సమీకృత వ్యవస్థలో భాగం. ఈ స్థావరాలను ఇతర డ్రోన్లు లేదా క్షిపణులు, ఇతర ఆయుధాలతో యుద్ధ విమానాల ద్వారా లక్ష్యంగా చేసుకోవచ్చు. ఇటీవల ఇతర నివేదికలతో పాటు ఉపగ్రహ చిత్రాలు గమనించిన వాటి ప్రకారం వివాదాస్పద ప్రాంతాలలో భారతీయ కదలికలను పర్యవేక్షించడానికి చైనా ఉపయోగించగల విస్తృత శ్రేణి దీర్ఘకాలిక వేదికలను తెలియచేస్తుంది అని టిబెట్ ప్రాంతంలో చైనా సైనిక కార్యకలాపాలను నిశితంగా గమనించే ఫోర్స్ అనాలిసిస్‌కు చెందిన సైనిక విశ్లేషకుడు సిమ్ టాక్ చెప్పారు. ముఖ్యంగా 2017 డోక్లాం ప్రతిష్టంభన తర్వాత ఈ ప్రాంతంలో చైనా వైమానిక సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఖచ్చితంగా భారత వైమానికదళం, దాని స్థావరాలపై పెను ప్రభావాన్ని చూపుతుంది. భవిష్యత్తులో ముప్పుగా పరిణమించవచ్చు అని అన్నారు.

### ఢిల్లీ మద్యం కుంభకోణం


## నలుగురు నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

**హైదరాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కస్టడీలో వున్న నలుగురు నిందితులకు ఢిల్లీ సిబిఐ ప్రత్యేక కోర్టు మరో రెండు వారాల రిమాండు విధించింది. ఈ మేరకు సోమవారం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో ఈడీ అరెస్టు చేసిన శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్‌బాబు, విజయ్ నాయర్, బోయినపల్లి అభిషేక్‌లను రెండు వారాల పాటు తమ కస్టడీలో తీసుకుని విచారించడం తెలిసిందే. కస్టడీ ముగి యడంతో వీరిని సోమవారం ఉదయం ఈడీ అధికారులు కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు నలుగురు నిందితులకు రెండు వారాల పాటు జుడిషియల్ కస్టడీ విధించడంతో పాటు దీనిపై తదుపరి విచారణను జనవరి రెండవ తేదీకి వాయిదా వేసింది. కాగా ఈకోర్టు ఆదేశాల మేరకు ఈ నలుగురిని ఈ డీ అధికారులు తీహార్ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో సెప్టెంబర్ 27వ తేదీన విజయ్ నాయర్, అక్టోబర్ 10వ తేదీన బోయినపల్లి అభిషేక్‌ను, నవంబర్ పదవ తేదీన శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్‌బాబులను ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఈ నలురుగు జైల్లో లేదా ఈడీ కస్టడీలోనే వుంటున్నారు. కాగా నలుగురిలో బినోయ్ బాబు బెయిలు పిటిషన్‌పై విచారణ చేబట్టిన కోర్టు దీనిపై ఈడీ నివేదిక తెప్పించుకుని దీనిపై జనవరి తొమ్మిదవ తేదీకి విచారణ వాయిదా వేయగా బోయినప ల్లి అభిషేక్, విజయ్ నాయర్‌ల బెయిలు పిటిషన్‌పై కోర్టు విచారణ చేబట్టి జనవరి నాలుగవ తేదీకి వాయిదా వేసింది.

# మా పార్టీ నేతలు త్యాగాలు చేశారు.. మీ కుక్కలు కూడా దేశం కోసం చావలేదు

### బిజెపినుద్దేశిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

**అల్వార్, డిసెంబర్ 19:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే బిజెపిపై విమర్శల వర్షం గుప్పించారు. ఈ దేశానికి తమ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చిందని, ఇందిర, రాజీవ్‌గాంధీలు దేశ సమైక్యత కోసం త్యాగం చేశారని ఖర్గే అన్నారు. తమ పార్టీ నేతలు దేశం కోసం త్యాగాలు చేశారన్న ఖర్గే..బిజెపి ఏం చేసిందని ప్రశ్నించారు. మీ కుక్కలు కూడా ఈ దేశం కోసం చావలేదంటూ బిజెపిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ కుటుంబాలకు చెందిన ఎవరైనా త్యాగాలు చేశారా? అని బిజెపి నేతలనుద్దేశిస్తూ ఖర్గే ప్రశ్నించారు. భారత్ జోడో యాత్ర సాగుతున్న రాజస్థాన్‌లోని అల్వార్‌లో సోమవారం నిర్వహించిన ర్యాలీలో ఖర్గే ప్రసంగించారు.మోడీ ప్రభుత్వం తాము దృఢంగా ఉన్నామని చెబుతోంది. తమ కళ్లలోకి సూటిగా ఎవరూ చూడలేరంటోంది. కానీ, చైనా సరిహద్దులో వివాదాలు, ఘర్షణలు జరుగుతున్నాయి. గల్వాన్‌లో మన జవాన్లు 20 మంది చనిపోయిన తర్వాత మోడీజీ 18 సార్లు చైనా అధ్యక్షుడిని కలిశారు. అయినా, చైనా సరిహద్దులో మళ్లీ వివాదాలు ఎందుకు తలెత్తుతున్నాయని ఖర్గే ప్రశ్నించారు.



సరిహద్దులో చైనా దూకుడుపై పార్లమెంట్‌లో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని,నోటీస్ కూడా ఇచ్చామని ఆయన తెలిపారు. కానీ, అధికార పక్షమే చర్చకు సిద్ధంగా లేదని ఖర్గే అన్నారు. సరిహద్దుల వద్ద చైనా చొరబాట్లను కేంద్రం అడ్డుకోలేకపోతోందని, పార్లమెంట్‌లో చర్చకు భయపడి తప్పించుకుంటోందని ఖర్గే అన్నారు. బయట ఆయన(ప్రధాని మోడీ) సింహంలా మాట్లాడ్తారు. కానీ, నిజానికి ఆయన ఎలుకలా వ్యవహరిస్తారని ఖర్గే అన్నారు. తాము దేశ ప్రజలతో ఉన్నామని, ప్రభుత్వమే సమాచారాన్ని దాచిపెడుతోందని ఆయన ఆరోపించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వస్తారు, ఓ పేజీ ప్రకటన చదివి వెళ్లిపోతారంటూ ఖర్గే ఎద్దేవా చేశారు.

## రంగంలోకి ప్రియాంక

≫వారితో పాటు అదనంగా మరికొంత మంది నాయకులు సమావేశానికి హాజ రయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మంగళవారం నాటిమీటింగ్‌లో రేవంత్‌రెడ్డితో అమీతుమీ తేల్చుకోవాలని అసమ్మతి నేతలు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే,మహేశ్వర్‌రెడ్డి ఇంట్లో సమావేశంవాయిదా పడలేదని తప్పకుండా జరుగనుందని ఆయన సన్నిహితులు తెలిపారు. కాగా, మహేశ్వర్‌రెడ్డి నివాసంలో సాయంత్రం 4 గంటలకు సమావేశం కానున్నారు. ఎంపీ,మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా సమావేశం సాయంత్రం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్, మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే,పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డితో పాటు పలువురు నాయకులు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.

## 10 నెలల తర్వాత పిఏసీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, డిసెంబర్19:** ప్రతినెలా జరగాల్సిన అసెంబ్లీ పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ సమావేశం 10 నెలల తర్వాత జరిగింది. అక్బరుద్దీన్ ఓవైసి ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.సంక్షేమ అంశాలపై చర్చించేందుకు సోమవారం అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో పిఏసీ సమావేశం అయింది. 10 నెలలుగా పిఏసి కమిటీ సమావేశం కాకపోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకమిటీ సమావేశంలో ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ అంశాలపై కమిటీ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది.

## పిసిసి, సిఎల్పీ నాయకుల తీరును అధిష్ఠానం నిశితంగా గమనిస్తోంది

### సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఉత్తమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి: మీడియాతో శ్రీధర్‌బాబు ఇష్టాగోష్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్19:** ఆధారాలు లేకుండా పార్టీలో సీనియర్లను కోవర్టులు అనడం సరైంది కాదని ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సీనియర్లు కోవర్టుగిరి చేసినా తప్పేనని అభిప్రాయపడ్డారు. పీసీసీ,సిఎల్పీ నాయకుల తీరును ఎఐసీసీ నిశితంగా గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు.పార్టీ కోసం ఎవరేం చేశారో పిలిచి అడుగుతుందని తాను బావిస్తున్నట్లు తెలిపారు. సిఎల్పీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఇంట్లో అల్పాహార సమావేశానికి తననూ పిలిచారన్నారు. ఆ రోజు తాను బిజీగా ఉండటం వల్ల వెళ్లలేకపోయినట్లు వివరించారు. పార్టీలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సమన్వయం చేయాల్సిన బాధ్యత ఏఐసిసి కార్యదర్శులపై ఉంటుందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఎంపీ ఉత్తమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో 14,461 పోస్టులు ఖాళీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 :** దేశంలోని కేంద్రీయ విద్యాలయాల్లో 14,461 బోధన, బోధనేతర సిబ్బంది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 1277 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తమిళనాడులో 1220,కర్నాటకలో 1053, పశ్చిమబెంగాల్‌లో 1043 ఖాళీలున్నాయి. సిక్కింలో కేవలం 12 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. లోక్‌సభలో సోమవారం సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి అన్నపూర్ణదేవి సమాధానమిచ్చారు.టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది కొరతతీర్చేందుకు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఇటీవలే 13,404 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసింది. ఉద్యోగఖాళీలను అనుసరించి ఇంటర్, డిగ్రీ, పిజి, డిఇఎల్‌డి, బిఇడి అర్హతలున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చునని తెలిపింది. రాతపరీక్ష, డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌ప్రక్రియ డిసెంబర్ 5న మొదలైంది.

## నీటమునిగిన భారీ యుద్ధ నౌక

≫ హెలికాప్టర్లను పంపించింది. వారు అక్కడకు చేరుకుని మొబైల్ పంపింగ్ మిషన్లను నీటిని బయటకు పంపించేందుకు ప్రయత్నించారు. కానీ బలమైన గాలుల కారణంగా అది సాధ్యపడలేదు. ఇంజిన్ వ్యవస్థ పనిచేయకపోవడం, కరెంట్ లేకపోవడంతో మరింత నీరు నౌక లోపలికి వచ్చింది. దీంతో నెమ్మదిగా నౌక ఓ వైపు ఒరుగుతూ నీటమునిగింది. ప్రమాద సమయంలో నౌకలో 106 మంది నేవీ సిబ్బంది ఉన్నారు. వీరిలో 75 మంది నావికులను సహాయక సిబ్బంది కాపాడగా, మరో 31 మంది కోసం ఆదివారం అర్ధరాత్రి నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.నౌకలు, హెలికాప్టర్ల సాయంతో నావికుల కోసం గాలిస్తున్నారు. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలను థాయ్ నేవీ ట్విట్టర్లఓ పోస్ట్ చేసింది.

## పర్యాటకుల్ని వేధిస్తే కఠిన చర్యలు: గోవా సిఎం ప్రమోద్ సావంత్

**పనాజి, డిసెంబర్ 19 :** దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రమైన గోవాకు వచ్చే టూరిస్టుల్ని వేధించేవారికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ గట్టి హెచ్చరిక చేశారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల్ని ఇబ్బందులు పెట్టేవారిని వదిలిపెట్టబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. పోర్చుగీస్ పాలన నుంచి గోవాకు విముక్తి కల్పించేందుకు భారత సాయుధ దళాలు చేపట్టిన ' ఆపరేషన్ విజయ్'కు గుర్తుగా ఏటా డిసెంబర్ 19న జరుపుకునే గోవాలిబరేషన్ డే వేడుకల్లో సావంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రసంగించారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రజారోగ్య విభాగము కరీంనగర్ వారి కార్యాలయము
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన - రెండవ పిలుపు
1) నిట్ నెం.2007/T4/NIT/EEPHKNR/ ప్రమాదకర వ్యర్థాల గది/రెండవ పిలుపు/2022-23, తేది: 19.12.2022. 2) పనిపేర్లు : SDF పల్లె ప్రగతి ప్రోగ్రాం 2019-20 నిధుల క్రింద వేములవాడ మునిసిపాలిటీ పరిధిలోని ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో ప్రమాదకర వ్యర్థాల గది నిర్మాణం. 3) పనుల సంఖ్య: 1 పని, 4) మొత్తం అంచనా విలువ: రూ. 7,01,517-00. 5) బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేది: 20.12.2022న ఉ.10.30 గం.ల వరకు. 6) బిడ్‌ల స్వీకరణకు చివరి తేది: 28.12.2022న సా.4.30గం.లు. 7) ఆర్థిక బిడ్ తెరచు తేది: 28.12.2022న సా.4.31గం.ల తదుపరి. 8) టెండరు ఆహ్వాన అధికారి పేరు మరియు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PH డివిజను, కరీంనగర్, తదుపరి వివరములను www.eprocurement.gov.in పై చూడవచ్చును.
DIPR.No.2753-DP/CL/Advt/1/2022-23 తేదీ: 19.12.2022 సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రజారోగ్య విభాగము, కరీంనగర్.



# మెగాస్టార్ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్...

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు,ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. చిరంజీవి టీజర్, రవితేజ టీజర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బాస్ పార్టీ సాంగ్ 28 మిలియన్ల వ్యూస్‌ను క్రాస్ చేసి రీల్ మేకర్స్‌కు ఫేవరేట్‌గా మారింది. ఇపుడు సెకండ్ సింగిల్ 'నువ్వు శ్రీదేవి. నేను చిరంజీవి'. మేకర్స్ విడు దలచేశారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మెగాస్టార్ తన గ్రేస్‌ఫుల్ డ్యాన్స్‌లతో పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు. చిరం జీవి స్టైలిష్‌గా ఉన్నారు. శ్రుతిహాసన్ రంగురంగుల చీరల్లో అద్భుతంగా ఉంది.. వారి జంట చూడముచ్చ టగా ఉంది.. మంచుతో కప్పబడిన లొకేషన్, మరో హైలెట్‌గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ యూరప్ లో పూర్తిచేసుకుని చిరంజీవి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.. వాల్తేరు వీరయ్య చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# అంచనాలకు మించి ఉంటుంది

## 'ధమాకా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనిట్

మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 23న



ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా బాగుంటుందన్నారు. మీ టీం అంతా చాలా నమ్మకంగా ఉన్నామన్నారు.. నిర్మాతలు చాలా పాజిటివ్‌గా ఉంటారన్నారు. ఎక్కడా రాజీ పడకుండా చిత్రాలను నిర్మిస్తారని అన్నారు. ఈనెల 23న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, రవితేజగారు గొప్ప స్ఫూర్తి అన్నారు. మేం కూడ ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా జర్నీని స్టార్ట్‌చేశామన్నారు. మొదటిసారిగా సోలోగా లార్జ్ కమర్షియల్‌గా ధమాకా చేశామన్నారు. తెలుగమ్మాయి శ్రీలీల ఈ సినిమాలోచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. బీమ్స్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. దర్శకుడు త్రినాధరావు నక్కిన మాట్లాడుతూ, ఈచిత్రం అదిరిపోయేలా ఉంటుందన్నారు. డైలాగులు మామూలుగా ఉండవు అని అన్నారు. డబుల్ ఇంపాక్ట్‌గా ఉంటుందన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకంతోఉన్నామన్నారు. కార్యక్రమంలో రచయిత ప్రసన్నకుమార్, దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, వివేక్ కూచిభొట్ల, అభిషేక్ అగర్వాల్, బీమ్స్ సిసిరోలియో, ప్రముఖ దర్శకుడు మారుతి, సముద్రఖని, హైపర్ ఆది, దర్శకుడు శ్రీవాస్ తదితరులు మాట్లాడారు.

# 'మంచి చిత్రానికి దక్కిన విజయమిది'

ఇంద్రసేన, ఐశ్వర్యరాజ్ హీరోహీరోయిన్లుగా సీనియర్ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ , సోనియా అగర్వాల్, పృధ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం శాసనసభ.. తాజాగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై తులసీరామ్ సాప్పని , షణ్ముగం సాప్పనిలు నిర్మించారు. వేణు మడికంటి దర్శకత్వం వహించారు. ఈసినిమా ప్రేక్షకుల ఆదరణ పొందటంతో యూనిట్ హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మంచి సినిమాను ప్రేక్షకులు



వదులకోరు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. ఇది నా దశాబ్దాల నట జీవితంలో చూసిన అనుభవం అన్నారు. ఈచిత్రానికి విడుదలైన మూడో రోజుకు 60 థియేటర్లు పెరిగాయంటే ఊరికే కాదు అన్నారు. సినిమా అందరికీ నచ్చితేనే థియేటర్స్ పెంచుతారన్నారు.. నారాయణస్వామి పాత్రలో నా నటనకు పేరొచ్చిందంటే దానికి మొదటి కారణం రచయిత, తర్వాత దర్శకుడు క్రెడిట్‌లో మూడోస్థానం నాది అని అన్నారు. కార్యక్రమంలో కథ, మాటలు అందించిన రాఘవేంద్రరెడ్డి, దర్శకుడు వేణు మడికంటి, నటుడు భూషణ్, హీరో ఇంద్రసేన, నటులు అనీష్ కురువిల్లా, అమిత్, దిల్‌రమేష్, సినిమాటోగ్రాఫర్ మురళి తదితరులు మాట్లాడారు.

# 'ఎర్ర గుడి' ప్రారంభం



1990ల్లో సామాజిక స్థాయి బేదాలు, పరువు హత్యలు ప్రేమికుల పాలిట శాపాలుగా నడస్తున్న కాలంలో కట్టు బాట్లకు,సంప్రదాయాలకు, ప్రేమ అతీతమైందని అమ్మవారే సాక్షిగా నిలిచి గెలిపించిన సరికొత్త ప్రేమ కథ ఇది.. అన్విత ఆర్ట్స్ వారి ఎర్రగుడి చిత్రం ప్రారంభోత్సవం సోమవారం అన్నపూర్ణ స్టూడి యోస్‌లో ప్రారంబ మైంది.. హీరో వెంకట్ కిరణ్, హీరోయిన్ శ్రీజిత ఘోష్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ జర్నలిస్టు ప్రభు క్లాప్ ఇచ్చారు. ప్రొడ్యూసర్ జెవిఆర్ కెమెరా స్విచ్చాన్‌చేశ్వారు.. సీనియర్ దర్శక ,నిర్మాత తమ్మా రెడ్డి భరద్వాజ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. దర్శకుడు సంజీవ్ మేగోటి మాటాల్లడుతూ, ఈచిత్రం లవ్, సెంటిమెంటన, స్పిరిట్యూవల్ అంశాలతో ఉంటుందన్నారు. 1975 ప్రాంతంలో కథ మొదలై 1992తో పూర్తవుతుందన్నారు. గ్రామీణ నేపథ్యంలో అమ్మ వారి చుట్టూ అల్లుకున్న ప్రేమకథ అన్నారు. అందరి సహకారంతో ఈచిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తిచేస్తామన్నారు.. హీరో వెంకట్ కిరణ్ మాట్లాడుతూ,ఒక పవర్‌ఫుల్ స్టోరీలో హీరోగా చేసే అవకాశం కల్పించినందుకు మేకర్స్‌కు ధన్యవా దాలు అని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రీజిత ఘోష్, నటుడు సమ్మెట గాంధీ, నిర్మాణ సారధి ఘంటా శ్రీనివాసరావు, లైన్ ప్రొడ్యూసర్ ఆర్‌డి ఎస్, అతిథిగా విచ్చేసిన నిర్మాత జెవిఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గోరెంట శ్రావణి మాట్లాడారు.

# అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు

## నార్త్ అమెరికా సీమ ఆంధ్రా అసోసియేషన్ ఏర్పాట్లు



2023లో శతాబ్ది ఉత్సవాల సందర్భంగా లెజండరీ దివంగత నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టాపన, ప్రారంభోత్సవం కోసం ఎన్‌జెలోని ఎడిసన్ సిటీలో ఒక ప్రధాన భూమి ని కేటాయించటానికి ఎడిసన్ సిటీ మేయర్ సమ్మతి తెలిపారని నార్త్ అమెరికన్ సీమ ఆంధ్రా అసోసియేషన్ పేర్కొంది. ఇటీవల ఎడిసన్ నగరం ఒక నిర్దేశిత ప్రాంతంలో ప్రపంచ నాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేయటానికి చొరవచూపింది.. మెజారిటీ తెలుగువారు తమ యుఎస్ ప్రయాణాన్ని సిటీ ఆఫ్ ఎడిసన్ నుంచి ప్రారంభించారు. న్యూయారన్క నగరంలో చాలా మంది తెలుగువారి పనికి అతిథ్యం ఇస్తున్నారు.. లెజెండరీ ఎన్టీఆర్‌కు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ తమ హృదయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. భారతీయ చలనచిత్రంలో ప్రముఖ నిర్మాత, వ్యవస్థాపకుడు టిజి విశ్వప్రసాద్ శతాబ్ది ఉత్సవాల సందర్భంలో భాగంగా న్యూజెర్సీలోని ఎడిసనన సిటీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించే ప్రతి పాదనను తీసుకున్నారు.. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ గొప్ప ఆలోచన యునైటెడ్ స్టేట్స్‌లోని మిలియన్ల మంది తెలుగు అభిమా నులను ప్రేరేపించింది. వారు ఈ గొప్ప ఆలో చనకు తమ మద్దతు అందించారు.. ఎడిసన్ మేయర్ సామ్ జోషి ప్రతిపాదనను సమీక్షించిన తర్వాత అంగీకరించారు విగ్రహాన్ని స్థాపించ టానికి నగరంలో సరైన స్థలం కోసం వెతక మని ఆయన తన బృందాన్నిన ఆదేశించారు.. మేయర్ సామ్ జోషి ఎడిసన్ నగరంలో భారత దేశానికి చెందిన మొదటి మేయర్.. ఎన్‌జె గవర్నర్ ఫిల్ మర్ఫీచే నియమింపబడిన సాకేత చదలవాడ, కమీషనర్ -న్యూజెర్సీ స్టేట్ ఆసి యన్ అమెరికన్ మరియు పసి ఫిక్ ద్వీప వాసుల కమిషన్, మరియు ఎడిసన్ న్యూజెర్సీ నగరానికి చెందిన సాంస్కృతిక ,కళా కమిటీ సభ్యుడు ఉజ్వల్ కుమార్ కస్తాల, మేయర్‌తో కలిసి భూమి గుర్తింపును అమలు చేయటానికి కృషిచేస్తున్నారు.. ఈ విగ్రహానికి అనుమతులు సానుకూలంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నార్త్ అమెరికన్ సీమ ఆంధ్రా అసోసియేషన్ ద్వారా నిధులు సమకూర్చటంతో పాటు నిర్వహించనుంది.. ఎడిసన్ నివాసితులు సహా యునైటెడ్ స్టేట్స్‌లోని అనేక మంది నివాసితులు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు.




ఇందులో శ్రీ అట్లూరి, స్వాతి అట్లూరి, నాసా, తానా సంస్థ ముఖ్యంగా అంజియ చౌదరి తానా అధ్యక్షుడు, మరియు రవి పొట్లూరి తానా 2023 కన్వెన్షన్ చైర్‌కు చెందిన పలువురు వాలంటీర్లు ఉన్నారు. ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహసిత్తున్నారు. ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ముందుండి యుఎస్ఎ లోని లెజెండ్ ఎన్టీఆర్ విగ్రహం ద్వారా తెలుగు సినిమా వైభవాన్ని చాటిచెప్పే ప్రయత్నంచేస్తున్నారు.




# 50 ఏళ్లు నిండిన వాశిరాజు 'కాలం మారింది'


మనుషులందరూ ఒకటే. కులమత బేధాలు లేని సమాజమే ఆదర్శంగా 1972లో సీనియర్ జర్నలిస్టు , జాతీయ అవార్డుల గ్రహీత వాశిరాజు ప్రకాశం నిర్మించి అత్యంత విజయవంతంగా అదే ఏడాది డిసెంబర్ మాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేసిన చిత్రం 'కాలం మారింది'.. ఈచిత్రం 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నేటికీ ఈచిత్రం ప్రజాదరణ పొందటం తనకు ఆనందకరమని నిర్మాత తెలిపారు. ఈ కథాంశాన్ని ఆ రోజుల్లో చాలా మంది అగ్రశ్రేణి హీరోలు నిరుత్సాహ పరిచినా,, తాను సమాజ శ్రేయస్సుగా, మానవతా పరి మళమే లక్ష్యంగా నిర్మించినట్టు నిర్మాత వాశిరాజు ప్రకాశం తెలిపారు. ఆబాల గోపాలానికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.. 50 సంవత్సరాల క్రితమే కాలం మారింది.. నిర్మాణంలో చక్కని ప్రోత్సాహం అందించిన దర్శకుడు విశ్వనాధ్‌గారికి హీరో, హీరోయిన్లు శోభన్‌బాబు, శారద తదితర తారాగణానికి నిర్మాత తెలియజేస్తూ.. ఈచిత్రం అపుడే చెన్నై అశోక హోటల్‌లో వైభవంగా ప్రసిద్ధ తమిళ హీరోలు శివాజీ గణేశన్ అధ్యక్షుడిగా శత దినోత్సవం జరుపుకున్న వేడుకను జ్ఞాపకం చేశారు.. ఆర్థికంగా విజయం అందించిన కాలం మారిది 1974 ఆగస్టు 25న రవీంద్ర భారతిలో అలనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతులమీదుగా మూడు నంది పురస్కారాలు అందుకోవటం సినీ చరిత్రలో ఒక వెలుగుదీపం అన్నారు. ఈ 50 సంవత్సరాల విజయోత్సవాన్ని ఈ జనవరి మాసంలో హైదరాబాద్ కేంద్రంగా రవీంద్రభారతి ప్రధాన కళామండపంలో అతిరథ మహారథుల సమక్షంలో నిర్వహించే సన్నాహాలు చేస్తున్నామన్నారు.. దళిత సంక్షేమ సందేశాన్ని ఒక మాధ్యమంగా అందిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధానమైన ఆత్మీయ అతిథిగా ఆహ్వానించి నట్టు తెలిపారు. ఈ దళిత సంక్షేమ ఉద్యమానికి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారని మంత్రి మహమ్మద్ ఆలీ, కొప్పుల ఈశ్వర్‌లకు నిర్మాత కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు పూజ్యబాపూజీకి ఈచిత్రం అంకితం చేశామని అన్నారు.



# ఎన్నికల డేట్ ప్రకటించకుండా తెలుగు నిర్మాతల మండలి కాలయాపన

నాలుగేళ్లుగా కౌన్సిల్‌లో ఉన్న సభ్యులందరికీ జమ ఖర్చులు తెలియజేయకుండా, అలాగే రెండేళ్లకోసారి పెట్టాల్సిన తెలుగు నిర్మాతల మండలి ఎలక్షన్స్ నాలుగు సంవత్సరాలైనా కూడ నిర్వహించకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని కౌన్సిల్‌లోని కొందరు నిర్మాతలు (సభ్యులు) ఫిల్మ్ ఛాంబర్ ఆవరణలో సోమవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్, రామకృష్ణ గౌడ్, గురురాజ్, యలమంచిలి రవిచందర్, రవీంద్ర గోపాల్, మిత్తాన ఈశ్వర్, డివి గోపాల్‌రావు, బాసూరి నాగరాజు, సి.వీరారెడ్డి, వరప్రసాద్‌లతో అనేక మంది నిర్మాతలు ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాటాల్డారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, 1998లో కౌన్సిల్ పుట్టిందన్నారు. అప్పటి నుంచి కూడ సిస్టమేటిక్‌గా రన్ అయ్యిందన్నారు. అయితే కౌన్సిల్‌లోని ఒక వ్యక్తి ప్రవేశించినప్పటి నుంచి సిస్టం గాడితప్పిందన్నారు. నేనే రాజపును, నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది అమలు చేయాల్సిందే. అనే విధానం మొదలైందన్నారు. కౌన్సిల్ బైలా ప్రకారం ఏడాదికి ఒకసారి మెంబర్స్‌కు లెక్కలు సబిమిట్ చేయాలన్నారు. ప్రస్తుతం మాకు లెక్కలు చెప్పి మాకు నాలుగు సంవత్సరాలు అయ్యిందన్నారు. అలాగే ప్రతినెలా ఈసి మీటింగ్ ఉండాలన్నారు. ఇప్పటికే మేం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల ఆరు నెలలు అయినా కూడ 10 మీటింగ్‌లు కూడ పెట్టలేదన్నారు.. వారి ఇష్టానుసారంగా ఇష్టం వచ్చినట్టు చేస్తాం అనేటటువంటి తీరు వ్యవస్థకు మంచిది కాదన్నారు.. అందుకనే దీన్ని మేం వ్యతిరేకిస్తున్నామన్నారు.. ఎలక్షన్ జరపాలని మేం అధ్యక్షుడు కల్యాణ్ గారికి ఈ విషయం తెలియజేస్తే వారు జనరల్ బాడీ మీటింగ్ పెట్టారన్నారు.. వారు మాతో 15 రోజుల్లో ఎలక్షన్ స్టార్ట్‌చేస్తామని చెప్పారని, అయితే వారు చెప్పిన తర్వాత మూడు నెలలైనా కూడ ఇప్పటికీ ఎలక్షన్ ప్రాసెస్ స్టార్ట్‌చేయలేదన్నారు. డేట్ ఫిక్స్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నిర్మా తలకు ఒక ప్రధానమైన సమస్య డిజిటల్ ప్రొవైడర్స్.సింగిల్ స్క్రీన్స్‌ల్లో ఇప్పటికే ఏషియన్ చార్జెస్ బలవంతంగా వసూలుచేస్తూ నిర్మా తలను డిస్ట్రిబ్యూటర్స్ ఇబ్బంది పడుతున్నా రన్నారు. చాలా మల్టిపుల్ థియేటర్లలో ఓనర్లకు సర్వర్లు ఉన్నప్పటికీ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు నుంచి విపిఎస్ చార్జీలు వసూల పేరుతో దారుణమైన దోపడీ చేస్తున్నారన్నారు. థియేటర్స్ గుత్తాధిపత్యం ఒకవైపు, డిజిటల్ ప్రొవైడర్స్ గుత్తాధిపత్యం మరోవైపుతో మమ్మల్ని దోచుకుంటున్నారన్నారు. ఈ విధానాన్ని మార్చుకుని ఇండస్ట్రీ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని తాము కోరుకుంటున్నా మన్నారు. కార్యక్రమంలో నిర్మాత యలమంచిలి రవిచందర్ తదితరులు మాట్లాడారు.

-ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్.. - హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆవరణలో నిర్మాతలు ధర్నా




# టిటిడి బోర్డు సభ్యునిగా 'దాసరి' ప్రమాణస్వీకారం

టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుని గా ప్రముఖ నిర్మాత దాసరి కిరణ్ కుమార్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయం లోని బంగారు వాకిలి చెంత ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.. అనంతరం దాసరి కిరణ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకన్నారు. తదుపరిరంగనాయకుల కల్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు , చిత్రపటాన్ని దాసరి కిరణ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ కస్తూరిబాయి, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బోర్డు సభ్యుడు దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సేవ కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు బోర్డు సభ్యుడిగా సేవచేసుకునే భాగ్యం కల్పించినందుకు ఆయనకు పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. 15ఏళ్లుగా సిఎంగారితో ప్రయాణం చేస్తున్నానని, నా విధేయతను గుర్తించి స్వామి వారి సేవ చేసుకునే అదృష్టం కల్గించిన సిఎం జగన్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని అన్నారు. మచిలీపట్నం ఎంపి బాలశౌరి, టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇవో ధర్మారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.



# మిసెస్ వరల్డ్‌గా కశ్మీరీ మహిళ




మిసెస్ వరల్డ్ కిరీటం మని దేశాన్ని వరించి 21 ఏళ్లైంది. తర్వాత అది అందని ద్రాక్షగానే మిగిలింది. సర్గమ్ కౌశల్ ఆ నిరీక్షణకు తెరదించింది.

దాదాపు నాలుగు దశాబ్దాల చరిత్ర 'మిసెస్ వరల్డ్' పోటీలది. ఇప్పటివరకూ దేశానికి ఆ కిరీటాన్ని తీసుకొచ్చింది అదీ 21 ఏళ్ల క్రితం. ఈ ఏడాది 'మిసెస్ ఇండియా వరల్డ్'గా నిలిచిన తర్వాత 32 ఏళ్ల సర్గమ్ 'మిసెస్ వరల్డ్' కిరీటాన్ని దేశానికి తేవడమే తన లక్ష్యమంది. అన్నట్టుగానే సాధించింది జమ్మూ అమ్మాయి. భర్త ఆది కౌశల్ భారత నౌకాదళ అధికారి. ఆయన వృత్తిరీత్యా విశాఖపట్నంలో ఉంటున్నారు. ఇంగ్లీష్ లిటరేచర్‌లో పిజి పూర్తి చేసిన ఈమె టీచర్‌గానూ పనిచేసింది. క్యాన్సర్ బాధిత పిల్లల కోసం సేవా సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఈమెకు అందాల పోటీలపై ఆసక్తి ఎక్కువ. పెళ్లయ్యాక ప్రయత్నించే స్వేచ్ఛ కలిగింది. అలా ఈ ఏడాది ప్రారంభంలో మిసెస్ ఇండియా వరల్డ్ గెలిచి ప్రపంచ వేదికపై పోటీ పడే అర్హత సాధించింది. అమెరికాలోని వెస్ట్‌గేట్ లాస్ వెగాస్ రిసార్ట్ కాసినోలో పోటీ. 63 దేశాలకు చెందిన సౌందర్యరాశులు పాల్గొంటే వారందరినీ వెనక్కి నెట్టి మన సర్గమ్ కిరీటాన్ని దక్కించుకుంది. పాలినేసియా, కెనడా దేశాల భామలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

'ఏళ్ల నిరీక్షణ తర్వాత కిరీటం దక్కించుకున్నాం. చాలా ఆనందంగా ఉంది' అని తన సంబరాన్ని వ్యక్తం చేస్తోంది. గర్వించదగ్గ విషయమే మరి! 1988లో దీనిని 'మిసెస్ వరల్డ్'గా మార్చారు. ఈ పోటీల్లో 80 దేశాల వారు పాల్గొన్నారు. అమెరికా మహిళలు ఎక్కువసార్లు కిరీటాన్ని అందుకున్నారు. ఇండియాకు చెందిన నటి, మోడల్ డాక్టర్ అదితీ గోవిత్రీకర్ 2001లో తొలిసారి ఈ పోటీల్లో విజేతగా నిలవగా, 21 ఏళ్ల తర్వాత ఇప్పుడు కశ్మీరీ మహిళ కౌశల్ సర్గమ్ మిసెస్ వరల్డ్ కిరీటాన్ని అందుకున్నారు. ❑



మనం ఏం చేస్తున్నాం.. ఏం చేయాలి'.. అన్న స్పష్టత పెట్టుకున్న లక్ష్యం ఎంత కష్టమైనా సాధించొచ్చు. 22 ఏళ్లకు కంపెనీలో డైరెక్టరుగా అడుగుపెట్టా. 2006లో సిఇఒగా బాధ్యతలు తీసుకున్నా. ఈ మధ్యకాలంలో చేసిన ప్రయోగాల కంటే నేర్చుకున్న పాఠాలే ఎక్కువ. నాన్న చేతి నుంచి

# అభద్రతతో అడుగులేయొద్దు..

నేను సంస్థ పగ్గాలు అందుకునే సమయానికి సంస్థ 600 కోట్ల టర్నోవర్‌ని సాధించింది. మూలాన్ని మరిచిపోకుండానే, మారుతోన్న అవసరాలను గుర్తించాలనేది నా తత్వం. ఆ దిశగానే అడుగులేశా. అప్పటికే మార్కెట్లో దూసుకుపోతున్న ఇతర శీతలపానీయాల బ్రాండ్ల పోటీని తట్టుకోవడం అంత సులేవంకాదు.కానీ నేనెప్పుడూ రాజీ పడలేదు. ఉత్పత్తి ఎలాంటిదైనా సరే.. వినియోగదారులు సంతృప్తి చెందితేనే సంస్థ నిలదొక్కుకుంటుందన్న సూత్రాన్ని నమ్మి ముందడుగు వేశా. దాని ఫలితమే ఆపీ, ఫ్రూటీ, ఫిజ్, బెయిలే, ఫ్రియో, ఢిషుమ్ వంటివన్నీ, పదివేల కోట్ల టరోనవర్‌కి చేరువలో ఉన్నాం ఇప్పుడు. నిజానికి వ్యాపార రంగంలో రాణించడం అంత సులువేంకాదు. పురుషాధిక్య ప్రపంచంలో నిలబడాలంటే మగవారికంటే రెండింతలు ఎక్కువ కష్టపడాలి. అయినా సరే, మహిళలెప్పుడూ తమ శక్తిని తక్కువ అంచనా వేసుకోకూడదు. నేనెప్పుడే అలా చేయను. అందుకే అభద్రతతో ఎప్పుడూ ఏ పనీ చేయలేదు. ❑

# 5వ పాశురం

మాయనై మన్ను వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై త్తుఱైవన్నె
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కై
తాయై క్కుడల్ విళక్కమ్ శెయ్ద
దామోదరనై,
తూయోమాయ్ వన్దునామ్ తూమలర్
తూవిత్తొళుదు
వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క

## తిరుప్పావై



పోయ పిళైయుమ్ పుకుదరువా నిన్ఱనవుమ్
తీయినిల్ తూశాగుమ్ శెప్పేలో రెమ్బావాయ్॥

5వపాట

గొల్ల గోవులు వచ్చు, ఆ లింగనమునిచ్చు
యమునపై విహరించు,
వేణుమాధవుని
దాసులపై దయజూపు దామోదరుని
మాత కొంగున మణిదీపమైనవాని
మధుర నగరికి రాజై వెలుగు వాని
మంచి మనసుతో వచ్చి, మంచి పుష్పాలు తెచ్చి
తనువు వాక్కును కలిపి మదిలోన హరిని నిలిపి
పరమ పురుషుని పదములు
పాడుచుండ
పూర్వజన్మల మన పాప పట్టికంత
నిప్పు ముట్టిన పత్తివలె గప్పునారు. -

**భావం:** మధుర ప్రజలు భగవంతుని సదా సేవించువారు. మంచి స్వచ్ఛమైన నీటితో నిండుగ ప్రవహిస్తున్న యమునా నది ఒడ్డున ఉండువాడు, ఆశ్చర్యము గొలుపువాడు, యశోదాదేవి ఒడిలో పెరిగిన, మణిదీపము వంటివాడైన దామోదరుడు, పరిశుభ్రంగా తయారై పుష్పములు అర్పించుదాం. సేవించుదాం. నోరారపాడుదాం, మనసారా ధ్యానం చేద్దాం. అగ్నిచే కాల్చబడిన దూదివలె గతజన్మలో చేసిన పాపములు వచ్చే జన్మలో చేయు పాపములు నశిస్తాయి. అందుకే ఆ దైవమును కీర్తించుదాం.

**ఫలం:** పాప ప్రక్షాళన కొరకు ❒

# రోగనిరోధకతకు వరం..

యాపిల్‌లో యాంటీఆక్సిడెంట్లు పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో దాదాపుగా 7500 రకాలున్నాయట. దీనవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..



యాపిల్ మాంస కృత్తులు, పిండి పదార్థాలు, పీచు ఉంటాయి. కొవ్వులు, సోడియం అస్సలుండవు. పొటాషియం, నియాసిన్, ఫోలేట్స్, థయామిన్ ఖనిజాలతోపాటు విటమిన్లు ఎ,సి,ఇ,కె ఉంటాయి. దీంట్లోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ను నిరోధిస్తాయి. సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్) తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే ఆకలిగా అనిపించినప్పుడు ఓ యాపిల్ తింటే సరి. ఎర్రటి పండులో ఇనుము ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత రానీయదు. ఎర్ర రక్త కణాల సంఖ్యను నియంత్రించడంతోపాటు శరీరంలోని అవయవాలకు ప్రాణవాయువు సరిగ్గా అందేలా చూస్తుంది. ఈ పండులో రోగనిరోధకతను పెంచే విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. అలాగే ప్రొటీన్లు కూడా. ఇవి శక్తిని పెంచి శరీరం రోగాల బారిన పడకుండా కాపాడతాయి.

దీంట్లో పీచు ఎక్కువని తెలుసు కదా. దీన్ని రోజూ తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు. అంతేకాదు శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలూ తగ్గు ముఖం పడతాయి. విటమిన్-ఎ కంటి చూపు మెరుగ్గా ఉండేలా చేస్తుంది. అతేకాదు దీన్ని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

# శిరోజాలకు దివ్యౌషధం..

జింక్, సల్ఫర్, ఫోలిక్‌యాసిడ్, బి విటమిన్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉండే ఉల్లిరసంతో ఒత్తైన జుట్టు సొంతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.



**అల్లం కలిపితే..** రెండు పెద్ద ఉల్లిపాయలను తరిగి మిక్సీ పట్టి ఉల్లిరసాన్ని సిద్ధం చేసుకోవాలి. అల్లం రసాన్ని విడిగా తీయాలి. ఈ రెంటినీ సమపాళ్లలో కలిపి, మూడుకు రాసి మర్దనా చేయాలి. గంట ఆరనిచ్చి రాసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేసి, కండిషనర్ అప్లై చేయాలి. వారానికి 2,3 సార్లు ఇలా చేస్తే ఉల్లిలోని పోషకాలు జుట్టును ఆరోగ్యంగా మెరిసేలా చేస్తే, అల్లం రసం కుదుళ్లను రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. చుండ్రూ దూరమవుతుంది.

**పెరుగుతో..** 6 చెంచాల ఉల్లి రసానికి రెండు చెంచాల పెరుగు కలిపి మాడు నుంచి శిరోజాల చివర్ల వరకు రాసి 40 నిమిషాలు ఆరనిచ్చి తలస్నానం చేయాలి. వారానికొకసారి ఇలా చేస్తే చుండ్రు వంటి సమస్యలను దూరమవుతాయి. మంచి కండిషనర్‌గానూ పనిచేసి శిరోజాలను మృదువుగా ఉంచుతుంది. పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. సెబమ్ స్థాయిని నియంత్రించి మాడును ఆరోగ్యంగా మారుస్తుంది.

**ఆముదం కలిపి..** నాలుగైదు చెంచాల ఉల్లి రసానికి రెండు చెంచాల ఆముదాన్ని కలిపి మాడుకు మృదువుగా రాసి మర్దనా చేయాలి. రెండు గంటల తర్వాత షాంపూతో తలస్నానం చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఇందులోని రిసినోలిక్ యాసిడ్, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ సహా ఉల్లిలోని పోషకాలు మాడుపై రక్తప్రసరణ ను మెరుగు పరు స్తామయి. పిహెచ్ స్థాయులను



సమన్వయం చేస్తాయి. శిరోజాల ఒత్తుగా పెరుగుతుంది.

**గుడ్డుతో..** ఒక గుడ్డును గిన్నెలో కొట్టి, నాలుగైదు చెంచా ఉల్లి రసం, 3 చుక్కల టీ-ట్రీ లేదా లావెండర్ ఎస్సెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి అరగంటాగి తల స్నానం చేయాలి. ఈ లేపనంతో జుట్టుకు పోషకాలు అందు తాయి. శిరోజాల వేర్లను బలంగా ఉంచి రాలడాన్ని అరికడతాయి. మృదువు గా, మెరిసే శిరో జాలు సొంత మవు తాయి. ❑

# ఎత్తు పెరగడానికో ఆసనం



చెట్టును పోలిన ఆసనం కనుక దీన్ని 'వృక్షాసనం' అన్నారు. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్ది నొక్కితున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముత్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే సత్ఫలితం ఉంటుంది.

**ఎన్నో ప్రయోజనాలు..** ఇది బ్యాలెన్సింగ్ ఆసనం కనుక మనల్ని మనం నియంత్రించుకోగలుగుతాం. క్రమం తప్పకుండా చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతూయి. పని మీద ధ్యాస నిలిపి అనుకున్నది సాధించగలుగుతారు . పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుంది. ❑

# పనీర్ గ్రేవీ



**కావలసినవి**

పనీర్-రెండొందల గ్రా.
ఉల్లిపాయలు, టమాటాలు-నాలుగు చొప్పున అల్లం, వెల్లుల్లి ముద్ద -చెంచావేరుశనగలు-మూడు చెంచాలు(వేయించి పొడిచేయాలి)
పచ్చిమిర్చి ముక్కలు-చెంచాజీలకర్ర, ధనియాలపొడి-చెంచా చొప్పునకొబ్బరిపాలు-కప్పు
ఉప్పు, కారం-రుచికి తగినంతపసుపు-చిటికెడునూనె-మూడు చెంచాలుకొత్తిమీర తరుగు-కొద్దిగా

**తయారుచేసే విధానం:** రెండు ఉల్లిపాయల్ని తరిగి మిక్సీలో మెత్తగా చేయాలి. మిగతా రెండింటినీ సన్నగా తరగాలి. టమాటాలను కడిగి ప్యూరీ తయారుచేయాలి. ఇప్పుడు మందపాటి అడుగున్న పాత్రలో నీళ్ల పోసి పొయ్యిమీద పెట్టాలి. అందులో ఉప్పు, పనీర్‌ముక్కలు వేసి ఉడికించాలి. చల్లారాక నీళ్ల వంపి పక్కనపెట్టాలి. బాణలిలో నూనె వేడిచేసి జీలకర్ర ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. ఆ తరువాత ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి మిశ్రమం చేర్చాలి. రెండు నిమిషాలయ్యాక టమాట గుజ్జు కలపాలి. నూనె పైకి తేలాక ధనియాలపొడి, శనగపొడి, కొబ్బరిపాలు, పచ్చిమిర్చి ముక్కలు, అరకప్పు నీళ్ల వేసి మూతపెట్టాలి. గ్రేవీ తయారయ్యాక ఉడికించిన పనీర్ ముక్కలు వేయాలి. ఐదునిమషాలయ్యాక కొత్తిమీర చల్లి దించేస్తే సరిపోతుంది. ❒

## చెలి చిట్కా

కేకు ఇష్టమైనా గుడ్డువాసన పడదు కొందరికి. అటువంటివారు ఏం చేయా లంటే.. కేకు మిశ్రమానికి రెండు చెంచాల నిమ్మ రసం చేర్చితే చాలు. గుడ్డు వాసన రాదు.



# చిట్టి మెదళ్లకు రచనే వ్యాయామం !

**ఆలోచనలకు అక్షర రూపమిచ్చే అలవాటును పిల్లల్లో ప్రోత్సహించాలంటున్నారు నిపుణులు. ఇది వారిలోని సృజనాత్మకత, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను బయటకు తెస్తుందని చెబుతున్నారు.**

స్కూల్, మైదానం, ఇల్లు.. ఇలా ప్రతి చోటా చిన్న మెదళ్లలో ఎన్నో ఆలోచనలు వస్తుంటాయి. రోజువారీ అనుభవాలు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. బోల్డన్ని ఆలోచనలతో ఆ చిట్టి మెదడు నిండిపోతుంది. అవన్నీ పుస్తకంలో పొందుపరిచే అలవాటుంటే, ఎప్పటికప్పుడు మెదడు కొత్తవాటిని స్వాగతిస్తుంది. అందుకే వాటికి అక్షర రూపమివ్వండం చిన్నప్పటి నుంచే నేర్పాలి. అప్పుడే ప్రతి విషయాన్నీ లోతుగా పరిశీలించడం నేర్చుకుంటారు. చదువు పాఠాలు నేర్పితే, రచన వారికి తమ భావాలను స్వేచ్ఛగా బయటకు చెప్పడం అలవరుస్తుంది. ఈ అలవాటు కొత్త మార్గాలవైపు నడిపిస్తుంది.



**ప్రారంభంలో..** రంగురంగుల కాగితాలిచ్చి వాటిపై వారికి నచ్చినదేదైనా రాయమనాలి. ఆకర్షణీయమైన అట్టతో చిన్న పుస్తకమిచ్చి మనసుకు నచ్చిన అంశాలకు అక్షరరూపం ఇవ్వమనాలి. బాధ కలిగించిన సందర్భాలు, సంతోషాన్ని అందించినవీ.. ఇలా అన్నింటికీ అక్షర రూపమివ్వడం అలవాటు చేయాలి. అంతే కాదు.. తనకు తోచిన పద్ధతిలో సృజనాత్మకంగా చిన్న కథలను రాయమనాలి. తన గదిలో ఒక చోటును తనకు నచ్చినట్టు ప్రత్యేకంగా తీర్చిద్దాలి. అక్కడ చిన్నారి ప్రశాంతంగా కాసేపు గడిపేలా అలవాటు చేయాలి.

**నైపుణ్యాలు..** వారు భావోద్వేగాలను అణచుకోకుండా అక్షర రూపం ఇవ్వాలి. లేదంటే పిల్లల్లో కలిగే ప్రతికూల ఆలోచనలు బయటపడలేక, మానసిక ఎదుగుదలకు ప్రతిబంధకాల వుతాయి. వారిని వారు అర్థం చేసుకోవడానికీ రచన మంచి మార్గం. మనసును కాగితంపై పెట్టినప్పుడు శారీరక, మానసిక ప్రయోజనాలెన్నో ఉంటాయి. ప్రతి ఆలోచననూ రాసిన తర్వాత మనసంతా ఉల్లాసంగా మారుతుంది. ఆత్మగౌరవం మొదలవుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. దీంతో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. రాయడం వల్ల ఇతరులతో నడుచుకొనే విధానం, తమ గురించి తాము స్పష్టంగా చెప్పగలగడం, సమస్యకు పరిష్కారాన్ని వెతకడం, ఆలోచనల్లో స్పష్టత వంటి నైపుణ్యాలు అలవడతాయి. వైఫల్యాల నుంచి పాఠాలను నేర్చుకోవడంలో అవగాహన పెరుగుతుంది. వారానికొక సారి మీరూ ప్రశాంతంగా కూర్చుని తను రాసినవన్నీ విని లోటుపాట్లను చర్చించాలి. బాగున్నవి ప్రశంసించాలి. దీని వల్ల మీ అనుబంధమూ మరింత చిక్కబడుతుంది. ❑

16 చుక్కలు 4 వరకు
4 చుక్కలు వరకు
అటు ఇటు
చుక్కలు వదిలి





జి. పద్మావతి
విశాఖపట్నం

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com

# రెండో టెస్ట్: టీమిండియాకు భారీషాక్




ఢాకా: బంగ్లాదేశ్‌తో జరిగే రెండోటెస్టులో టీమిండియాకు భారీ షాక్ తగిలింది. గాయంతో ఒక స్టార్‌ప్లేయర్ ఔట్ అయ్యాడు. ఈనెల 22నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానునది. ఆ తర్వాత వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చినెలల్లో స్వదేశంలో

## గాయంనుంచి కోలుకోని కెప్టెన్ రోహిత్

ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్ ఆడాలి. బొటనవేలి గాయంతో తొలిటెస్టుకు దూరం అయిన రోహిత్‌శర్మ రెండో టెస్టుకు కూడా రావడంలేదని సమాచారం. రోహిత్ పూర్తిస్థాయిలో కోలుకోలేదని అందుకే రెండోటెస్టులో రోహిత్‌ను ఆడించకూడదనే ఉద్దేశంతో బిసిసిఐ ఉన్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో ఫీల్డింగ్‌చేస్తూ రోహిత్ గాయపడ్డాడు. బొటనవేలికి తీవ్ర గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి వెళ్లి స్కాన్‌కూడా చేయించాడు.

ఇక ఆ వన్డేలో చివరిలో బ్యాటింగ్‌కు దిగి గాయంతోనే భారత్‌ను దాదాపుగా గెలిపించేంతపనిచేసాడు. రెండో వన్డే అనంతరం ముంబై చేరుకున్న రోహిత్ బొటనవేలి గాయానికి చికిత్స తీసుకున్నాడు. కోలుకోవడంతో బంగ్లాదేశ్‌కు వెళతాడని రెండో టెస్టులో ఆడతాడని వార్తలు కూడా వచ్చాయి. అయితే తాజాగా రెండో టెస్టులోరోహిత్‌శర్మ ఆడటంలేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది భారత్ వేదికగా శ్రీలంక, ఆస్ట్రేలియా లాంటి జట్లతో సిరీస్‌లు ఉండటంతో పూర్తిగా కోలుకోకముందే రోహిత్‌ను ఆడించి రిస్క్‌చేయడం మంచిదికాదన్న ఉద్దేశ్యంతో మేనేజ్‌మెంట్ ఉందని సమాచారం. రోహిత్ రాకపోవడంతో స్టాండింగ్ కెప్టెన్‌గా ఉన్న కెఎల్‌రాహుల్ మరోసారి కెప్టెన్‌గా ఉంటాడు. ఆతడికి డిప్యూటీగా పుజారా వ్యవహరిస్తాడు. రెండో టెస్టులో భారత్ సుమారుగా తొలిటెస్టులో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలిటెస్టులో ఉమేష్‌యాదవ్, అశ్విన్ కోహ్లీ, రాహుల్‌లు మాత్రమే పేలవ ప్రదర్శనచేసారు. అశ్విన్ బ్యాటింగ్‌లోమెరిసినా బ్యాటింగ్‌లో తేలిపోయాడు.



## ఎంబాపె ఆటకు ఫ్రాన్స్ ఫ్యాన్స్ ఫిదా!

దోహా: ఫిఫా వరల్డ్‌కప్ విజేత అర్జెంటీనా జట్టులో లియోనల్ మెస్సీకే అగ్రశ్రేణి బూస్టప్ లభిస్తే ఫ్రాన్స్ ఆటగాడు కిలియన్ ఎంబాపేను ఆదేశ ఫుట్‌బాల్ అభిమానులతోపాటు ప్రజలు కూడా హారతులు పడుతున్నారు. ఎంబాపె ఆట తీరుకు ఫ్రాన్స్‌మొత్తం ఫిదా అయింది. జట్టు రన్నరప్‌గా నిలిచిన తర్వాత ఎంబాపేను ఉద్వేగంగా దగ్గరకు తీసుకుని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఓదార్చిన సంగతి తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో అర్జంటీనా ఆధి క్యాన్ని ఎప్పటికప్పుడు కట్టడిచేస్తూ ఫ్రాన్స్‌ను తనదైన గోల్స్‌తో ముందుకునడిపించిన ఎంబాపె ఆట తీరుకు ఫ్రాన్స్ ప్రజ ఫిదా అయింది. పెనాల్టీని తొలిగోల్‌చేసిన వెనువెంటనే మరో గోల్‌చేయడంతో స్టేడియం మొత్తం ఫ్రాన్స్ అభిమానుల చప్పట్లతోను నినాదాలతోను దద్దరిల్లిపోయింది. ఎక్స్‌ట్రా టైమ్‌లోకూడా అర్జెంటీనా తరపున మెస్సీ మరో గోల్‌చేసి జట్టుకు ఆధిక్యం అందించాడు. ఇదేసమయంలో ఫ్రాన్స్ పని ఖాళీ అయిందనుకున్న సమయంలో ఎంబాపె తన మూడోగోల్‌చేసి స్కోరును మళ్లీ సమంచేసాడు. ఇలా ప్రపంచకప్ ఫైనల్‌లో హ్యాట్రిక్‌గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా ఫ్రాన్స్ ఎంబాపె రికార్డు సాధించాడు.

## బంగ్లాజట్టుకు గాయాల బెడద

ఢాకా: ఢాకాలోని మీర్‌పూర్ వేదికగా ఈనెల 22నుంచి ప్రారంభం అవుతున్న రెండో టెస్ట్‌నుంచి బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ సహా కీలక బౌలర్ ఎబాదత్ హొస్సేన్ తప్పుకున్నట్లు సమాచారం. గాయాలకారణంగా ఇద్దరూ తొలి టెస్ట్ రెండోఇన్నింగ్స్‌లో ఒక్కఓవర్‌కూడా చేయ లేకపోయారు. పక్కటెముకలు, భుజం నొప్పితో బాధపడుతున్న షకీబ్ తొలిటెస్ట్ అనంతరం గాయం తీవ్రతపెరగడంతో రెండో టెస్ట్‌నుంచి వైదొలిగేపరిస్థితి వచ్చింది. వెన్ను నొప్పితో బాధపడుతున్న ఎబాదత్ హొస్సేన్ ఫిట్‌గా లేకపోవడంతో ఆతడిని తప్పిస్తున్నట్లు బంగ్లాకోచ్ రస్సెల్ డొమింగో ప్రకటించాడు.



## ఐపిఎల్ వేలంలో ఆ నలుగురిపైనే
# ఆరెంజ్ ఆర్మీ ఫోకస్

కోచ్చి: ఐపిఎల్ మినీ వేలానికి ముందు భారీగా పర్సు ఖాళీచేసిన జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్. కేన్ విలియమ్సన్, నికోలస్‌పూరన్; రొమేరియో షెపర్డ్ వంటి ఆటగాళ్లను వదిలేసింది. జట్టులోపాలను భర్తీచేసి మరింత బలంగాచేసే ఆటగాళ్లకోసం కావ్యమారన్ ఇపుడు ప్లాన్‌చేస్తోంది. నలుగురు ఆటగాళ్లపై సన్‌రైజర్స్ ఫోకస్‌పెట్టింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను ఎలాగైనా కొని జట్టుకెప్టెన్‌గా నియమించేందుకు యోచిస్తోంది. కేన్ విలియమ్సన్‌ను వదిలేసిన తర్వాత జట్టుకు లీడర్‌షిప్‌లేకపోవడంతో వేలంలోనే కొత్తకెప్టెన్ కొనుగోలుకు సన్‌రైజర్స్ నిర్ణయించింది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఘోరంగా విఫలమైన మయాంక్ అగర్వాల్‌ను టాపార్డర్‌లో లోటుపూడ్చేందుకు సన్‌రైజర్స్ కొనుగోలుకు యోచిస్తోంది. బెన్‌స్టోక్స్‌ను కొనలేకపోతేమయాంక్‌ను కూడా వదిలేయకూడదని నిర్ణయించినట్లు సమాచారం. ఇక సన్‌రైజర్స్ బలం మొత్తం పేస్ బృందమే. జట్టులో నికార్సయిన స్పిన్నర్ లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్ పర్వాలేదనిపిస్తున్నా ఆతనికి గాయాల బెడద ఎక్కువ. ఈసమయంలో మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడిచేసే స్పిన్నర్‌కోసం సన్‌రైజర్స్ వెతుకుతోంది. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్‌జంపాను కొనుగోలుచేయాలని చూస్తోంది. ఇక పొట్టిఫార్మాట్‌లో బెస్ట్ స్పిన్నర్లలో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఒకడు. ఆతడిని కూడా కొనుగోలుకు సన్‌రైజర్స్ ఓనర్ కావ్యమారన్ యోచిస్తోంది. జంపా రషీద్‌లను తీస్తే స్పిన్ బౌలింగ్‌కూడా బలంగా ఉంటుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

## పాక్‌నుముప్పతిప్పలు పెట్టిన యువ స్పిన్నర్
### ఇంగ్లండ్‌జట్టులో పాక్‌మూలాలున్న స్పిన్నర్ రహ్మాన్



కరాచి: పాకిస్థాన్‌తో కరాచి వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో పర్యాటక ఇంగ్లండ్ విజయం వైపు సాగుతోంది. మూడు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌లో తొలి రెండు టెస్టులు నెగ్గిన ఇంగ్లండ్ మరో 55 పరుగులు చేస్తే మూడో టెస్ట్‌లోనూ విజయం సాధించి పాకిస్థాన్‌ను వారి గడ్డపైనే క్లీన్‌స్వీప్‌చేస్తుందనేది ఖరారయింది. మూడో రోజు ఆటలో పాకిస్తాన్ మూలాలున్న ఇంగ్లండ్ యువ స్పిన్నర్ రెహ్మాన్ అహ్మద్ ఆతిథ్య దేశాన్ని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాడు. రెహాన్ 5/48 ధాటికి పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 216 పరుగులకే ఆలౌట్ అయి ప్రత్యర్థి ముందు 167 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంచింది. ఛేదనలో మూడో రోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయి 112 పరుగులుచేసి విజయానికి అతిసమీపంలో ఉంది. మరో రెండురోజుల ఆటమిగిలి ఉండటంతోపాటు చేతిలో ఎనిమిది వికెట్లు ఉండటంతో ఇంగ్లండ్ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని స్పష్టం అవుతోంది. రెహాన్‌తోపాటు జాక్‌లీచ్ 3/72, జోరూట్1/31, మార్క్‌వుడ్1/25తో రాణించడంతో పాక్ రెండో ఇన్నింగ్స్‌లో స్వల్పస్కోరుకే కుప్పకూలింది. పాక్ రెండో ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ 54, సౌద్ షకీల్ 53 మాత్రమే అర్ధసెంచరీలతో రాణించారు. ఛేదనలో ఎదురుదాడికి దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు జాక్‌క్రాలే 41, బెన్‌డకెట్ 50తో బోణీచేసారు. ఇద్దరూ తొలి వికెట్‌కు 87 పరుగులజోడించిన తర్వాత క్రాలేను అబ్రార్ అహ్మద్ పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన రెహాన్ అహ్మద్ 10ని కూడా అబ్రార్ క్రీజునుంచి పంపించేసాడు. మూడోరోజు ఆటముగిసే సమయానికి డకెట్‌కు జతగా స్టోక్స్ పది పరుగులతో క్రీజులో ఉన్నాడు. అంతకుముందు పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 304 పరుగులు చేయగా ఇంగ్లండ్ 354 పరుగులుచేసి 50 పరుగుల కీలక ఆధిక్యం సాధించిన సంగతి తెలిసిందే. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ 78, అఘా సల్మాన్ 56 అర్ధసెంచరీలతో రాణించగా ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో హ్యారీబ్రూక్ 111 పరుగులు,ఓలి పోప్ 51, బెన్‌ఫోక్స్ 64పరుగులుచేసి సెంచరీ, హాఫ్‌సెంచరీలతోరాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్‌లీచ్‌నాలుగు, రెహాన్ అహ్మద్ రెండు, మార్క్‌వుడ్, రాబిన్సన్, రూట్ తలోవికెట్‌తీసారు. పాక్‌బౌలర్లలో అబ్రార్ అహ్మద్, నౌమాన్ ఆలీ చెరోనాలుగు వికెట్లు సాధించారు.

## భారత్, పాక్‌సిరీస్‌లకు కివీస్‌జట్టు ఎంపిక



వెల్లింగ్టన్: భారత్‌తో పోటీపడనున్న వన్డేజట్టును న్యూజిలాండ్ బోర్డుప్రకటిం చింది. అంతకుముందు అదే జట్టు పాకిస్థాన్ పర్యటనకు వెళుతుంది. అక్కడినుంచి కొందరుకీలక ఆటగాళ్లు స్వదేశానికి వస్తారు. వారితోపాటు న్యూజిలాండ్‌కోచ్ స్టెడ్‌బృందం కూడా స్వదేశం వస్తుంది. తర్వాత మిగిలిన జట్టు భారత్‌కువస్తుంది. ఇక్కడ టీమిండి యాతో వన్డేసిరీస్ ఆడుతుంది. ఇందుకోసం న్యూజిలాండ్‌క్రికెట్‌బోర్డు రెండు వేరువేరు బృందాలను ప్రకటించింది. పాక్‌లో కివీస్ రెండు టెస్టులు ఆడుతుంది. టెస్టుకెప్టెన్సీకి స్టార్‌బ్యాటర్ కేన్‌విలియమ్సన్ వీడ్కోలు పలికినందున ఆసిరీస్‌లో వెటరన్ పేసర్ టిమ్ సౌథీ జట్టుకు కెప్టెన్సీ చేపడతాడు. ఆతర్వాత వన్డేసిరీస్‌లో మళ్లీ విలియమ్సన్ చేతికి పగ్గాలు వస్తాయి. పాకిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో కివీస్ తలపడుతుంది. అక్కడినుంచి కేన్ విలియమ్సన్, టిమ్‌సౌథీ తదితరులు స్వదేశం వెళతారు. ఈ సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టుకు వెటరన్ బ్యాటర్ టామ్ లాథమ్ కెప్టెన్సీ తీసుకుంటాడు. ఇక భారత్ పాకిస్థాన్ వన్డేసిరీస్‌లకు న్యూజిలాండ్ జట్టులో పాకిస్తాన్ వన్డేలకు కేన్ విలియమ్సన్ కెప్టెన్‌గా ఉంటాడు. టామ్ లాథమ్ భారత్ వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఫిన్ అలెన్, మైకేల్‌బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మాన్, డెఆన్ కాన్వే, జాకబ్ డఫీ, లోకీ ఫెర్గుసన్, మ్యాట్ హెన్రీ, ఆడమ్ మిల్నే, డారియల్ మిచెల్, హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్; హెన్రీ పిప్లే, ఇష్ సోధీ, టిమ్‌సౌథీ(పాక్ వన్డేలకు మాత్రమే) జట్టులోకి ఎంపికయ్యారు.

# వాణిజ్యం

## డేటా వేగంలో 105వ స్థానంలో భారత్

న్యూఢిల్లీ, డిసెంబరు 19: మొబైల్ డేటా వేగంలో అంతర్జాతీయంగా భారత్ స్థానం కొంత మెరుగుపడింది. ఊక్లా స్పీడ్ టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ తాజా నివేదికలో భారత్ ఎనిమిది స్థానాలు పైకి ఎగబాకింది. నవంబర్ నెలలో భారత్‌తో సగటు మొబైల్ డౌన్ లోడ్ వేగం 18.26 ఎంబిపిఎస్‌గా ఉంది. కానీ అక్టోబర్‌లో ఈ సగటు వేగం 16.50 ఎంబిపిఎస్‌గానే ఉంది. ఫలితంగా అక్టోబర్‌లో ఉన్న 113వ ర్యాంకు నుంచి భారత్ 105కి చేరింది. ఫిక్స్‌డ్ బ్రాడ్ బ్యాండ్ వేగంలో మాత్రం భారత్ స్థానం దిగజారింది. సగటు వేగం విషయంలో భారత్ ర్యాంకు 79 కాగా, నవంబరు నెలకు 80కి పడిపోయింది. అలా అని బ్రాడ్ బ్యాండ్ వేగం తగ్గిందని అనుకుంటే పొరపాటే. నిజానికి వేగం అక్టోబర్ నెలలో ఉన్న 48.78 ఎంబిపిఎస్ నుంచి నవంబరులో 49.09కు పెరిగింది. అంతర్జాతీయంగా ఉన్న సగటు వేగంతో చూస్తే ఒక స్థానం తగ్గింది. ఖతార్ పగటు మొబైల్ డేటా వేగంలో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో నిలిచింది. 176.18 ఎంబిపిఎస్ వేగం అక్కడ నమోదు అయింది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్‌లో చిలీ 216.46 ఎంబిపిఎస్ వేగంతో మొదటి స్థానంలో ఉంటేచ 2014.58 ఎంబిపిఎస్ వేగంతో చైనాతర్వాతి స్థానంలో నిలిచింది. పాలస్తీనా, భూటాన్ ర్యాంకులు అంతర్జాతీయంగా 14 స్థానాలు మెరుగుపడ్డాయి. మొబైల్ నెట్‌వర్క్ సదుపాయాలు అయిన ఆపికల్ ఫైబర్ కేబుల్, తదితర వసతులపై వేగం ఆధారపడి ఉంటుంది.




## చెల్లింపులకు రూపాయి ఓకే
### ఆర్‌బిఐ స్పష్టీకరణ

శ్రీలంక, డిసెంబరు 19: చాలా రోజులుగా భారత్ అంతర్జాతీయ చెల్లింపుల్లో రూపాయిని వినియోగించాలని యోచిస్తోంది. దీనికి అనేక కారణాలున్నాయి. ముందుగా డాలర్‌పై ఎక్కువగా ఆధారపడదంతో రూపాయి విలువ అంతర్జాతీయ మార్కెట్లలో రికార్డుస్థాయిలో కుప్పకూలింది. దీనికి తోడు స్నేహపూర్వకమైన దేశాల రూపాయి చెల్లింపులకు ఆసక్తి చూపడంతో భారత్ అడుగులు క్రమంగా అటువైపు పడుతోంది. శ్రీలంకలో భారతీయ రూపాయిని విదేశీ కరెన్సీగా పేర్కొనడానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆమోదం కోసం ఎదురు చూస్తున్నట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ శ్రీలంక తెలిపిన కొన్నిరోజుల తర్వాత భారత్ నుంచి గుడ్‌న్యూస్ వచ్చింది. సార్క్ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని సులభతరం చేయాలని, ప్రోత్సహించాలని శ్రీలకం ఆర్‌బిఐని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఆర్‌బిఐ నుంచి అంగీకారం రావడంతో వోస్ట్రో ఖాతాల పేరుతో ప్రత్యేక రూపాయి ట్రేడింగ్ ఖాతాలను ద్వీపదేశంలోని బ్యాంకులు తెరిచాయి. దీనికి ముందు భారత్-రష్యా కూడా వాణిజ్య చెల్లింపుల కోసం రూపాయిని వినియోగించాలని నిర్ణయించడంతో ఇప్పటికే అది ప్రారంభమైంది. శ్రీలంక పౌరులు ఇప్పుడు తమ వద్ద 10 వేల అమెరికన్ డాలర్లను భౌతికంగా కలిగి ఉన్నట్లయితే మన కరెన్సీ ప్రకారం వారు 8,26,823 భాంత్ కరెన్సీని కలిగి ఉండవచ్చని అర్థం. ఈ ప్రకారం శ్రీలంక, ఇండియా వ్యాపారాలు పరస్పరం వాణిజ్య చెల్లింపుల కోసం ఇకపై అమెరికన్ డాలరలకు బదులుగా భారతీయ రూపాయలను ఉపయోగించవచ్చు. ఈ యేడాది జులై నుంచి భారత ప్రభుత్వం డాలర్లకొరత ఉన్న దేశాలను రూపాయి సెటిల్‌మెంట్ విధానంలోకి తీసుకురావాలని చూస్తోంది. ఈ విధానం పరస్పరం లాభాన్ని చేకూరుస్తుందని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు రష్యాతో రూపాయల్లో వాణిజ్యం కోసం 12 వోస్ట్రో ఖాతాలను తెరవడానికి భారత సెంట్రల్ బ్యాంకు అనుమతి ఇచ్చింది. శ్రీలంకతో వాణిజ్యం కోసం ఐదు, మారిషస్‌తో వాణిజ్యం కోసం ఒక ఖాతాతో సహా మరో ఆరు ఖాతాలు కూడా అనుమతి పొందాయని తెలుస్తోంది. తజికిస్థాన్, క్యూబా,లక్సెంబర్గ్, సూడాన్ వంటి దేశాలు కూడా రూపాయి సెటిల్‌మెంట్ మెకానిజంను ఉపయోగించడం గురించి చర్చలు జరుపుతున్నాయని తెలుస్తోంది.



## న్యూఇయర్‌లో కొత్త కష్టాలు?

న్యూఢిల్లీ, డిసెంబరు 19: కొత్త సంవత్సరం వచ్చే బడ్జెట్లో ప్రభుత్వం ఏమైనా వరాలు అందిస్తుందా అని చాలా మంది వేచిచూస్తున్నారు. అయితే 2023లో ప్రపంచం ఆర్థికంగా మరింత గడ్డు పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని చాలా అంచనాలు చెబుతున్నాయి. అందుకు అనుగుణంగా చాలా దేశాలు సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ మాంద్యం ఉన్నప్పటికీ కొత్త సంవత్సరం భారత వృద్ధి రేటు బాగానే ఉంటుందని చాలాసంస్థలు ఇప్పటికే అంచనావేశాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అంచనాలు మాత్రం విరుద్ధంగా ఉన్నాయి. దీంతో ప్రపంచ పరిస్థితుల కారణంగా భారత్‌లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిలోప్రధానమైనది పెరుగుతున్న వాణిజ్య లోటు. మందగమనం మధ్య భారత ఆహార ఉత్పత్తుల నుంచి వస్త్రాల వరకు ఎగుమతులు క్షీణించాయి. రానున్న పరిస్థితులను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అనవసర వస్తువులపై అదనపు దిగుమతి సుంకాలు విధించే యోచనలో ఉన్నట్లు సమాచారం.



ఈ పరిస్థితిలో దేశంలోనే తగినంత ఉత్పత్తి సామర్థ్యం ఉన్న వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా నిరోధించడానికి దిగుమతి సుంకాన్ని విధించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాక నిర్ణయించింది. గుర్తించిన వస్తువుల దిగుమతులపై కస్టమ్స్ సుంకం విధింపు కోసం జాబితను ఇప్పటికే తయారు చేసినట్లు తెలుస్తోంది. అయితే సుంకం పెరుగుదల హెచ్ఎస్ఎన్ కోడ్‌లోని ఇతర వస్తువులకు వర్తించదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం చివరిసారిగా 2022-23 బడ్జెట్‌లో చాలా వస్తువులపై దిగుమతి సుంకాన్ని పెంచింది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గొడుగులు, హెడ్ ఫోన్‌లు, ఇయర్‌ఫోన్లు, లౌడ్‌స్పీకర్లు, స్మార్ట్ మీటర్లు, గిల్టు నగలు వంటి రోజువారీ వినియోగవస్తువులపై అధిక కస్టమ్స్ సుంకాలు గతంలో విధించబడ్డాయి. గడచిన 5 సంవత్సరాల్లో బాదం, ఆపిల్ వంటి అనేక ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని భారత ప్రభుత్వం అనేక రెంట్లు పెంచింది. దీనికి తోడు మొబైల్ ఫోన్ల విడిభాగాలు, సోలాన్ ప్యానెళ్లపై కూడా అధికంగా పన్నులు పెంచడం జరిగింది. వాణిజ్య లోటు పెరుగుతున్న తరుణంలో చెల్లింపులకు అవసరమైన డాలర్ల కొరత ఉండడం కారణంగా భారత్ అనేక ప్రత్యామ్నాయాలను అవలంబిస్తోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, డిసెంబరు 19: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు సెషన్ల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకొని లాభాల్లోకి మళ్లాయి. గత వారం జరిగిన జిఎస్‌టి మండలి సమావేశంలో ఎలాంటి ప్రతికూల సంకేతాలు లేకపోగా, కొన్ని అంశాలపై స్పష్టత రావడం సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు ప్రత్యక్ష పన్ను వసూళ్ల క్రితం యేడాదితో పోలిస్తే గణనీయంగా పెరగడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 468.38 పాయింట్లు పెరిగి 61,806.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 151.45 పాయింట్లు పెరిగి 18,420.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.61 వద్ద స్థిరపడింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి, మారుతి సుజుకి, ఐటిసి, టైటాన్, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కెఫిన్ టెక్నాలజీస్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్కెట్లు ముగిసే సమయానికి 50శాతం షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. డిసెంబరు 21న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది.




## బైక్ ధరలు పెంచిన డుకాటి

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ప్రముఖ ప్రీమియం సూపర్‌బైకుల తయారీ సంస్థ డుకాటి ఇండియా తన పోర్ట్‌ఫోలియోలోని అన్ని మోడళ్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. కంపెనీ ఎక్స్‌షోరూమ్ ధరలపై ఈ పెంపు ఉండనుంది. కొత్త ధరలు వచ్చే యేడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. క్రమంగా పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని కంపెనీ తెలిపింది. ముఖ్యంగావాహనాల తయారీలో కీలకమైన ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం పెరగడం, లాజిస్టిక్ ఖర్చులు భారంగా మారిన నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో కొంతభారాన్ని వినియోగదారులకు బదలీ చేస్తున్నామని కంపెనీ వివరించింది. అయితే ఎంత మేరకు పెంపు ఉండనుందనే విషయంపై కంపెనీ స్పష్టతఇవ్వలేదు. సవరించిన ధరలు అన్ని డీలర్‌షిప్‌లలో బైకు మోడల్, వేరియంట్లకు వర్తిసాయని కంపెనీ పేర్కొంది. అలాగే దేశీయద్విచక్ర వాహన మార్కెట్‌పై విశ్వాసం కలిగి ఉన్నామని, రానున్న రోజుల్లో గ్లోబల్ మార్కెట్లలో విడుదల చేసే అన్ని మోటార్‌సైకిళ్లను భారత్‌మార్కెట్లో విడుదల చేస్తామని తెలిపింది.




## జిందాల్ స్టీల్ రూ.7,930 కోట్ల పెట్టుబడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: కేంద్ర ప్రభుత్వ పిఎల్‌ఐ పథకానికి ఎంపికైన నేపథ్యంలో దేశీయ ఉక్కు తయారీ కంపెనీ జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ (జెఎస్‌పిఎల్) అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఎనిమిది రకాల ఉక్కు తయారీ కోసం రూ.7,930 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కంపెనీ ఎండి విమలేంద్ర ఝా అన్నారు. హెచ్‌ఆర్ కాయిల్, ఆయిల్ అండ్ గ్యాస్ పరిశ్రమలో వినియోగించే ఎపిఐ జిఆర్ ప్లేట్లు, షీట్స్‌ను పిఎల్‌ఐ పథకం కింద ఉత్పత్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే నిర్మాణాలు, వాహనాల పరిశ్రమలో అవసరమైన పటిష్టమైన షీట్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్రం ఇటీవల దేశీయ ఉక్కురంగంలో కొత్త టెక్నాలజీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి విలువైన ఉక్కు ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం అమలు చేసింది. ఈ పథకం కింద రూ.42,500కోట్ల పెట్టుబడిసామర్థ్యంతో మొత్తం 67 కంపెనీలను ఎంపిక చేయగా, ఇవి 70వేల ఉద్యోగాలకు ఊతమివ్వనున్నాయి. అదే విధంగా 2.6 కోట్ల టన్నుల స్పెషాలిటీ స్టీల్‌తయారీ సామర్థ్యాన్ని కంపెనీలు అందిపుచ్చుకోనున్నాయి. ఈ పథకం కింద ఎంపికైన జెఎస్‌పిఎల్ ఎనిమిది రకాల స్పెషాలిటీ స్టీల్‌ని తయారు చేయనుంది. ఈ పథకం కింద ఎంపికైన ఇతర కంపెనీల్లో టాటా స్టీల్ ఏడు రకాలు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ఆరు రకాలు, ఆర్సెలార్ మిట్టల్ నాలుగు రకాలు, ప్రభుత్వ రంగ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా రెండు రకాల స్పెషాలిటీ స్టీల్‌ను తయారు చేస్తాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.